


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




అనంతపురం
: fb.com/vaartha

PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 293, పేజీలు : 08+4 వెల : 6.50

రాష్ట్ర వ్యాప్తంగా మన భూములు, మన ఆస్తుల పరిరక్షణకు
మహా యజ్ఞాన్ని చేపట్టిన జగనన్న ప్రభుత్వం..

ఈ భూ యజ్ఞం మన కోసం..
ఎవరూ సవాలు చేయలేని హక్కులు మనకివ్వడం కోసం...
భావితరాలకు వివాదాలు లేని ఆస్తి ఇవ్వడం కోసం....

భూ వివాదాలకు ఇక చరమ గీతం..
భూ లావాదేవీలు ఇకపై సులభతరం, వివాద రహితం..
ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత భూ హక్కు పత్రం..

"వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం"



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

"మీ భూమి-మా హామీ"

100 సం॥ల తర్వాత.. దేశంలో ఎక్కడాలేని విధంగా
చేపట్టిన ఆధునిక సమగ్ర భూ రీసర్వేలో భాగంగా 2000 గ్రామాల్లోని 7,92,238 మంది భూ యజమానులకు భూ హక్కు పత్రాలను నేటి నుండి 15 రోజులపాటు అందజేసే కార్యక్రమాన్ని నేడు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో ప్రారంభిస్తున్న గౌ. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి...

రీ సర్వే షెడ్యూల్

| రీ సర్వే, భూహక్కు పత్రాల జారీ, అందుబాటులోకి గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు.. | పూర్తి కానున్న గ్రామాలు మరియు పట్టణాల సంఖ్య |
|---|---|
| 23 నవంబర్, 2022 నాటికి | 2,000 |
| ఫిబ్రవరి, 2023 | 4,000 |
| మే, 2023 | 6,000 |
| ఆగస్టు, 2023 | 9,000 |
| అక్టోబర్, 2023 | 13,000 |
| డిసెంబర్, 2023 | 17,584 |
| | (రాష్ట్రంలోని మొత్తం గ్రామాలు, పట్టణాలు) |

డిసెంబర్ 2023 నాటికి దశలవారీగా రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో భూముల రీసర్వే పూర్తి.. శాశ్వత భూ హక్కు పత్రాల జారీ..

భూ రికార్డుల ప్రక్షాళన..
భూ కమతం ఒక సర్వే నెంబర్ క్రింద ఉండి,కాలక్రమేణా విభజన జరిగి చేతులు మారినా కూడా సర్వే రికార్డులు అప్ డేట్ కాకపోవడంతో వస్తున్న భూ వివాదాలు, ఇంకా ఇతరత్రా వివాదాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురయ్యే గత పరిస్థితికి ఇక చెల్లు చీటీ.. రీసర్వే ద్వారా భూ రికార్డులను ప్రక్షాళన చేసి ప్రతి భూకమతానికి విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించి మీ రికార్డులను సురక్షితంగా, వివాదరహితంగా మీకు అందజేస్తున్న జగనన్న ప్రభుత్వం..

72.33 mts 45.60 mts

① అత్యాధునిక సాంకేతికత...
- 10,185 గ్రామ సర్వేయర్లు, 3,664 వార్డు ప్లానింగ్ సెక్రటరీల నియామకం... రూ.1000 కోట్ల వ్యయం, 4,500 సర్వే బృందాలు, ఎయిర్ క్రాఫ్ట్లు, హెలికాప్టర్లు, డ్రోన్లు, 70 కార్స్ బేస్ స్టేషన్లు, 2,000 రోవర్ల ద్వారా అత్యాధునిక సాంకేతికతతో రీసర్వే...
- ప్రతి భూకమతాన్ని సర్వే చేసి అత్యంత ఖచ్చితత్వంతో అక్షాంశ, రేఖాంశాలు, విశిష్ట గుర్తింపు సంఖ్య, సమగ్రంగా భూ వివరాలు తెలిపే QR కోడ్తో కూడిన భూ కమత పటం భూ యజమానులకు జారీ...
- గ్రామ స్థాయిలో భూ రికార్డులన్నీ క్రోడీకరించి తయారు చేసిన మ్యాపులు (భూ కమతాలతో కూడిన గ్రామ పటం), ఇతర భూ రికార్డులు ఇక మీ గ్రామాల్లోనే అందుబాటు.. టాంపరింగ్కు ఏమాత్రం అవకాశం లేకుండా ఫిజికల్ మరియు డిజిటల్ పద్ధతిలో భూ రికార్డులు ఇక మీ గ్రామాల్లోనే భద్రం..

34.32mts 41.39mts

② భూ రక్ష...
- ప్రతి భూకమతానికి ఉచితంగా భూరక్ష హద్దు రాళ్ళు..
- డూప్లికేట్, మోసపూరిత రిజిస్ట్రేషన్లకు ఇక చెక్..

44.62mts 69.84mts

③ శాశ్వత భూ హక్కు..
- జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష క్రింద అందించే భూ సంబంధిత సేవలన్నీ గ్రామ సచివాలయాల్లో సింగిల్ డెస్క్ ద్వారా అందజేత.. ప్రతి స్థిరాస్తికీ ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత భూ హక్కు పత్రం జారీ..
- భూ లావాదేవీలు, బ్యాంకు రుణాలు ఇకపై సులభం.. వివాద రహితం...

120.39mts 41.39mts

④ పారదర్శకత...
- సర్వే ప్రతి అడుగులో భూ యజమానుల భాగస్వామ్యం..
- మండల మొబైల్ మేజిస్ట్రేట్ బృందాల ద్వారా గ్రామస్థాయిలోనే అభ్యంతరాల పరిష్కారం.. భూ యజమానులకు అప్పటికీ ఏమైనా అభ్యంతరాలు మిగిలి ఉంటే సెక్షన్ 12 (S&B యాక్ట్ 1923) కింద పునఃపరిశీలనకు కూడా మరో అవకాశం..
- తొలిసారిగా గ్రామ కంఠాలు, పట్టణ ప్రాంతాల్లోని ఇళ్ళు, స్థిరాస్తుల సర్వే మరియు యాజమాన్య ధృవీకరణ పత్రాల జారీ..

72.36 63.83mts

⑤ గ్రామాల చెంతకే సేవలు..
- ఇకపై గ్రామ సర్వేయర్ల ద్వారానే, ఫీల్డ్ లైన్ దరఖాస్తులు 15 రోజుల్లో, పట్టా సబ్ డివిజన్ దరఖాస్తులు 30 రోజుల్లో పరిష్కారం..
- ఇకపై గ్రామ సచివాలయాల్లో సర్వే, సబ్ డివిజన్ మ్యుటేషన్ మరియు స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు..
- భూ సమాచారాన్ని ఎవరైనా, ఎప్పుడైనా, ఎక్కడినుంచైనా పొందవచ్చు...

74.62mts 63.83mts

⑥ భద్రత...
- నకిలీ పత్రాలకు ఇక తావులేదు..
- భూ యజమానికి తెలియకుండా రికార్డుల్లో ఎలాంటి మార్పులు వీలుపడవు..
- భూ లావాదేవీల ఆధారంగా భూ రికార్డుల్లో వెనువెంటనే మార్పులు...
- అవసరమైన చోట సబ్ డివిజన్ మార్పులు, మ్యుటేషన్లు, రిజిస్ట్రేషన్లు..

24.32mts 60.23

⑦ సర్వే, రిజిస్ట్రేషన్ సేవలు
- జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల సంఖ్య కేవలం 295, మండల సర్వేయర్ల సంఖ్య కేవలం 676.. సర్వే, మ్యుటేషన్ , ఇతరత్రా రిజిస్ట్రేషన్ సేవల కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే దుస్థితి.. లంచాలు, వివక్ష.. కానీ మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన గ్రామంలోనే మన గడప వద్దే అత్యంత పారదర్శకంగా సర్వే, సబ్ డివిజన్స్, భూహక్కు పత్రాల జారీ, రిజిస్ట్రేషన్ తదితర సేవలు..


భూ హక్కు పత్రం


QR కోడ్తో కూడిన భూ కమత పటం



భూ రక్ష రాయి


డ్రోన్


కార్స్ బేస్ స్టేషన్


రోవర్

ఇప్పటికే రీసర్వే జరిపిన 2000 గ్రామాల్లో కేవలం గత 8 నెలల్లోనే 4.31 లక్షల సబ్ డివిజన్లు, 2 లక్షల మ్యుటేషన్లు ప్రజలు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే చేయడంతో భూ యజమానులకు వారి విలువైన సమయంతో పాటు 27.80 కోట్ల రూపాయల ఆదా..

శ్రీ ధర్మాన ప్రసాదరావు, రెవిన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 23 నవంబర్ 2022 నాడు ఉదయం 11 గంటలకు "వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం" క్రింద భూ హక్కు పత్రాల జారీ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా నరసన్న పేటలో ప్రారంభిస్తారు.. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు...
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

23-11Pg2exHNWMJQE:Layout 1 23/11/22 12:34 AM Page 1





ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు,యువకుడు

# లారీని ఢీకొట్టిన బొలెరో

≫ ఈ ప్రమాదంలో బొల్లేరో వాహనం నుండి 8మంది ఎగిరి పడగా అక్కడి అక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు.నలుగురు గాయపడగా వారిని ఇడిపల్లి ఆసుపత్రికి తరలించారు.అక్కడి నుండిక్షతగాత్రులను భద్రాచలం తరలించగా చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతిచెందారు. దాంతో మృతుల సంఖ్య 8కి చేరింది.డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తి మృతదేహాలు బోల్లేరోలో ఇరు క్కొని పోవటంతో స్దానికులు,పోలీసులు బోల్లేరు డోర్లను గడ్డపారలతో వంచి రెండు మృతదేహా లను బయటకు తీశారు.దాంతో ఘటన స్దలంలో మృతిచెందిన వారి సంఖ్య ఆరుకు చేరింది. మృతులకు సంబంధించి వివరాలు చెప్పే స్దితిలో ఎవరు లేరు. ఘటనా స్థలంలో దొరికిన ఆధార్ కార్డులను బట్టి గాయపడ్డ వారి పేర్లు మాత్రమే తెలిసే పరిస్దితి.

క్షతగాత్రుల్లో 7సం॥వయస్సు ఒక్క బాలుడు దివ్యాన్షు తప్ప అందరి పరిస్దితి విషమంగానే ఉంది.గాయపడ్డ వారిలో దివ్యాన్షు అనే ఈ బుడతడు చెప్పిన వివరాల ప్రకారం వీరి కుటుంబాల ఆచుకి కొంత తెలిసింది..ప్రమాదం సమాచారం తెల్సుకున్న చింతూరు ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి ఘటన స్దలానికి చేరుకొని మృత దేహాలను చింతూరు ఏరియా ఆసుపత్రికి తర లించారు.చింతూరు ఐటిడిఎ పివో ఘటన స్థలా న్ని సందర్శించి క్షతగాత్రులకు భద్రాచలంలో మెరుగైన వైద్యం అందిచేలా డిప్యూటీ డిఎం అండ్‌హెచ్‌ను ఆదేశించారు.

# మహిళలకు మరింత చేయూత

≫ రూ.1863కోట్లు వ్యయం చేస్తున్నామని స్పష్టం చేసారు.రాష్ట్రంలో 55,667అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మారుస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రతి పాప కనీసం డిగ్రీ చదవాలనే లక్ష్యంతో ప్రభు త్వం పనిచేస్తోందన్నారు.ఆ దిశలో మనం చర్య లను వేగవంతంగా చేపట్టాలన్నారు. సామాజిక వర్గాలతో నిమిత్తంలేకుండా ప్రతి మహిళా ఆర్ది కంగా లక్షాధికారి కావాలన్నారు.ఇంట బయటా గౌరవంగా జీవించే విధంగా ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.ప్రభుత్వం మహిళలు కోసం తీసుకుంటున్న చర్యలు వలన 21వ శతాబ్దపు భారతీయ మహిళ మన రాష్ట్రంలోనే రూపు దిద్దు కోవాలన్నారు.. రెండేళ్ళ తమ పాలనలో అమ్మ ఒడి,రైతు భరోసా, ఫించను కానుక, సున్నా వడ్డీ పథకం,విద్యాదీవెన, వాహనమిత్ర,మత్స్యకార భరోసా,నేతన్న నేస్తం,జగనన్న చేదోడు లాంటి వివిధ సంక్షేమ పథకాలు ద్వారా రూ.42,465 కోట్లు 3.58 కోట్ల లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు సీఎం జగన్ తెలిపారు.కోవిడ్ సమ యంలో వృత్తి కార్మికుల కుటుంబాలు కష్టంగా బతుకుతున్న పరిస్దితి చూసామన్నారు.అందుకే ఆయా సంక్షేమ పథకాలను అమలులోకి తీసు కుని వస్తామన్నారు.ఈ విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తి లేదని స్పష్టం చేసారు.ఆయా పథకాల కింద అర్హత ఉండి,లబ్ది అందని వారికి అధికారులు ఖచ్చితంగా ప్రయోజనాన్ని కలిగిం చాలన్నారు.ఏ ఒక్క అర్హుడికి లబ్ది లభించకుంటే అందుకు అధికారులు బాధ్యులవు తారన్నారు.

వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.4500 కోట్లు పైగా ఇచ్చామన్నారు.. 45-60 ఏళ్ళ లోపు మహిళలకు చేయూతను అందిస్తామ న్నారు. ఎంపిక చేసిన మహిళలకు ఏటా రూ. 18,750లు ఇస్తామన్నారు.మొత్తంగా ఈ పథకం కింద మహిళలకు నాలుగేళ్ళలో రూ.75వేలు అందజేస్తామన్నారు.మహిళలకు స్దిరమైన ఆదా యం కల్పించేలా ఉపాధి అవకాశాలు కల్పిస్తా మన్నారు.ఆ మేరకు అమూల్ సంస్దతో సహా పలు ప్రఖ్యాత సంస్దలతో ఒప్పందాన్ని కొన సాగిస్తున్నారు. దాదాపు కోటి మం దికిపైగా మహిళలకు చేయూత,ఆసరా ద్వారా ప్రయో జనం లభిస్తోందన్నారు.తొమ్మిదిలక్షల మంది మహిళలకు రూ.6700కోట్లు ఆసరా కింద ఇస్తు న్నామన్నారు.ఏటా రూ.11వేల కోట్లు చొప్పున నాలుగేళ్ళలో రూ.44వేల కోట్లు మహి ళలకే అందజేయనున్నామన్నారు.ఆ దిశలో కార్యచణ సాగుతుందన్నారు.

తద్వారా కోటి మంది మహిళ లకు చేతికి ఆర్దిక సహాయం అందిస్తున్నామ న్నారు. మహిళలు ఆర్దికంగా కుటుంబాలను స్దిరం చేస్తారన్నారు.ఇది గ్రామీణ ఆర్దిక వ్యవ స్దను,మహిళల జీవితాలను మారు స్తుందన్నారు. సమాజంలో అణగారిన వర్గాల్లోని మహిళల జీవి తాల్లో వెలుగును నింపుతుం దన్నారు.వారి కాళ్ళమీద వాళ్ళు నిలబడగలిగేలా వారికి మనం సహకారం అందించాలన్నారు. మహిళలకు రక్షణ,భద్రతను కల్పించేందుకు అన్ని విధాలుగా ప్రభుత్వం చర్య లు తీసుకుంటుందన్నారు.



మంగళవారం కాంబోడియాలో ఆస్ట్రేలియా రక్షణమంత్రి రిచర్డ్ మార్లెస్‌తో భేటీ అయిన భారత్ రక్షణమంత్రి రాజ్‌నాథ్

# యువత చేతిలోనే దేశ భవిష్యత్

≫ ఉపాధి అవకాశాలు పెంపొందిచేందుకు కృషి చేస్తామని అన్నారు. 2047 నాటికి స్వా తంత్రంవచ్చి 100 ఎళ్ల పూర్తి అవుతుందని అన్నారు. అప్పటికి దేశ వ్యాప్తంగా 10 లక్షల ఉద్యోగాలు యువతకు అందిస్తామని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నూతనంగా ఉద్యోగాలు పొందిన 70 మందికి నియామక పత్రాలు అందించారు. వీరు సిఐఎస్‌ఎఫ్, బ్యాంకింగ్, ఎఐఎంసి, బిఎస్‌ఎఫ్, ఐటిబిపి తదితర విభాగాల్లో నియమితులై య్యారు. రోజ్‌గార్ మేళా ఉద్దేశాలతో కూడిన విడియె ప్రదర్శన ఆహుతులను అలరించింది. ఈ కార్యక్రమంలో ఎన్టీపిసి సిజియం రమేష్ చం ద్ర,సిఐఎస్ఎఫ్ డిఐజి నందన్, ముఖేష్, బిజెపి రాష్ట్ర అద్యక్షులు సోము విర్రాజు,ఎమ్మెల్సీ మా ధవ్,మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తది తరులు పాల్గొన్నారు.

# విభజన సమస్యలపై నేడు కీలక సమావేశం

≫ 2016 సెప్టెంబర్ వరకే ఏపీ పెండింగ్ అంశాలపై తమ వద్ద జాబితా ఉందని స్పష్టం చేసింది.2016 సెప్టెంబర్ వరకే ఏపీ పెండింగ్ అంశాలపై తమ వద్ద జాబితా ఉందని స్పష్టం చేసింది. పెండింగ్ అంశాల జాబితాను అప్డేట్ చేయాలని ఇప్పటికే రాష్ట్రానికి కేబినేట్ సెక్రటేరియట్ లేఖ రాసింది.ఈ నేపథ్యంలో ఏపీ పెండింగ్ అంశాలపై కేబినెట్ సెక్రటేరియట్ సమావేశం జరుగుతుంది.

# వైఎస్సార్సీపై తిరుగుబాటుకు ప్రజలు రెడీ: నాదెండ్ల

≫ దృష్టిపెట్టామని, ప్రణాళికాబద్ధంగా పటిష్టతకోసం అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలు చేశారని తెలిపారు. విజయనగరంజిల్లాలో ఉన్న చెరకు, కోపరేటివ్ వ్యవస్ఠ పరిశ్రమలను నాశనం చేశారని ఆరో పించారు. జగనన్న కాలనీలు చూసేందుకు పవన్ కళ్యాణ్ విజయనగరం వచ్చినప్పుడు అక్కడ అంతా అవినీతే కనబడిందన్నారు. భూసేకరణ నుండి ఇంటి నిర్మాణం వరకు ప్రతీ అంశంలో అవినీతే జరిగిం దని ఆరోపించారు. ప్రభుత్వం ఇళ్లు కట్టిస్తుందని చెప్పి, ఇప్పుడు సొంత డబ్బులతో కట్టుకోవాలని లబ్ధిదా రులను వాలంటీర్లు బెదిరిస్తున్నారని ఆరోపించారు. విజయనగరం జిల్లాలో యువతకి ఉపాధి అవకా శాలు లేక వలసలకు వెళ్లిపోతున్నారన్నారు. విజయనగరంలో పలువురు సమస్యలను పవన్ కళ్యాణ్‌కు తెలియజేసినప్పుడు ఆయన చలించిపోయారన్నారు. యువతకు సంబంధించి ఉపాధి కల్పించేందుకు అన్నిరకాల కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. విజయనగరం జిల్లాలో సీనియర్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఉండి జిల్లాను అభివృద్ధి చేయకపోవడం వారి చేతకాని తనానికి నిదర్శనమన్నారు. సీని యార్టీ ఉంటే ఏమి ఉపయోగమని ప్రశ్నించారు. వైకాపా నాయకులు విమర్శలు చేయడం మానుకొని అభి వృద్ధి చేస్తే మంచిదని హితవుపలికారు. భారీ మెజార్టీతో గెలిసిన వైకాపా పాలకులకు పాలన చేతకాక అసమర్ధ పాలనతో రాష్ట్రంలో అరాచకాలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలుఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏ రంగం చూసినా అభివృద్ధి శూన్యంగా కనిపిస్తోం దన్నారు. ముఖ్యమంత్రి సొంతజిల్లాలో రైతులు ఆత్మహత్యలు చేసకోవడం ఆయన ప్రభుత్వానికి సిగ్గు చేటన్నారు. 2024లోజగన్మోహన్‌రెడ్డి, ఆయన పార్టీ దిగిపోవడం ఖాయమన్నారు. ఉదయం లేచినప్పటి నుంచి పవన్‌కల్యాణ్‌ను తిట్టడం కోసమే మంత్రులు కష్టపడుతున్నారని ఎద్దేవాచేశారు. ఎవరెన్ని కుయ్యు క్తులు పన్నినా జనసేన బలోపేతం అవుతుందనడంలో ఎటువంటి సందేహం అవసరం లేదన్నారు.

# సలహాదారుగా మంగ్లీ

≫చినట్లు సమాచారం.ఈ విషయంపై అధి కారికంగా ఎటువంటి సమాచారం విడుదల కాన ప్పటికి ఇటీవల తిరుపతి వచ్చిన మంగ్లీ సలహా దారుగా బాధ్యతను స్వీకరించినట్లు ప్రచారం జరుగుతుంది.ఆమె ఈ బాధ్యతలో రెండేళ్ళు కొనసాగుతారని సమాచారం.ఆమెకు నెలకు రూ.లక్ష వేతనం లభిస్తుందని చెబుతున్నారు. మంగ్లీ ఒక తెలుగు న్యూస్ ఛానల్‌లో వ్యాఖ్యా తగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు.ఒక చిత్రంలో కథానాయికగా పలు చిత్రాల్లో కీలక పాత్రలో నటించారు.పలు చిత్రాలకు హిట్ సాంగ్స్ పాడారు.ఆమె జగన్ పాదయాత్ర సందర్భంలోను,ఆయన ఎన్నికల ప్రచారానికి పాటలు పాడారు.అధికార పార్టీ కార్యకర్తల్లో ఈ పాటలు మంచి జోష్‌ను నిలిపాయి.అత్యంత ప్రతిష్టాత్మక బాధ్యతను అప్పగించినందుకు మంగ్లీ సీఎం జగన్‌కు టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలిపినట్లు సమాచారం.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:22/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 524393
2nd Prize Rs.7000/- 93165
3rd Prize Rs.3500/-
05900 17317 17686 27629 37410
42365 63393 67253 75701 76637
4th Prize Rs.200/-
1396 1666 2877 5994 6036 6455 7441
7783 8804 9546
5th Prize Rs.100/-
1537 2078 2735 4764 5314 6540 8246
8892 9342 9882
6th Prize Rs.50/-
0074 1778 3176 4881 6028 7397 9401
0125 1893 3178 4919 6109 7502 9443
0257 2209 3256 5156 6190 7824 9459
0271 2445 3262 5207 6340 7955 9527
0378 2496 3267 5429 6369 8240 9652
0389 2534 3412 5436 6462 8264 9675
0951 2649 3750 5511 6463 8350 9716
1091 2831 3792 5560 6651 8418 9777
1221 2905 3866 5651 6865 8581 9789
1249 2960 3868 5743 7198 8662 9805
1290 2965 4279 5790 7241 8769
1382 3026 4374 5873 7308 8807
1386 3081 4458 5882 7373 8989
1400 3112 4472 5895 7377 9072
1530 3134 4514 5966 7388 9303

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 178728
2nd Prize Rs.7000/- 10203
3rd Prize Rs.3500/-
09461 14690 26738 38173 44249
44685 56551 66099 73938 95896
4th Prize Rs.200/-
0041 0227 0394 3690 3914 5087 6743
6874 7280 8857
5th Prize Rs.100/-
0214 1906 2527 5202 5998 8394 8429
9171 9873 9982
6th Prize Rs.50/-
0126 1556 2974 4651 5952 7565 8727
0146 1674 3223 4665 6082 7677 8818
0147 1694 3240 4679 6243 7735 8842
0179 1724 3545 5016 6380 7761 9042
0786 1751 3663 5056 6554 7880 9175
0792 1938 3726 5283 6849 7923 9567
1005 1946 3749 5322 6853 7985 9576
1044 1960 3883 5543 6888 8106 9721
1089 2004 4093 5560 6904 8227 9854
1095 2036 4477 5561 7175 8253 9954
1138 2130 4512 5576 7339 8278
1166 2246 4545 5626 7381 8408
1349 2432 4575 5721 7396 8480
1483 2497 4580 5759 7479 8630
1533 2959 4586 5777 7489 8651

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:22/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 656461
2nd Prize Rs.7000/- 45301
3rd Prize Rs.3500/-
05681 11689 19372 28814 52068
67494 68353 86454 89379 99969
4th Prize Rs.200/-
3195 4499 4895 5006 5187 5446 5856
8440 8538 9072
5th Prize Rs.100/-
0200 0598 0844 1132 1871 5501 5906
6572 8509 9509
6th Prize Rs.50/-
0074 2432 3249 5084 6188 8100 9485
0116 2487 3408 5147 6243 8140 9563
0241 2559 3483 5309 6397 8182 9589
0267 2588 3629 5339 6637 8203 9678
0371 2606 3638 5390 6643 8306 9721
0662 2621 3688 5493 6651 8508 9817
0699 2850 3865 5516 6693 8686 9821
0781 2855 4083 5598 7187 8747 9868
1370 2898 4111 5615 7267 8894 9926
1668 2917 4208 5628 7500 9190 9962
1952 2922 4294 5802 7518 9297
2172 2989 4305 5920 7633 9310
2263 3008 4375 6027 7989 9394
2335 3124 4610 6112 8004 9421
2431 3217 4770 6126 8085 9452

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 734629
2nd Prize Rs.7000/- 92176
3rd Prize Rs.3500/-
01775 03238 13413 31180 41441
68517 69219 74014 87547 91264
4th Prize Rs.200/-
0064 0831 1055 2404 3492 5253 7061
8640 9781 9816
5th Prize Rs.100/-
0592 1502 3285 4067 4966 6030 6299
8003 8065 8575
6th Prize Rs.50/-
0029 1745 3158 4100 5546 7362 8945
0201 1900 3246 4186 5869 7528 9007
0332 1902 3249 4239 5942 7570 9018
0415 1918 3254 4242 6069 7662 9080
0447 1967 3283 4377 6164 7668 9214
0643 1997 3312 4392 6410 7692 9268
0785 2380 3395 4403 6621 7738 9318
0858 2596 3536 4479 6690 7910 9473
0885 2738 3556 4543 6711 8064 9921
0929 2801 3591 4751 6754 8079 9950
0945 2815 3643 4924 6835 8173
1420 2826 3849 4952 6979 8520
1532 2863 3863 5165 7151 8716
1562 3117 3908 5359 7212 8829
1601 3148 4035 5545 7356 8841

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:22/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 278945
2nd Prize Rs.7000/- 62130
3rd Prize Rs.3500/-
08453 14196 21263 29143 59557
59798 62183 74503 85675 95080
4th Prize Rs.200/-
0206 0997 3895 5755 5881 5955 8614
8742 8845 9963
5th Prize Rs.100/-
0227 1955 2147 2613 3283 3508 5034
5044 5330 5959
6th Prize Rs.50/-
0195 1715 3056 4234 5773 7152 8935
0248 2102 3070 4273 5836 7261 9153
0271 2286 3115 4382 5847 7345 9181
0495 2323 3142 4439 5854 7710 9324
0584 2354 3165 4567 5933 7773 9351
0607 2419 3196 4637 5989 7799 9546
0649 2484 3255 4663 6118 7824 9565
0668 2584 3320 4672 6192 7861 9633
0700 2604 3417 4989 6270 8063 9692
0747 2693 3676 5240 6327 8162 9978
0976 2718 3700 5280 6450 8189
1130 2744 3782 5348 6498 8482
1279 2765 3827 5381 6647 8564
1500 2983 4092 5562 6820 8720
1673 3054 4124 5740 7054 8814

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 167526
2nd Prize Rs.7000/- 15675
3rd Prize Rs.3500/-
12007 33269 34479 45484 52724
62958 70237 81323 86376 99667
4th Prize Rs.200/-
0240 1529 2177 3662 3925 7237 7629
7732 9213 9307
5th Prize Rs.100/-
0775 4342 4520 4554 4655 4668 5476
6015 8004 9008
6th Prize Rs.50/-
0073 1641 2770 4169 6029 7100 9021
0097 1657 2784 4353 6070 7384 9079
0099 1765 2916 4449 6183 7607 9188
0136 2059 2923 4494 6215 7679 9448
0197 2137 2940 4733 6240 7797 9632
0355 2230 2972 4871 6274 7878 9635
0551 2275 3206 4899 6352 7888 9654
0628 2426 3429 4974 6358 8245 9771
0668 2525 3626 5071 6439 8261 9923
0881 2537 3641 5087 6444 8265 9933
1056 2594 3766 5138 6666 8267
1065 2596 3798 5403 6823 8540
1327 2614 3802 5460 6926 8810
1612 2637 3979 5624 7063 8881
1619 2681 4013 5631 7091 9011

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:22/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 196583
2nd Prize Rs.7000/- 41346
3rd Prize Rs.3500/-
04506 10847 15309 17529 25783
29625 30275 43873 74128 95652
4th Prize Rs.200/-
0490 2547 3718 4159 5000 5960 6698
6784 7825 8411
5th Prize Rs.100/-
0949 1535 1818 1994 2174 2322 7600
9269 9383 9936
6th Prize Rs.50/-
0117 1787 2870 4362 5514 7353 9092
0217 1859 2925 4400 6171 7457 9109
0263 1864 3025 4615 6244 7807 9146
0299 1975 3201 4946 6326 7860 9366
0364 2018 3213 4959 6562 7950 9389
0444 2147 3349 5009 6572 7982 9727
0625 2273 3385 5147 6575 8040 9732
0728 2276 3497 5148 6585 8089 9831
0877 2388 3691 5196 6618 8506 9904
0885 2447 3769 5216 6865 8640 9948
0922 2488 3815 5244 6912 8804
1148 2587 3816 5253 6984 8827
1561 2619 4026 5304 6997 8865
1620 2718 4199 5417 7216 9034
1704 2771 4338 5475 7320 9078

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 588413
2nd Prize Rs.7000/- 41521
3rd Prize Rs.3500/-
04433 09746 10297 11231 27379
38541 43330 49438 73868 91752
4th Prize Rs.200/-
0325 1075 3015 3061 3202 5154 6457
7430 7690 9053
5th Prize Rs.100/-
1450 1581 2399 3036 4121 4946 5758
5776 7555 8198
6th Prize Rs.50/-
0074 1355 2735 4001 5720 7260 8954
0111 1387 2787 4159 5722 7305 9168
0183 1461 2901 4293 5797 7458 9394
0241 1503 3048 4420 5833 7561 9494
0282 1603 3165 4462 6328 7759 9540
0295 1927 3203 4510 6447 7891 9585
0383 2031 3377 4836 6519 7970 9691
0408 2072 3419 4930 6523 8019 9727
0507 2131 3441 5164 6530 8124 9737
0554 2290 3442 5211 6591 8321 9989
0589 2345 3470 5390 6619 8567
0789 2413 3607 5424 6627 8607
0841 2517 3814 5524 6641 8721
0995 2532 3849 5569 7082 8838
1004 2581 3898 5665 7184 8923

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:22/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 823323
2nd Prize Rs.7000/- 33196
3rd Prize Rs.3500/-
05105 12210 25736 33540 55682
72906 80417 80828 81244 92583
4th Prize Rs.200/-
0387 2356 3018 3437 3895 4340 5746
5846 8148 9506
5th Prize Rs.100/-
0477 1002 1796 2450 3106 3336 4538
8888 8889 9487
6th Prize Rs.50/-
0141 1299 2494 4179 5286 7017 8672
0215 1374 2504 4376 5354 7055 8757
0221 1402 2526 4407 5616 7099 8821
0429 1463 2587 4495 5621 7213 8898
0479 1602 2911 4594 5864 7359 8961
0515 1801 3192 4675 6007 7392 9460
0598 1934 3266 4843 6073 7418 9497
0601 1980 3664 4863 6103 7468 9534
0620 1999 3678 4889 6219 7567 9542
0645 2080 3724 4918 6223 7724 9768
0696 2221 3767 4932 6289 7732
0974 2228 3794 5108 6387 7793
0981 2298 4125 5111 6585 7922
0989 2361 4126 5216 6625 8381
1005 2406 4141 5277 6789 8489

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 536757
2nd Prize Rs.7000/- 32536
3rd Prize Rs.3500/-
02603 27066 39335 47574 48066
52259 59600 71014 87621 90779
4th Prize Rs.200/-
1438 2820 3802 4155 4415 4828 5706
6465 7832 9350
5th Prize Rs.100/-
2153 4378 4519 4768 4930 4953 6005
6174 7646 9836
6th Prize Rs.50/-
0154 1689 3294 5073 6784 7775 9498
0159 1742 3429 5400 6814 7959 9589
0302 2245 3683 5421 6817 8180 9605
0375 2284 3850 5590 6922 8186 9669
0519 2328 3860 5844 6948 8224 9673
0659 2351 4041 5950 7016 8273 9690
0737 2440 4215 5958 7129 8478 9724
0849 2473 4228 6065 7159 8598 9753
0941 2479 4382 6125 7226 8603 9905
0972 2517 4409 6192 7286 8638 9989
1097 2622 4654 6423 7482 8714
1294 2790 4694 6624 7527 8893
1322 2806 4787 6630 7537 8898
1597 3174 4847 6674 7605 8987
1662 3217 5018 6780 7668 9238

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:22/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 929528
2nd Prize Rs.7000/- 75339
3rd Prize Rs.3500/-
18506 29218 29725 31443 42104
53332 64838 75612 86909 97706
4th Prize Rs.200/-
0142 1292 1694 2583 5543 6353 7604
7698 8022 8991
5th Prize Rs.100/-
0854 1018 1259 1307 1745 3109 4738
6987 8465 9045
6th Prize Rs.50/-
0028 1460 2725 3838 5186 6929 8968
0176 1505 2758 4197 5362 7356 9089
0208 1602 2788 4252 5417 7484 9177
0229 1614 2803 4511 5432 7600 9192
0325 1675 2874 4599 5539 7608 9386
0532 1718 2963 4796 5544 7662 9430
0680 1786 3067 4891 5588 7774 9597
0785 1813 3076 4920 5902 8040 9755
0805 2035 3083 4928 6167 8119 9797
0882 2074 3300 4950 6183 8170 9816
0889 2186 3381 4981 6246 8182
1007 2285 3383 4999 6431 8305
1045 2314 3470 5019 6549 8655
1342 2347 3622 5027 6737 8765
1446 2716 3791 5087 6891 8766

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 241103
2nd Prize Rs.7000/- 74148
3rd Prize Rs.3500/-
17413 28449 39305 41512 41852
52678 63643 74685 85795 96292
4th Prize Rs.200/-
0469 1625 2393 3750 5362 6485 6566
6950 7802 9142
5th Prize Rs.100/-
2061 2969 3122 4963 5686 5846 8113
8279 8313 8400
6th Prize Rs.50/-
0095 1587 3203 4423 5751 7696 9012
0153 1668 3261 4472 5870 7758 9196
0220 1853 3289 4770 5898 7777 9225
0243 2040 3364 4863 5914 7808 9403
0407 2052 3368 4874 5937 7846 9416
0416 2143 3475 5007 6059 7982 9680
0460 2148 3527 5090 6066 7985 9701
0551 2191 3705 5116 6286 8033 9762
0690 2217 4025 5201 6334 8198 9862
0835 2218 4057 5223 6579 8360 9886
0916 2295 4123 5293 7027 8493
0939 2552 4129 5313 7176 8615
1032 2629 4183 5354 7246 8618
1272 2865 4325 5433 7304 8732
1469 3202 4373 5649 7382 8838

# వాయుగుండంతో భయం భయం

≫ బాగోగులు విచారించారు. తడ మండలం భీములవారిపాలెం, తడ తదితర పడవల రేవుల్లో ఇప్పటికే పడవలు నిలిచిపోయాయి. తిరుపతి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తడ మండల తహశీల్దార్ ఎస్.రామయ్య మండల పరిధిలోని లోతట్టు గ్రామాలకు వెళ్లి పరిశీలించారు. అనపగుంట, తడ ప్రాంతాల్లోని ఎస్టీ కాలనీలకు వెళ్లి తుపాను గాలులు ఎక్కువ తీస్తే పునరావాస కేంద్రాలకు రావాలని ఆదేశించారు. తడ హైస్కూల్, ఇతర చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, తుపాను ప్రభావం ఎదుర్కొనేందుకు తాము 24 గంటలూ అందుబాటులో ఉన్నామని తహశీల్దార్ తెలిపారు.

ఇప్పటికే తీరప్రాంతాల్లో ఉన్న సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు. తడ తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు.

### మెడికల్ కాలేజీల్లో సీనియర్ రెసిడెన్సీ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌ను

# తాత్కాలికంగా సస్పెండ్ చేసిన హైకోర్టు

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీల్లో సీనియర్ రెసిడెన్సీ పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్‌ను ఏపీ హైకోర్టు మంగళవారం తాత్కాలికంగా సస్పెండ్ చేసింది.సీనియర్ రెసిడెన్సీ పోస్టుల నియామకాల్లో ప్రైవేటు మెడికల్ కళాశాల విద్యార్థులను అనుమ తించకపోవడంపై డాక్టర్ ఎం.ఝాన్సీరాణి హైకో ర్టులో పిటిషన్ వేసారు.ఈ ఫిల్‌పై నేడు విచారణను హైకోర్టు నిర్వహించింది.పిటిషనర్ ఝాన్సీరాణి తరపున హైకోర్టులో న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు విన్పించారు. ప్రభుత్వ కాలేజీల్లో చదివిన డాక్టర్‌ను మాత్రమ అనుమతించడం డిసిఐ నిబంధనలకు పూర్తి విరుద్దమన్నారు.దీనికి సం బంధించిన పత్రాలను న్యాయవాది జడశ్రావణ కుమార్ హైకోర్టు అందించారు. ప్రభుత్వం నిబం ధనలను పరిశీలించకుండానే ఉద్యోగాల భర్తీ వ్య వహారంలో వ్యవహరిస్తోందన్నారు. ఆయన వాదన లతో ఏపీ హైకోర్టు అంగీకరించింది.ఈ విషయంలో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిం చింది.

ప్రభుత్వం మెడికల్ కాలేజీల్లో సీనియర్ రెసిడెన్సీ పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపింది. ప్రభుత్వం దాఖలు చేసిన అంగీకార పత్రంలో నోటి పికేషన్ జారీకి అనుసరించిన అంశాలు, వ్యతి రేకం గా వచ్చిన అభ్యంతరాలపై స్పష్టమైన వివరణను కోరింది.ఈ కేసు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

23-11-2022 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి అనూరాధ
అమావాస్య తె.04-26; విశాఖ రా.10-00
వర్జ్యం రా.01-50 ల 03-22
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు స్థిరాస్తులు కలిసి వస్తాయి.

**వృషభం:** సంతానాభివృద్ధి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు. వాహన యోగం.

**మిథునం:** తాహతుకు మించిన రుణాలు చేస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు హాజరవు తారు. కుటుంబ బాధ్యతలు అధికం.

**సింహం:** ధార్మిక చింతన అలవడు తుంది. ధర్మ రక్షణకై పాటు పడతారు.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ధన యోగం.

**తుల:** వివాదాలు సమసిపోతాయి. స్థిరాస్తి కొనాలన్న ఆలోచన ఫలిస్తుంది.

**వృశ్చికం:** శత్రువులు మిత్రులవుతారు. చిరకాల కోరిక తీరుతుంది. గృహ యోగం.

**ధనుస్సు :** ఉత్సాహంగా గడుస్తుంది. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

**మకరం:** సాహితీ సభల్లో పాల్గొంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**కుంభం:** కుటుంబంలో మనస్పర్థలు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**మీనం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడు తుంది. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### రాజధాని విషయంలో సిఎం జగన్ నిర్ణయానికి కట్టుబడి ఉంటా



#### మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమ గ్రాభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకుంటున్న ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి తాను పూర్తి అండగా ఉంటానని మైలవరం ఎంఎల్‌ఏ వసంత కృష్ణప్రసాద్ స్పష్టం చేసారు.ముఖ్యమంత్రి రాజధాని విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు కట్టుబడి ఉంటా న్నారు.మంత్రివర్గం నిర్మాణ విషయంలో సీఎం జగన్ సుదీర్ఘంగా ఆలోచించి నిర్ణయం తీసుకున్నా రన్నారు.ఫలానా సామాజిక వర్గానికి పదవిచ్చారనే ప్రశ్న సరికాదన్నారు.సీఎం జగన్ నిర్ణయాలు, సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్య క్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. కమ్మ సామాజిక వర్గానికి మంత్రి వర్గంలో ప్రాధా న్యత లేదంటూ తన తండ్రి వసంత నాగేశ్వరరావు అభిప్రాయాలకు తనకు పొంతన పెట్టవద్దన్నారు. తాను తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ఆచితూచి వేసే అడుగు వేస్తారన్నారు.ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని తిరిగి కోరుకుంటున్నారన్నారు. సీఎం జగన్‌ను అను సరించే తాను ఉంటానన్నారు, జగనన్న ఇళ్లు అత్యంత ఆధునీకంగా నిర్మిస్తున్నారు. జగనన్న కాల నీల్లో అన్ని మౌలిక సదుపాయాలు సీఎం జగన్ కల్పి స్తున్నారన్నారు.

# 71వేలమందికి ఉద్యోగపత్రాలు

≫ లోను, ప్రస్తుతం కొనసాగుతున్న గుజరాత్‌లోకూడా డబుల్‌ఇంజన్‌నినాదం ఎక్కువ మారుమోగింది. విడియోకాన్ఫరెన్సింగ్‌ద్వారా 71,056 మందికి నియామకపత్రాలు అందచేసారు. దేశవ్యాప్తంగా మొత్తం 45 ప్రాంతాల్లో నియామకపత్రాలను అందచేస్తున్నట్లుప్రధానిమోడీ వివరించారు. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఎన్నికలున్నందున ఆరాష్ట్రాలు మినహా ఇతరప్రాంతాల్లో నియామకపత్రాలు అందచేసామన్నారు. గడచిన నెలరోజుల్లోనే మహారాష్ట్ర, గుజరాత్‌లలో వేలాదిగా నియమాకపత్రాలు అందచేసాయి కొన్నిరోజులముందు ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వ కూండా అనేకమంది యువతకు నియామకపత్రాలు అందచేసింది. జమ్ముకాశ్మీర్, లడక్, అండమాన్‌నికోబార్‌దీవులు, లక్షద్వీప్, దాద్రానాగర్ హవేలి, డామన్ డయ్యూ, చండీఘర్ వంటిప్రాంతాల్లో కూడా రోజ్‌గార్‌మేళాలు నిర్వహించి వారికి నియామకపత్రాలు అందించామని ప్రధానిమోడీ తెలిపారు.

# వేటకొడవళ్లకు రేంజర్ బలి

### రక్తసిక్తమైన పోడు పోరు
### గుత్తికోయల దాడిలో ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీనివాసరావు మృతి

**చంద్రుగొండ, నవంబరు 22ప్రభాతవార్త:** ఛత్తీస గఢ్ రాష్ట్రంవలస గొత్తికోయల వేట కొడవళ్ల వేటుకు ఫారెస్టు ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు (45) మృతి చెందిన సంఘటన సంచలనం సృష్టించింది. చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ పంచాయతీ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రబోడు గ్రామంలో నివసిస్తున్న ఛత్తీసేగఢ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన గొత్తికోయల అడవిలో నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్లాంటేషన్‌లో గొత్తికోయలు పశువులను మేపుతున్నారన్న సమా చారం మేరకు రోజు మాదిరిగానే విధి నిర్వహణలో పోకలగూడెం పరిధిలో అడవిలో లేబర్ పనులు చేస్తున్న వారిని పరిశీలిస్తున్న రేంజర్‌కు బెండాల పాడు పరిధిలో వాచర్ భూక్యా రాములు పాలనం టేషన్‌లో పశువులు మేపుతున్నారన్న విషయాన్ని తెలిపాడు. దీంతో ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు సెక్షన్ ఆఫీసర్ రామారావుతో బైక్‌పై వెళ్లి బెండాలపాడు ప్లాంటేషన్‌కు చేరుకున్నారు., వెంటనే పశువులను వెళ్లగొట్టాలని చెప్పడంతో వాచర్ రాములు సెక్షన్ ఆఫీసర్ రామారావులు పశువులను బయటికి తోలుతున్న క్రమంలో శ్రీనివాసరావు పశువులను చిత్రీకరిస్తున్న క్రమంలో అక్కడే ఉన్న ఇద్దరు గొత్తికో యలు వీడియోలు తీస్తున్నారంటూ శ్రీనివాసరావుపై కర్రతో దాడి చేయగా కిందపడ్డ శ్రీనివాసరావుపై



వేటకొడవలితో విచ క్షణా రహితంగా నరక డంతో ముఖంపై నుదుటిపై మెడ తెగ డంతో అక్కడే శ్రీని వాసరావు కుప్పకూలి పోయాడు. ఆయన వెంట వెళ్లిన సెక్షన్ ఆఫీసర్ రామారావు అక్కడ నుంచి ప్రాణభయంతో పారిపోయి జరిగిన సంఘటనను పోలీసులకు అటు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన ఘటనా స్థలానికి అధికారులు చేరుకు న్నారు. రక్తపు మడుగులో కొన ఊపిరితో ఉన్న శ్రీనివాసరావును స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తర లించి చికిత్స అందిస్తున్న క్రమంలో డీఎస్పీ వెంక టేశ్వరబాబు, సీఐ వసంతకుమార్, స్థానిక ఎస్సై విజయలక్ష్మీ, శ్రీనివాసరావుపై దాడి వివరాలు తెలు సుకొని వెంటనే ఘటన జరిగిన ప్రదేశానికి చేరుకు న్నారు. ఇదిలా ఉండగా శ్రీనివాస రావుకు మెరుగైన వైద్యం కోసం అంబులెన్సులో ఖమ్మం తరలించగా పరిక్షించిన వైద్యులు శ్రీనివాసరావు మృతి చెంది నట్లు చెప్పారు. మండలంలో జరిగిన ఘటనపై జిల్లా ఎస్పీ వినీత్ చంద్రుగొండ చేరుకొని హత్య జరిగిన వివరాలు తెలుసుకొని ఎస్పీ వినీత్ కూడా ఘటనా స్థలానికి చేరుకొని పరిశీ లించారు. హత్యకు గురైన శ్రీనివాసరావు వెంట ఉన్న సెక్షన్ ఆఫీసర్ రామారావును హత్య జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అప్పటికే హత్యకి పాల్పడ్డ ఇరువురిని స్థానిక పోలీసులు స్టేషన్‌కు తరలిం చినట్లు సమాచారం.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.36కోట్లు
మరణాలు-66.28 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 294
మరణాలు - 5

**తెలంగాణలో**

తాజా కేసులు- 14
మృతులు -0

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం fb.com/vaartha
PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 293, పేజీలు : 08+4 వెల : 6.50

## 268కి పెరిగిన భూకంప మృతులు

## ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం: 38 మంది మృతి

# మహిళలకు మరింత చేయూత

### అగ్రవర్ణ పేదమహిళల కోసం ఇబిసి నేస్తం

### మంచి ఫలితాలిస్తున్న వైఎస్సార్ చేయూత, ఆసరా

### మహిళల స్థిర ఉపాధికి ప్రణాళిక: సీఎం జగన్



**విజయవాడ, నవంబరు 22 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం మహిళలు ఆర్థిక సామాజిక రంగాల్లో నిలద్రొక్కునే దిశలో ఏపీ ప్రభుత్వం కార్యచరణ చేపట్టి పలు పథకాలు అమలు చేస్తోంది. ఇందులో భాగంగా అన్ని సామాజిక వర్గాల్లోని పేద మహిళలకు కుటుంబపోషణ నిమిత్తం ఆర్థికంగా సహకరించే పథకాలను నిర్వహిస్తుంది. ఇందుకు అనుగుణంగా అగ్రవర్ణ సామాజిక వర్గాలకు చెందిన పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల మహిళల సంక్షేమం కోసం ప్రభు త్వం ఇబీసీ నేస్తాన్ని అమలులోకి తెచ్చింది. ఒక నిరంతర ప్రక్రియగా ఈ పథకానికి లబ్దిదారులను ప్రభుత్వం అమలులో చేస్తోంది. ఇందులో భాగం గా వైఎస్సాఆర్ ఈబీసీ నేస్తం కార్యక్రమం విషయంలో గతంలో ఎంపిక చేసిన లబ్దిదారులతో పాటుగా అర్హత ఉన్న కొత్త వారిని చేర్చాలని సీఎం జగన్ ఇప్పటికే ద్వారా 45 నుంచి 60 ఏళ్ళ మధ్య వయస్సున్న అగ్రవర్ణ సామాజికవరాగ్గల మహిళలకే ఏడాదికి రూ.15వేల చొప్పున మూడేళ్ళలో రూ.45వేలు నగదు ప్రోత్సహం అందజేస్తామని తెలిపారు. వీరందరు ఆర్థికంగా స్వావలంబన పొందే విధంగా మూడేళ్ళలో మొత్తంగా రూ.1800కోట్లు అందజేస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ.600కోట్లుకు పైగా నిధులుకేటాయించామన్నారు. త్వరలోనే రెండో విడత ఈబీసీ నేస్తం నిధులను లబ్దిదారుల ఖాతాలకు జమ చేస్తామన్నారు. వైఎస్సాఆర్ ఆసరా. వైఎస్సాఆర్ చేయూత లబ్దిదారులైన మహిళలు తాము ఆర్థికం నిలద్రొక్కునేందుకు తీసుకునే కార్యక్రమాలన్నింటికి పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. ఆసరా, చేయూతల కింద 66,702 రిటైల్ దుకాణాలు పెట్టుకునేందుకు ఆప్షన్ ఇచ్చామని, ఇప్పటికే 98శాతం మందిపైగా దుకాణాలు ఏర్పాటుకు ముందుకు వచ్చారన్నారు. వైఎస్సాఆర్ చేయూత, వైఎస్సాఆర్ ఆసరా కార్యక్రమాలు, జగనన్న జీవన క్రాంతి, జగనన్న పాల వెల్లువ, జగనన్నతోడుపై సీఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను ఇచ్చారు. సందర్భంగా వారి పలు అంశాలపై సీఎం జగన్ మార్గదర్శకాలను జారీ చేస్తూ వైఎస్సాఆర్ చేయూత, ఆసరా కింద వ్యాపారాలు నడుపుకుంటున్న వారికి ఏదేనా సమస్య వచ్చిన పక్షంలో వెంటనే తీర్చడానికి రిటైల్‌కాల్ సెంటర్ కుడా పెట్టామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. రిటైల్ దుకాణాలు కాకుండా చిరువ్యాపారులు, టెక్స్‌టైల్స్, హాండీ క్రాఫ్ట్స్. ఫుడ్ ప్రోడక్ట్స్, జ్యూయలరీ కెమికల్ తదితర వ్యాపారాలను ఆప్షన్‌గా పెట్టుకున్న వారు 16.25లక్షల మంది ఉన్నారని తెలిపారు. వారికి కుడా వారి, వారి వ్యాపారాలను చేసుకోవడం ద్వారా స్థిర ఉపాధికి ప్రణాలిక వేసనట్లు వెల్లడించారు. ప్రఖ్యాత సంస్థల భాగ స్వామ్యంతో ఈ ఉపాధి మార్గాలను కల్పిస్తామన్నారు. వీలైనంత త్వరగా వీరికి తోడుగా అండగా నిలవాలని ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ విషయంలో బ్యాంకర్లు, అధికారుల సమన్వయంతో వేగంగా ముందుకు కదలాలని సీఎం జగన్ ఆదేశించారు. చేయూత, ఆసరా కింద ఆప్షన్లు ఎంచుకున్న వారికి ఉపాధి కార్యక్ర మాలు సక్రమంగా జరిగే విధంగా ఏజెన్సీని నియమించాలన్నారు. జీవన క్రాంతి పథకంలో భాగంగా 70,719 మేకలు, గొర్రెలు అందజేసా మన్నారు. ప్రతి నెలా 5వేల మందికి మేకలు గొర్రెలు అందజేయాలన్నారు. దేశంలోని మిగిలిన రాష్ట్రాలతో పోల్చితే సంక్షేమ పథకాల అమలులో ఏపీ చాలా ముందుకు పోతుందని సమావేశంలో బ్యాంకర్లు వ్యాఖ్యానించారు. వాస్తవానికి ఈ పథకాల్లో రికవరీ పూర్తిశాతం ఉంటుందనే నమ్మకం కలిగిందన్నారు. ప్రభుత్వం లబ్దిదారులకు కీలక గ్యారంటరుగా ఉంటుందన్నారు. వలంటీర్లను సత్కరించే కార్యక్రమం సీఎం జగన్ అధికా రులు పలు వివరాలు తెలిపారు. ఉపాధి హామీ కార్యక్రమం కింద2020-21లో 2328 లక్షల అత్యధిక పని దినాలు చేసినట్లు తెలిపారు. వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ్ కార్యక్రమం అమలులో లోపాలు తలెత్తకూడదన్నారు. ఈ పథకం కింద మనం మహిళలు, పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం కోసం గతంలో ఎన్నడులేని రీతిలో

≫2



చింతూరు వద్ద జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదం దృశ్యం

### నెత్తురోడిన జాతీయ రహదారి

# లారీని ఢీకొట్టిన బొలెరో

- అక్కడికక్కడే ఆరుగురు మృతి
- చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరో ఇద్దరు మృతి
- ఇద్దరి పరిస్థితి విషమం

**చింతూరు, నవంబరు 22,ప్రభాతవార్త:** చింతూరువద్ద జాతీయ రహదారిపై మంగళవారం మిట్ట మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఘటనా స్థలం వద్ద ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. దీంతో ప్రమాదంలో మృతుల సంఖ్య ఏనిమిదికి చేరింది. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో ఇడిపల్లి పిహెచ్‌సికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందతూ ప్రేమ్‌సింగ్(45), మనీషాటాగూర్(18) మృతి చెందారు. కార్తీక్ అనే యువకుడికి వెన్నుపూస విరగగా, మరో 7సం॥ వయస్సు ఉన్న బాబు దివ్యాన్ష క్షేమంగా ఉన్నాడు. ప్రభావార్త ప్రాథమికంగా సేకరించిన సమాచారం ప్రకారం కొండాగావ్‌జిల్లా దనోరా పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న ఒక కానిస్టేబుల్ నవంబర్ 14న ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ నేపథ్యంలో కీడుపోగోట్టుకోవటంలో భాగంగా కుటుంబ సభ్యులు భద్రాచలం వచ్చి కార్యక్రమాలు ముగించి, దైవదర్శనం చేసుకొని వెనుతిరిగినట్లు తెలిసింది. తిరుగు ప్రయాణంలో అనుకోని ప్రమాదం జరిగి 8మంది ప్రాణాలు కోల్పోయారు. ఛత్తీస్‌ఘడ్‌లోని బస్తర్‌జిల్లా పందిరిపాని కొందరిది కాగా, కొందరిది కొండాగావ్‌జిల్లా బీమిని గ్రామం. మొత్తం 10మంది సిజి 17, కేజి 3630 నెంబరుగల బొలెరో పికప్ వాహనంలో భద్రాచలం దైవదర్శనానికి వెళ్లి, తిరిగి ఛత్తీస్‌ఘడ్ వెళ్తుండగా చింతూరు మండల కేంద్రానికి 20కిలోమీటర్ల దూరంలో ఉన్న బోడ్డుగూడెం గ్రామంలో ప్రమాదం జరిగింది. అత్యంత వేగంగా చింతూరు వైపు వస్తున్న బొలెరో వాహనం, చింతూరు వైపు నుండి భద్రాచలం వైపువెళ్తున్న సిజి18, హెచ్ 1660 నెంబరుగల లారీని ఎదురుగా ఢీకొట్టింది.

≫2

# గడప,గడపకు సంక్షేమం

### రైతుభరోసా, విలేజ్ క్లినిక్‌లతో మెరుగైన సేవలు

### సచివాలయాలతో అన్ని సమస్యలకు పరిష్కారం

### రాష్ట్ర పురపాలక మంత్రి ఆదిమూలపు సురేష్



**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు:** ప్రజా సంక్షేమమే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మంత్రి సురేష్ అన్నారు. యర్రగొండపాలెం మండలంలోని కాశికుంట తండాలో సచివాలయం పరిదిలోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంగళవారం రాష్ట్రపురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నిర్వాహించారు. ముందుగా కాశికుంట తండాలో ఏర్పాటు చేసిన నూతన రైతుభరోసా, విలేజ్ క్లినిక్ భవనాలను మంత్రి సురేష్ ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఏవిధంగా చేరుతున్నాయని మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం లబ్ది చేకురించదని ఎంతో ఆనందంగా ఆయనకు తెలిపారు. ప్రతి కుటుంబాన్ని కలుస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు పట్ల లబ్దిదారుల మనోగతాన్ని తెలుసుకుంటూ ముందుకు సాగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి ప్రజలను అప్యాయంగా పలకరించి వారిని కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్దిసమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి సంతకం చేసిన బుక్‌లెట్‌ను అందజేశారు. గడప గడపకు మన ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలు అర్హత ఉన్న వారు ఎవ్వరు కూడా సంక్షేమ పథకాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న పథకాలపై ప్రతి కుటుంబంతో మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో నూ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపలేదని అమ్మఒడి వైయస్సార్ పింఛన్ కానుక, వైయస్సార్ చేయూత వైయస్సార్ ఆసరా, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, వాహనమిత్ర వైయస్సార్ వసది దీవెన, వైఎస్సార్ విద్యదీవెన, పేదలందరికీ ఇల్లు వంటి సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరిస్తూ గడప గడపకు ఆయన పర్యటన సాగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశ్యం తో ఏర్పాటైన సచివాలయ వ్యవస్థ ద్వారా ఏ సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారం అవుతున్నాయని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వాలంటీర్లు చక్కగా వివరించి లబ్ది చేకూరుస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహిస్తున్న బాదుడే బాదుడుకు స్పందన లేకపోవడం 2024లో చంద్రబాబు బై బై చంద్రబాబు అని ప్రజలు గుణపాఠం చెప్పాలి. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎల్‌డివో బీవీఎన్ సాయి కుమార్, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, యంపిపి దొంద కిరణ్‌గౌడ్, జడ్పీటిసి చేదూరి విజయభాస్కర్, జిల్లా కోఆప్షన్ మెంబర్ సాభిర్‌బాష, ముడమంచు బాలగురయ్య, ఎకువల మునరలారెడ్డి, మండల స్థాయి అధికారులు నాయకులు పాల్గొన్నారు.



### టిటిడి ఎస్వీబిసికి సలహాదారుగా

# మంగ్లీ

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** గాయని సత్యవతి రాథోడ్(మంగ్లీ)కి అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవం లభించింది. తెలంగాణ నుంచి ఆమెను తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ఎస్‌వీబీసీ ఛానల్‌కు సలహాదారుగా ఏపీ ప్రభుత్వం నియమించింది. మంగ్లీ పేరుతో జానపద, చలనచిత్ర గాయని సత్యవతి ప్రసిద్ధురాలు. ఆమె భక్తి పాటలు పాడటంలోను దిట్ట జగ్గిబాబా ఆశ్రమంలో ఏటా శివరాత్రి, ఇతర సందర్భాల్లో ఆమె భక్తి, వేదాంత గీతాలను అద్భుతంగా పాడిఆధ్యాత్మికవాదులను తన్మయంలో ముంచెత్తిన సందర్భాలు ఉన్నాయి. మంగ్లీని ఎస్‌వీబీసీఛానల్ సలహాదారుగా కొద్ది నెలల క్రితమే నియమితులయ్యారు. అయితే ఆమె తాజాగా బాధ్యతలను స్వీకరిం

≫2

# 71వేలమందికి ఉద్యోగపత్రాలు

### రోజ్‌గార్ మేళాలో అందజేసిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, నవంబరు 22:** దేశంలో డబుల్‌ఇంజన్ ప్రభు త్వాల్లో ఉపాధి మేళాలు మరింతగా కొనసాగుతాయని, కేంద్రంలోను, రాష్ట్రంలోను ఒకే పార్టీ అధికారంలో ఉంటే భారీ ఎత్తున ఉద్యోగనియామకాలకు మరింత వీలు కలుగుతుందని ప్రధాని మోడీ అన్నారు. మంగళవారం 71వేల మంది యువతకు ఉద్యోగ నియామకపత్రాలను ఆయన అందచేసారు. ఇదే తరహా రోజ్‌గార్ మేళాలు ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల్లోను, కేంద్ర పాలితప్రాంతాల్లో ఒకపర్యాయం నిర్వహించామని, నిరుద్యోగ యువతకు ఎంతో మేలు కలుగుతున్నదన్నారు. డబుల్ ఇంజన్‌ప్రభుత్వం నినాదం బిజెపికి అనేక అసెంబ్లీ ఎన్నికల్లో ఒక నినాదంగా మారింది. ఇటీవలే ముగిసిన హిమాచల్‌ప్రదేశ్

≫2

# యువత చేతిలోనే దేశ భవిష్యత్

### రోజ్‌గార్ మేళాలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



ఉద్యోగాలు పొందిన వారితో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు

**పరవాడ,(విశాఖపట్నం) నవంబర్ 22, ప్రభాతవార్త** భారత దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్టీపిసి సింహాద్రిలో రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఈ మేళానుద్దేశించి దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్చువల్ సందేశాన్ని అందించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న వారినుద్దేశించి మాట్లాడుతు ప్రపంచంలోనే అత్యధిక యువశక్తిని కలిగిన భారత్ భవిష్యత్ ఎంతో బాగుండనుందని అన్నారు. జి20సదస్సును త్వరలో భారత్‌లో నిర్వహించనున్నామని అన్నారు. యువత భారత్ లక్ష్యం నెరవేర్చడానికి కృషి చేయాలని అన్నారు. కరోనా కష్టకాలంలో భారత్ కొంత మేర వెనుకంజ పడిన ప్రపంచ దేశాల్లో భారత్‌ను ప్రధాని నరేంద్ర మోడీ మెరుగైన దిశగా అడుగులు వేయ డానికి అనేక కఠిన నిర్ణయాలు కారణంగా కొవిడ్ మహమ్మరి నుండి ప్రజలందిరికి టీకాలు వేయించి ప్రజలకు భరోసా కల్పించారని అన్నారు. భారత్‌లో యువశక్తికి ప్రాధాన్యతనిస్తూ ఖర్మ భారత్ పేరుతో ఉపాధి అవకాశాలు కల్పించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి నెల 70వేల మందికి కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామని అన్నారు. యువతకు మౌలిక సదుపాయాల రంగంలో కూడా ముందజంలో ఉండడానికి స్కిల్ డెవలప్‌మెంటు కార్యక్రమాల ద్వారా వారికి శిక్షణనిస్తున్నామన్నారు. కరోనా సమయంలో వైద్య పరికరాలు, వేక్సిన్‌లు సైతం విదేశాలకు ఎగుమతి చేసేస్థాయికి భారత్ ఎదిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అవీనితిలేని భారత్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. 2014 నాటికి దేశంలో 723 యూనివర్సిటీలు ఉంటే ప్రస్తుతం 1050 యూనివర్సిటీలు దేశంలో ఉన్నాయని అన్నారు. విదేశీ యువతను విద్య కోసం ఆకర్షించే స్థాయికి భారత్‌ను చేర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. దేశంలో ప్రధాని జాతీయ రహదారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. గ్రీన్ ఫీల్డు రహదారులు అభివృద్ధి పనులు ప్రారంభమైయ్యాయని అన్నారు. యువతకు ప్రభుత్వ రంగంలో ఉపాది కల్పించేందుకు రోజ్‌గార్‌మేళాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం అజాదికా అమృత మహోత్సవాలు జరుగుతున్నాయన్నారు. వచ్చే యేడాది ఆగస్టు నాటికి అన్ని రంగాల్లో కలుపుకుని

≫2

# వేటకొడవళ్లకు రేంజర్ బలి

### తెలంగాణలో గుత్తికోయల దారుణకాండ

2లో



### వైఎస్సార్సీపై తిరుగుబాటుకు ప్రజలు రెడీ: నాదెండ్ల

**విజయనగరం/ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తిరగబడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన పార్టీ పొలిటికల్ ఎఫైర్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. విజయనగరంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశాలకు విచ్చేసిన ఆయన మీడియాతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై తీవ్రవిమర్శలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జనసేనకు కాండక్ట్ సర్టిఫికేట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ నేతలు చేస్తున్న అన్యాయాలను ప్రశ్నిస్తున్నందుకే తమపార్టీని రౌడీసేన అంటున్నారని, ముఖ్యమంత్రి జగన్ స్థాయి తగ్గించుకుని వ్యాఖ్యలు చేస్తున్నారని మనోహర్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో పరదాలు లేకుండా సీఎం జగన్ తిరగలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రా లో జనసేన పార్టీ బలోపేతంపై

≫2

# విభజన సమస్యలపై నేడు కీలక సమావేశం

**విజయవాడ, నవంబరు22 ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర కేబినేట్ సెక్రటేరియట్ ఆధ్వర్యంలో ఏపీ పెండింగ్ అంశాలపై ఈ నెల23న బుధవారం కీలక సమావేశం జరుగుతుంది. కేబినెట్ సచివాలయంలోని కేంద్ర, రాష్ట్రాల సమన్వయ కార్యదర్శి నేతృత్వంలో ఈ సమావేశం ఏర్పాటు చేసారు. కేంద్రం నుంచి పెండింగ్‌లో ఉన్న అంశాల జాబితాను ఈ నెల మొదటివారంలోనే అందించాలని ఏపీని కేబినెట్ సెక్రటేరియట్ ఆదేశించింది. ఆ మేరకు ఏపీ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మకు సమాచారం అందించింది. ఆయా మంత్రిత్వ శాఖల వద్ద ఏపీకి సంబంధించిన పెండింగ్ అంశాల జాబితాను కుడా కేబినెట్ సెక్రటేరియట్ కోరింది. విభజన చట్టంలో ఏపీ కోసం ప్రత్యేకంగా ఇచ్చిన హామీలు, నేరవేర్చిన అంశాలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న వాటిపై తొలిసారి సమీక్షను జరుపనున్నారు. ఉన్నత విద్యాసంస్థలు, ఎయిమ్స్, మౌలిక సదుపాయాలు, పోలవరం ప్రాజెక్ట్, రైల్వేజోన్, ప్రత్యేక హోదా ,రాజధానిని హైదరాబాద్‌కు అనుసంధానం చేయడం, కొత్త రాజధానికి ఆర్థిక సహకారం అందించడం వంటి వివిధ మంత్రిత్వశాఖలకు చెందిన మొత్తం 34 పెండింగ్ అంశాలను కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ అజెండాలో పెట్టింది.

≫2

# వాయుగుండంతో భయం భయం

### పులికాట్ సరస్సులో ఆగిన చేపల వేట



పులికాట్ తీరంలో వేట లేకుండా నిలిచిన పడవలు

**తడ, నవంబరు 22 ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారుతుందన్న వాతావరణ హెచ్చరికలతో పులికాట్ తీరప్రాంతం భయాందోళనతో ఉంది. తిరుపతి జిల్లా పరిధిలో విస్తరించిన పులికాట్ సరస్సు దీవులు, జాలర్ల కుప్పాలలో పనులు మానుకున్నారు. అధికారులు కూడా ఈ గ్రామాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. మంగళవారం మత్స్యశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, కుప్పాల జాలర్ల గురించి ఆరా తీశారు. ఇప్పటికే వేట మానుకొని వెనక్కి వచ్చిన జాలర్లు మళ్లీ పడవలు తీయవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సరస్సులో సోమవారం మధ్యాహ్నం ఒక పడవ మొరాయించి దిశ మారడంతో ఇరకం దీవి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మళ్లీ అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మత్స్యశాఖకుచెందిన సాగరమిత్రలు, గ్రామ మత్స్యసహాయకులు కుప్పాలకు వెళ్లి వారి

≫2

23-11Pg4 final:Layout 1 23/11/22 9:39 PM Page 1



కొన్ని సందర్భాల్లో మౌనమే భయంకరమైన విమర్శ అవుతుంది.

-చార్లెస్ బక్స్‌టన్

# భయపెడుతున్న భూకంపాలు!


ప్రకృతి విలయాలకు కేంద్రంగా కొనసాగుతున్న ఇండోనేషియాను మరోసారి భూకంపం వణికించింది. రెండురోజుల్లోనే రెండుసార్లు సంభవించిన భూప్రకంపనలతో ప్రజలు వణికిపోయారు. అత్యంత జనసాంద్రత కలిగిన సింజయూర్‌ప్రాంతంలో సంభవించిన భూకంపం రిక్టర్‌స్కేలుపై తక్కువస్థాయిలోనే ఉన్నా ప్రాణనష్టం, ఆస్తినష్టాలు అపారంగా ఉన్నాయి. గతంలో జపాన్, ఇండోనేషియాల్లో తరచూ భూకంపాలు వస్తుండేవి. రానురాను జపాన్‌లో అవి తగ్గినా ఇండోనేషియాలో మాత్రం భూప్రకంపనలు పెరిగిపోతున్నాయి. 27 కోట్ల జనాభా కలిగిన ఇండోనేషియాలో భూకంపం వస్తేచాలు వారంతా భయపడిపోతారు. పసిఫిక్ రింగ్‌ఆఫ్‌ఫైర్‌గా పేరున్న ఈ ప్రాంతంలో ఎక్కువ అగ్నిపర్వతాలున్నాయి. అదే రింగ్‌ప్రాంతంలో ఇండోనేషియా ఉండటంవల్లనే ప్రకృతి వైపరీత్యాలు తరచూ సంభవించి ప్రాణ, ఆస్తినష్టాలను కలుగ చేస్తున్నాయి. ఇండోనేషియా మొత్తం భారీ అగ్ని పర్వతంపై ఉంటుందని సర్వేల్లో గతంలోనే వెల్లడి అయింది. భూమిలోపల ఉన్న టెక్టానిక్‌ప్లేట్ల రాపిడి కారణంగా సంభవించడం, అగ్నిపర్వతాలనుంచి వచ్చే అతితీవ్ర ఒత్తిడివల్ల భూఫలకాలు కదులుతుండటం వల్ల భూకంపాలు సంభవిస్తున్నట్లు భూగర్భసర్వే శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. అందువల్లనే తరచూ ఇండోనేషియాలో భూకంపాలు సంభవిస్తున్నట్లు వారి కథనంగా ఉంది. తాజాగాజరిగిన భూకంపం అత్యంత జనసాంద్రత కలిగిన ప్రధాన ద్వీపం జావాలో సంభవించింది. సియాంజూర్ ప్రాంతంలో భూమికి పదికిలోమీటర్ల లోతున సంభవించిన భూకంపం ప్రజల్లో ప్రకంపనలు సృష్టించింది. లెక్కలు తేలనివిధంగా మృతుల సంఖ్య పెరుగుతూ పోతోంది. ఇప్పటివరకూ 268 మంది చనిపోయారని, వెయ్యిమందికి పైగా గాయపడినట్లు కథనాలు వెలువడుతున్నాయి. విద్యుత్‌సరఫరా లేకపోవడం, ఆసుపత్రుల్లో అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతుండటంతో కొన్ని చోట్ల ఆసుపత్రి వెలుపలే బాధితులకు చికిత్సలు అందిస్తున్నారు. ప్రకృతి విలయాల రక్షణ బృందాలు తవ్విశోధిస్తున్నకొద్దీ అక్కడ మృతదేహాలు బయటపడుతున్నాయి. ఈ పట్టణంలో భూప్రకంపనల ధాటికి భవనాలు శిథిలం కావడంతోమరణాలు, క్షతగాత్రుల సంఖ్య ఎక్కువగా ఉంది. సియాంజూర్‌కు వంద కిలోమీటర్ల దూరంలోని రాజధాని జకార్తాలో కూడా ఈ ప్రభావం కనిపించింది. అక్కడసైతం అపార్టుమెంట్లు, కార్యాలయాలు కూడా కంపించాయి. ప్రాణభయంతో ప్రజలు, ఉద్యోగులు వీధుల్లోకి పరుగులుతీసారు. ఈ ఏడాది ఫిబ్రవరినెలలోనే పశ్చిమ సుమత్రా ప్రాదేశిక ప్రాంతంలో 6.2 తీవ్రతతో వచ్చిన భూకంపంలో 25 మందిచనిపోయారు. 460 మందిచనిపోయారు. గత ఏడాది జనవరిలో సులవేసిద్వీపంలో వచ్చిన భూకంపం ధాటికి 100మందికిపైగా చనిపోయారు. తాజాగా సంభవించిన భూకంపం తర్వాతకూడా 1.8నుంచి నాలుగు పాయింట్ల తీవ్రతతో 25సార్లుప్రకంపనలు సంభవించాయి. ధ్వంసమైన ఇళ్లనుంచి నిరాశ్రయులైన 13వేలమందిని సురక్షితప్రాంతాలకు తరలించారు. సిజేదిల్‌గ్రామంలోకూడా శిథిలాలకింద ఇప్పటికీ కొందరు చిక్కుకున్నారు. ఇదిలా ఉంటే భూకంపం భయాలు మరువకముందే సాల్మన్‌దీవుల్లో తాజాగా భూకంపం సంభవించింది. రిక్టర్‌స్కేలుపై 7 పాయింట్ల తీవ్రతతో నమోదయిందని సీస్మిక్‌సర్వే విభాగం అధికారులు తెలిపారు. రాజధాని హోనైరికి ఆగ్నేయంగా సుమారు 56 కిలోమీటర్ల దూరంలో 13 కిలోమీటర్ల లోతున భూకంపం కేంద్రీకృతం అయిందని అమెరికా భూగర్భసర్వేవిభాగంప్రకటించింది. పసిఫిక్‌రింగ్‌ఆఫ్‌ఫైర్‌గా పిలుస్తున్న ఇండోనేషియాలో భూకంపాల చరిత్ర ఎక్కువే. సులవేసి, సుమత్రా, పశ్చిమ న్యూగుయినా, మలక్కా, జావా, వార్టన్ బేసిన్, పపువా, ఉత్తర మలుకు ప్రాంతాల్లోనే ఎక్కువ సంభవించాయి. ఎక్కువశాతం భూకంపాలన్నీ కూడా ద్వీపకల్పాలు అత్యంత జనావాస ప్రాంతాల్లోనే సంభవించాయి. హిందూమహాసముద్రంలో సంభవించిన సునామితోనే 2.5 లక్షలమంది చనిపోయిన సంగతి తెలిసిందే. ఈసునామి ప్రభావం ఆనాడు ఇరుగుపొరుగు ప్రపంచదేశాలపై తీవ్రస్థాయిలో చూపించింది. ప్రస్తుత భూకంపం లో స్కూలు విద్యార్థులు భవనాలు శిథిలం అయి చిక్కుకుపోయారు. మృతుల్లో చిన్నారులు కూడా అధికంగా ఉన్నట్లు తేలింది. ఓవైపు విద్యుత్‌సరఫరా లేకపోవడం, ఆసుపత్రుల్లో అవసరమైన వనరులు కొరవడటంతో బాధితులు అల్లాడిపోతున్నారు. అంబులెన్సులు సకాలంలో చేరలేకపోవడంతో అందుబాటులో ఉన్న పికప్ ట్రక్కులు, బైక్‌లపై కూడా ఆసుపత్రులకు తరలించారు. పార్కింగ్ ప్రాంతాలు దవాఖానాలుగా మారిపోయాయి. ఈ ప్రాంతంలో ఇస్లామిక్ బోర్డింగ్ స్కూళ్లు, మసీదులు ఎక్కువ ఉంటాయి. ఇక్కడ పగటిపూట తరగతులు పూర్తయ్యాక అదనపు తరగతులకోసం విద్యార్థులు స్కూళ్లలోనే ఉండిపోయారు. ఈసమయంలో భూకంపం రావడం, పాఠశాల భవంతులు కూలి పోవడంతో ఎక్కువమంది చిన్నారులు విగతజీవులుగా మారిపోయారు. సముద్రగర్భంలోను, భూగర్భంలోను ఏర్పడుతున్న టెక్టానిక్ ప్లేట్ల కదలికల కారణంతోనే ఈ భూకంపాలు సంభవిస్తున్నాయి. ఇండోనేసియా వంటి దేశాలు పసిఫిక్‌రింగ్‌ఆఫ్ ఫైర్‌లో ఉండటంతో ఈభూకంపాలు మరింతగా ఎదుర్కొంటున్నాయి. ఈ ఏడాదిలోనే మూడుసార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. వీటిని అరికట్టే సామర్థ్యం, పరిజ్ఞానంవైపు అడుగులు వేయలేకపోయినా ఈ వైపరీత్యాల ధాటికి తట్టుకునే విధంగా ప్రజలను సన్నద్ధంచేయడం ఒక్కటే ఇపుడు పాలకుల ముందున్న తక్షణ కర్తవ్యం అని చెప్పకతప్పదు.

మోక్షం అంటే నిష్క్రియలో స్వేచ్ఛ కాదు. క్రియాశీలతలో స్వేచ్ఛ కలిగి ఉండడమే మోక్షం.



స్వామి చిన్మయానంద

మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

## ప్రజావాక్కు



### ప్రజాధనం వృథా!

రాష్ట్ర హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కరణ వ్యాజ్యాలు నాలుగు వేలకు పైగా చేరుకున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అంటే కోర్టు తీర్పు ఇచ్చినా బాధితులకు న్యాయం జరగడంలేదన్నది స్పష్టమవుతున్నది. మరోవైపు బాధ్యులైన అధికారులు విధులు పక్కనబెట్టి కోర్టు విచారణకు వస్తున్నారు. ఈ విధంగా వారి కాలమంతా వృథా అవటంతో ప్రజల సమస్యలకు పరిష్కారం లేకుండా పోతున్నది. ప్రజలు అసలు కోర్టును ఆశ్రయించాల్సినపరిస్థితి ఎందుకువస్తుంది.కోర్టు తీర్పు ఇచ్చినా, తీర్పు అమలు జరగనప్పుడు న్యాయవ్యవస్థ ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది?ఆశ్చర్యకరంగా రాష్ట్రంలో ఏ మేధావి ఈ దుస్థితిపై పెదవి విప్పడం లేదు. ఇది మరో దౌర్భాగ్య పరిస్థితిగా భావించాలి. ఇలాంటి వ్యాజ్యాల్లో కనీసం కోర్టు ఖర్చులను బాధ్యులైన అధికారుల నుంచి రాబట్టాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### స్పష్టత ఆవశ్యకం

పవన్‌కళ్యాణ్ ప్రభుత్వం వ్యతిరేకఓటు చీలనీయమంటున్నారు. అదే సందర్భంలో రోడ్‌మ్యాప్ అన్నారు. ప్రధానిని కలిశారు. ఏమి మాట్లాడుకున్నారో తెలియాలి. మరోవైపు జగన్‌మోహన్ రెడ్డి మా బంధం బలీయమైనదని ప్రధాని సమక్షంలోనే తేల్చిచెప్పారు. ఇప్పుడు బిజెపితో కొనసాగాలా లేక ఇతర ప్రజాస్వామ్య శక్తులతో కలిసి ప్రభుత్వంపై పోరాడాలా అన్నది పవన్ కోర్టులోఉంది. వారు సరైన నిర్ణయం తీసుకుంటే వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది. ఏబలం లేని బిజెపితో కలిసి ముందుకు పోతానంటే అదివారి ఇష్టం.బిజెపి స్వరానికి,జనసేన స్వరానికి తేడా కనపడుతున్నది. నాదెండ్ల మనోహర్ ఒకటి చెప్తుంటే సోమువీర్రాజుఅందుకు భిన్నమైనసంకేతాలు ఇస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడైనారావచ్చు. ఇప్పుడు అన్ని వైపుల నుంచి స్పష్టత వస్తే ఆయా పార్టీలశ్రేణులు వారివారి కార్యక్రమాలతో ముందుకు పోతారు. ఇప్పుడు బంతి జనసేన కోర్టులోనే ఉంది..

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తాప్రాంతం ప్రజల సౌలభ్యం కొరకువిజయవాడ, విశాఖపట్నంలో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి సంవత్సరకాలంగడిచిపోయింది.అయినా ప్రభుత్వంవైపు నుంచి ఎటువంటి స్పందనలేదు.మూడు రాజధానులు,పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను వెంటనే ఏర్పాటు చేయాలి.

-కె.రామ్మోహన్‌రావు, విజయవాడ

### టిపిసిసి పేరు మార్చాలి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంఏర్పడి దాదాపు పదేళ్ల పూర్తవుతున్నా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ 'ప్రదేశ్ కాంగ్రెస్' అన్న పేరుతోనే కొనసాగడం విడ్డూరంగా ఉంది. 2012లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రంమొత్తం తెలంగాణ స్టేట్ (టిఎస్) పేరు మాత్రమే కనిపించాలని అన్నిప్రభుత్వ, ప్రైవేట్ విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ పేరుతోపాటు, రాష్ట్రంలోని అన్ని వాహనాలు నెంబర్లుకూడా తక్షణం టిఎస్ కోడ్‌లోకి మారిపోయాయి. రాజకీయపార్టీలు, స్వచ్ఛందసంస్థలు కూడా తెలంగాణ స్టేట్ పేరుతోనే కొత్త నామకరణం చేసుకున్నాయి. అయినప్పటికీ జాతీయ కాంగ్రెస్ పార్టీ మాత్రం తెలంగాణ కాంగ్రెస్ విభాగానికి తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ కమిటీ అని కాకుండా తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ పేరుతోనే రాష్ట్ర పార్టీని కొనసాగించడంసరికాదు. ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్‌సీనియర్ నేతలు ఆలోచించి టిపిసీసీ పేరుని టిఎస్‌సిసి పేరుగా మార్చాలి.

- పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### ప్రజలు బుద్ధిచెప్పారు

మునుగోడులో గెలుపుకోసం బిజెపి తీవ్రంగా ప్రయత్నించింది. కేంద్ర మంత్రులు రాష్ట్ర నాయకులు నెలరోజుల నుంచి మునుగోడులో తిష్టవేసుకూర్చున్నారు. లెక్కలేనన్ని బహిరంగ సభల్లో పాల్గొని ప్రసంగించారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేసారు. ఇంతేకాక విచ్చలవిడిగా డబ్బులు, మద్యం, మాంసం పంపిణీ చేశారు. ఇన్నీచేసినా ఉప ఎన్నికల్లో బిజెపి గెలవలేకపోయింది. ఆ పార్టీ అభ్యర్థి రెండో స్థానం మాత్రం దక్కించుకోగలిగారు. రాజగోపాల్‌రెడ్డి మునుగోడులో గల పేరు ప్రతిష్టలు అక్కడి ప్రజలకు ఆయనపై గల ప్రేమాభిమానాలే అందుకు కారణం. ఉప ఎన్నికను బిజెపి అనవసరంగా తెచ్చిపెట్టింది. అందుకు తగ్గ మూల్యం చెల్లించుకుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మధ్యాహ్నభోజన నాణ్యత పెరగాలి

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమల్లో పలుఅవకతవకలు జరుగుతున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయింది. భోజనం నాసిరకంగా ఉండటంతో చాలా మంది విద్యార్థులు ఇంటినుంచిభోజనం తీసుకువస్తున్నట్లు గుర్తించారు. సమస్యకు మరోకోణం ధరలు పెరిగినా ప్రభుత్వం నిర్వాహకులకు ఆ మేరకు పెంచకపోవడం, సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం ప్రధాన కారణాలు. వాస్తవ పరిస్థితి ఇలాఉంటే ప్రభుత్వంజగనన్న గోరుముద్దలు,విద్యారంగంలో విప్లవాత్మక మార్పులంటూ కోట్ల రూపాయలతో ప్రకటనలు ఇవ్వడం సిగ్గుచేటు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఫలితాలు అన్ని పార్టీలకు మును(పటి)గోడే

**మునుగోడులో ఉప ఎన్నికలకు ముందు టిఆర్‌ఎస్ ఒక్కమారే గెలిస్తే,వామపక్షాలకు ఐదుసార్లు గెలిచిన చరిత్ర ఉంది. ఈవిజయాలను పరిగణనలోకి తీసుకొని ఇక్కడ వామపక్షాలే పోటీకి సిద్ధమై, కెసిఆర్ మద్దతు కోరుంటే మునుగోడు ఉపఎన్నిక చరిత్ర మరోలా ఉండేది. బిజెపి బలపకుండా ఉండడానికి టిఆర్‌ఎస్‌కు మద్దతిచ్చినట్లు వారు సమర్థించుకుంటారు. అయితే ఇంతకాలం కెసిఆర్ ప్రభుత్వంపై వారు చేసిన విమర్శలన్నీ ఒప్పుఅవుతాయా? టిఆర్‌ఎస్‌తో ఉంటూనే ప్రజాసమస్యలపై నిలదీస్తామంటారు. టిఆర్‌ఎస్‌తో జతకట్టినప్పటి నుండి వారు రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలపై కంటే కేంద్రప్రభుత్వ వైఫల్యాలనే ఎత్తిచూపిస్తున్నారనేది బహిరంగ రహస్యం.వచ్చే సాధారణ ఎన్నికల్లో కూడా టిఆర్‌ఎస్ వామపక్షాల మధ్య అవగాహన ఉంటుందనే వార్తలొస్తున్నాయి. అప్పుడు మళ్లీ ఈ వామపక్షాలు కొన్ని స్థానాలకే పరిమితమవడం ఖాయం.**

ఐ.వి. మురళీకృష్ణ శర్మ

దేశంలోనే అత్యంత ఖరీదైన మునుగోడు ఉప ఎన్నికల హడావుడి ముగియడంతో ఇప్పుడురాష్ట్రంలో భవిష్యత్ రాజకీయాలపై చర్చలు మొదలయ్యాయి. మునుగోడు ఎన్నికల ఫలితాల ప్రభావంతో రాబోయేకాలంలో రాష్ట్ర రాజకీయాలు ఎలా ఉండబోతున్నాయనే ఆసక్తికరమైన చర్చప్రారంభమైంది. టిఆర్‌ఎస్, కాంగ్రెస్, వామపక్షాలకు మునుగోడు బలమైన నియోజకవర్గం. 2018 సాధారణ ఎన్నికల్లో 12వేల ఓట్లు మాత్రమే సాధించి బిజెపి బలం నామమాత్రమే అయినా ఆ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వ్యక్తిగతంగా పట్టుఉంది. 2014లో 38వేల ఓట్లమెజార్టీ సాధించిన కూసుకుంట ప్రభాకర్‌రెడ్డి ఇప్పుడు కెసిఆర్ మొదలుకొని మంత్రులు, పార్టీ రాష్ట్రయంత్రాంగం అంతా అస్త్రశస్త్రాలతో అదరగొట్టినా పదివేల మెజార్టీతో గట్టెక్కారు.బిజెపి రాష్ట్ర రాజకీయాల్లో బలోపేతం కావడానికి మునుగోడును ఒక ప్రయోగశాలగా చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రాజగోపాల్‌రెడ్డి ఓటమి చెందినా మరోవైపు రాష్ట్రంలో టిఆర్‌ఎస్‌కు మేమే ప్రత్యామ్నాయంగా ఆవిర్భవిస్తున్నాం అనే సందేశాన్ని మాత్రం బిజెపిఇవ్వగలిగింది. మునుగోడులో ఎంతో ఘనచరిత్ర ఉన్న కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోవడం ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ. టిఆర్‌ఎస్ మునుగోడు ఉప ఎన్నికలను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ఓటర్లను ఆకట్టుకునేందుకు వరాలు గుప్పించింది. మద్యం, డబ్బు పంపిణీ విచ్చలవిడిగా పంచిందనే ఆరోపణలు ఈ పార్టీపై వచ్చాయి. మద్యానికి సంబంధించి స్వయానా మంత్రి మల్లారెడ్డి ఉన్న వీడియోలు సంచలనంగా మారాయి. టిఆర్‌ఎస్ అధికారాన్ని కూడా అనుకూలంగా మల్చుకుందనే వార్తలు రోజూ చూశాం. చివరికి ఎన్నికలరోజు కూడా ఓటు వేయని గ్రామస్తులకు అభివృద్ధి పనులకు సంబంధించి స్వయానా కెటిఆర్ ఫోనులో హామీ ఇచ్చిన ఘటనలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విధంగా అర్థ, అంగ బలాన్ని టిఆర్‌ఎస్ పార్టీ దుర్వినియోగం చేసిందని ఆరోపణలు వచ్చాయి. వామపక్షాలకు సుమారుపాతిక వేల వరకు ఓటు బ్యాంకుండడంతో కెసిఆర్ ముందుచూపుతో వారితో జతకట్టారు. ఈ పరిణామాల మధ్య టిఆర్‌ఎస్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందనే అంచనాలు ఏర్పడ్డా ఎన్నికల ఫలితాలు మాత్రం టిఆర్‌ఎస్ ఊహించిన స్థాయిలో లేవనే చెప్పవచ్చు. గ్రామీణస్థాయిలో కూడా టిఆర్‌ఎస్‌కు బిజెపి సవాలు విసిరింది. ఈ ఫలితం ప్రభావం ఆ పార్టీపై వచ్చే సాధారణ ఎన్నికల్లో తప్పకుండా ఉంటుంది. రెండుసార్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్‌ఎస్‌పై ప్రభుత్వ వ్యతిరేకత ప్రారంభమైందనడానికి ఈ ఫలితాలు నిదర్శనం. ఒక ఎన్నికపై ఇంత దృష్టిపెట్టిన ఆ పార్టీ వచ్చే సాధారణ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాలపై ఈ విధంగా కేంద్రీకరించడం సాధ్యం కాదు. 2018 ఎన్నికల తర్వాత ఇతర పార్టీల నుండి ఎమ్మెల్యేలు టిఆర్‌ఎస్‌లో చేరడంతో ఆయా నియోజకవర్గాల్లో అప్పుడు ఓడిపోయిన టిఆర్‌ఎస్ అభ్యర్థుల అసంతృప్తి నెలకొంది. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుంటే మునుగోడులో గెలిచినా టిఆర్‌ఎస్‌కు అంతర్గతంగా హెచ్చరిక సూచనలే కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో బిజెపిది బలం కాదని ప్రచారం చేయడానికి మాత్రం అనుకూల పరిస్థితులు కెసిఆర్ బృందానికి ఏర్పడ్డాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక సీటు మాత్రమే గెలిచి ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న బిజెపికి 2019లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా వీచిన మోడీ అనుకూల పవనాలతో నాలుగు లోక్‌సభ స్థానాలను గెలిచింది.దుబ్బాక, హుజూరాబాద్ ఉపఎన్నికలు, గ్రేటర్ ఎన్నికల ఫలితాలు కలిసి వచ్చాయి. ఈ విజయాలతో దూకుడు ప్రదర్శించిన బిజెపి మరింత ఎదగాలనే భావనతో మునుగోడు ఎన్నికను ఏరికోరి తెచ్చుకుంది. నియోజకవర్గం అభివృద్ధికోసమే తాను రాజీనామా చేసినట్టు రాజగోపాల్‌రెడ్డి చెప్పినా కాంట్రాక్టులకోసమే ఆయన పార్టీమారారనే విషయాన్ని టిఆర్‌ఎస్,కాంగ్రెస్ పార్టీలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఇవి అనవసర ఎన్నికలనే అభిప్రాయం ప్రజల్లో తీసుకురాగలిగాయి. గంపగుత్తుగా కాంగ్రెస్ నేతలు,ద్వితీయశ్రేణి నాయకులు పార్టీ మారుతారని బిజెపి భావించినా రాజగోపాల్‌రెడ్డి అనుచరులు, అభిమానులు తప్పపూర్తిస్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు రాలేదు. టిఆర్‌ఎస్‌తో పోటీపడుతూ బిజెపి కూడా మద్యం, డబ్బు పంపిణీ చేసిందనే ఆరోపణలు వచ్చాయి.



మునుగోడు ఎన్నికల్లో విజయం సాధిస్తేరాష్ట్రవ్యాప్తంగా టిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలలోని అసంతృప్తి నేతలతోపాటు వివిధ సామాజిక వర్గనేతలు పార్టీలో చేరుతారని ఆ పార్టీ ప్రణాళికలు రూపొందించింది. కానీ తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్టు మునుగోడులో బిజెపి ఓటమి రాష్ట్రంలో ఆపార్టీ విస్తరణకు కాళ్లకు బంధాలేసినట్టు అయింది. బిజెపి ఓటమితో ఆపార్టీలోకి చేరుదామనుకునే నేతలు ఆలోచించుకోవాల్సిన పరిస్థితులుఏర్పడ్డాయి. బిజెపిలో చేరాలనుకునేవారు వేచిచూసే ధోరణిలో ఉన్నారు. అదీగాక ఆపరేషన్ ఫాంహౌస్ ఘటనతో కూడా జంకుతున్నారు.మునుగోడు ఎన్నికల్లో అన్ని విధాలా నష్టపోయింది నిస్సందేహంగా కాంగ్రెస్ పార్టీయే. గతంలో నియోజకవర్గంలో ఆరుసార్లు విజయంసాధించి కాంగ్రెస్ ఇప్పుడు డిపాజిట్ కోల్పోవడం స్వయంకృతాపరాధమే. రేవంత్‌రెడ్డి పార్టీ రాష్ట్ర పగ్గాలు చేపట్టి నుండి పార్టీలో మొదలైన వర్గపోరు మునుగోడు ఎన్నికతో పరాకాష్ఠకు చేరింది. అభ్యర్థి ఎంపిక నుండి ప్రచారం వరకూ అన్ని అంశాలలో అసంతృప్తులు బట్టబయలయ్యాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్టీకి కీలక నేతలున్నా మునుగోడులో ఘోర పరాజయం పార్టీకి కోలుకోలేని దెబ్బ. 2014లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన స్రవంతికి 27వేల ఓట్లురాగా ఇప్పుడు 23వేల ఓట్లే రావడం ఇక్కడ గమనార్హం. రేవంత్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం చేసినా లాభం లేకుండాపోయింది. ఎన్నికలకు ముందే తనను,పార్టీని అణగదొక్కడానికి టిఆర్‌ఎస్, బిజెపి పార్టీలతో కొందరు కాంగ్రెస్ నేతలు చేతులు కలిపారని రేవంత్ కన్నీరు పెట్టారు. ఈ ఎపిసోడ్‌తో ఆయనకు ఎంత సానుభూతి వచ్చిందో అటుంచితే ఎన్నికకు ముందే ఆయన చెతులెత్తేశారనే సంకేతాలు వెళ్లడంతో పార్టీ అభిమానులు, తటస్థంగా ఉన్న ఓటర్లు, ప్రభుత్వ వ్యతిరేకుల ఓట్లు బిజెపికి బదిలీ అయి కాంగ్రెస్ ధరావత్తు కోల్పోవడానికి కూడా కారణమయ్యాయి. కాంగ్రెస్ నేతల అంతర్గత రాజకీయాలకు పార్టీఅగ్రనేత రాహుల్‌గాంధీ జోడోయాత్ర కూడా తోడయింది. ఎన్నికల ప్రచారంపై ఆసక్తి లేనివారు మునుగోడు కాకుండా జోడోయాత్ర సాకుతో పలాయనం చిత్తగించారు. దేశవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ రాష్ట్రంలో ఉన్నప్పుడే ఈ ఎన్నికల్లో ఆ పార్టీ డిపాజిట్ కోల్పోయిన ఫలితం రావడం యాదృచ్ఛికమే అయినా ఆయనకు ఇబ్బందికరమైన అంశమే. టిఆర్‌ఎస్‌లోని అసంతృప్తి నేతలకు రాష్ట్రంలో సంస్థాగతంగా బలంగాఉన్న కాంగ్రెస్ ఒక ఆశాజనకంగా ఉండేది.అయితే ఉపఎన్నికల్లో ఆ పార్టీవరుసగా పరాజయాలు పాలుకావడంతో కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయంగా భావిస్తున్న వారు మరోదారి చూసుకునే అవకాశాలున్నాయి. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ బలహీనపడుతున్న ప్రస్తుత దశలో బిజెపి వెంటఉంటే లాభదాయకమని తటస్థ నేతలు భావిస్తారు.మతతత్వ పార్టీ అయిన బిజెపిని అడ్డుకుంటామనే వామపక్షాలు ఎంఐఎంకు మిత్రపక్షంగా ఉన్నటిఆర్‌ఎస్‌కు మద్దతు ఇవ్వడం అవకాశవాదమే.మునుగోడులో ఉప ఎన్నికలకు ముందు టిఆర్‌ఎస్ ఒక్కమారే గెలిస్తే,వామపక్షాలకు ఐదుసార్లు గెలిచిన చరిత్ర ఉంది. ఈవిజయాలను పరిగణనలోకి తీసుకొని ఇక్కడ వామపక్షాలే పోటీకి సిద్ధమై, కెసిఆర్ మద్దతు కోరుంటే మునుగోడు ఉపఎన్నిక చరిత్ర మరోలా ఉండేది. బిజెపి బలపకుండా ఉండడానికి టిఆర్‌ఎస్‌కు మద్దతిచ్చినట్లు వారు సమర్థించుకుంటారు. అయితే ఇంతకాలం కెసిఆర్ ప్రభుత్వంపై వారు చేసిన విమర్శలన్నీ ఒప్పుఅవుతాయా? టిఆర్‌ఎస్‌తో ఉంటూనే ప్రజాసమస్యలపై నిలదీస్తామంటారు. టిఆర్‌ఎస్‌తో జతకట్టినప్పటి నుండి వారురాష్ట్రప్రభుత్వ వైఫల్యాలపై కంటే కేంద్రప్రభుత్వ వైఫల్యాలనే ఎత్తిచూపిస్తున్నారనేది బహిరంగ రహస్యం.వచ్చే సాధారణ ఎన్నికల్లో కూడా టిఆర్‌ఎస్ వామపక్షాల మధ్య అవగాహన ఉంటుందనే వార్తలొస్తున్నాయి. అప్పుడు మళ్లీ ఈ వామపక్షాలు కొన్ని స్థానాలకే పరిమితమవడం ఖాయం. ●

# పోషకాహారలోపం మహిళలకు శాపం

ఐ.పి.రావు

పురాతన కాలంగా మనదేశం పితృస్వామిక కుటుంబ వ్యవస్థ. దీనిలో భాగంగానే దాదాపు ప్రతీఇంట్లో పురుషులు, ఇంట్లో పెద్దలు భోజనాలు అయ్యాక మాత్రమే, మహిళలు ఆఖరున భోజనం చేయడం అలవాటుగా వస్తున్నది. కుటుంబ పనిభారం అధికంగా ఉండుట జరుగుతుంది. దీంతో మిగిలిన ఆహారం భుజించడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభించకపోవడంతో తరచూ అనారోగ్యాలకు గురవుతున్నారు. ముఖ్యంగా మైక్రో న్యూట్రీషన్లు అనగా ఐరన్, జింక్, ఫోలిక్ వంటివి లభించక బలహీనత ఏర్పడుతుంది.దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారు అని ఇటీవల జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేతెలిపింది. ఇక కోవిడ్ కారణంగా చాలామంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోవడం వల్ల చాలా కుటుంబాల్లో మూడు పుటలా తిండిలేని స్థితిలో ఉండటంతో, మహిళలు ఆరోగ్యపరిస్థితి క్షీణిస్తుంది అని వైద్యనిపుణులు చెబుతున్నారు. సంపాదన లేమి కారణంగా మహిళలకు స్వయం సమృద్ధి లేకపోవడంవల్ల సరైన ఆహారం అందుటలేదు. చాలా కుటుంబాల్లో వేతన జీవులు మగవారే. దీంతో మహిళలు తమకు కావలసిన ఆహారం,ఆరోగ్య అవసరతలు తీర్చుకోవడానికి మగవారిపై తరచూ ఆధారపడి ఉండుట వలన వీరి జీవితాలు అసంపూర్ణంగా ఉండుట గమనార్హం. ఒకవేళ ఏ రకమైన ఉపాధి కార్యక్రమాల్లో పాల్గొన్నా, నేటికీ పురుషులతో సమానంగా మహిళల వేతనాలు సౌకర్యాలు పొందుట లేదు. అసంఘటిత రంగంలో, వ్యవసాయరంగంలో ఈ వివక్షత ఎక్కువగాకొనసాగుతోంది. నిరక్షరాస్యత, బాల్యవివాహాలు, కుటుంబ కట్టుబాట్లు, సామాజిక అంశాలు మహిళల విషయంలో పెద్దపాత్ర పోషించుటచే నేటికీ ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మహిళలు, బాలికలు వెనుకంజలో ఉంటున్నారు.పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి విషయాల్లో సమాన హక్కులున్నా, సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నా నేటికీ అవి అన్నియు నీటిమీదరాతలే అన్నట్లు ఉన్నది. మహిళలు, బాలికలు పట్ల వివక్షత కుటుంబస్థాయి నుంచి కొనసాగుతున్న వైనం.



పురుషాధిక్య సమాజంలో మహిళలకు రక్షణ, విద్య,వైద్యం, స్వయం సమృద్ధి, స్వావలంబన సాధించాలంటే పురుషుల ఆలోచనాధోరణి మారాలి. మహిళలు విద్య అభ్యసించాలి. ప్రభుత్వాలు కోర్టులు కలిగించిన సౌకర్యాలు, ఉత్తర్వులు మహిళలు సాధ్యమైనంత త్వరగా అవగాహన చేసుకోవాలి. వారి జీవితాలు వెలుగుమయం చేసుకోవాలి. ప్రభుత్వాలు, పోలీసు, న్యాయవ్యవస్థ మహిళలు బాలికలకు రక్షణ భద్రత కల్పించాలి. ఇప్పటికే ఆరోగ్యం చికిత్సలు,అమ్మఒడి,బాలింతలకు పోషకాహారం, విద్యాసౌకర్యాలు,మధ్యాహ్నభోజన పథకం ద్వారా చిక్కీలు, గుడ్లు అందించడం శుభపరిణామం.అలాగే శానిటరీ నేపకిన్స్ వంటివి అందించుట జరుగుతుంది.ఎంత తిన్నాం అని కాకుండా ఏమితిన్నాం అనే భావన అందరిలోరావాలి. శరీరానికి అవసరమైన పోషకాలు ప్రాధాన్యంగా ఆహారం తీసుకోవాలి. అయితే ప్రస్తుతం ఉన్న అధికధరలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటివి కుంగదీస్తున్నాయి. పేదరికం రోజురోజుకు పడగ విప్పి నాట్యం చేస్తున్నది. వారానికి ఒక రోజు కూడా పని దొరకని పరిస్థితుల్లో అనేక కుటుంబాలు కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం ద్వారా మరెన్నో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి. భవిష్యత్తులో భారత్ జనరేషన్ తరం బలంగా ఉండాలంటే మహిళల ఆరోగ్యం, శక్తిమీదనే ఆధారపడి ఉంటుంది అనే విషయాన్ని మరువరాదు. లేనియెడల భవిష్యత్తు తరం బలహీనంగా మారుట తథ్యం. అనారోగ్యంతో బాధపడుతూ రోగాలతో, నిసత్తువతో నీళ్లేనమిలే పరిస్థితి ఏర్పడుతుంది. దీనినిఅధిగమించడానికి ముఖ్యంగా మహిళలు,బాలికలుఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు ముఖ్యంగా ప్రభుత్వాలు సరైన చర్యలు చేపట్టాలి. విద్యవైద్యం మహిళాసంక్షేమ పథకాల పట్ల ఎక్కువ నిధులు మంజూరు చేయాలి. పురుషులు, మహిళలు సమానమే అనేభావన ఇంటి నుంచి ప్రారంభంకావాలి. ముఖ్యంగా గృహహింస విడనాడాలి.మహిళలు లేకపోతే పురుషులు మనుగడేలేదని గ్రహించాలి.సాటిమానవుల వలే మహిళలను చూసేవిధానం అందరిలోరావాలి.మహిళలను దేవతలువలే చూసే ఈ దేశంలో, మహిళలపట్లమగవారిలో ఉన్నవివక్షత ఇకనైనా తొలగిపోవాలి.●

# పరస్పర హనన విధానాలతో మానవాళికి ముప్పు

బి.లలితానంద ప్రసాద్

ప్రపంచ ఆర్థికం మరోమారు సంక్షోభం ఎదుర్కొంటుంది. ఈసారి ప్రచ్ఛన్న యుద్ధ అనంతరం ప్రపంచమంతా పరస్పర సహకార లోపం వలన ఇప్పటి వైఫల్యం మరింత క్లిష్ట పరిస్థితిగా మారింది. గతంలోలాగా సహకారానికి బదులు సంపన్న శక్తివంత దేశాలు ఇప్పుడు ఒకరినొకరు కుదించుకునే ప్రయత్నాలూ ఎంతకు ముగియని ఆర్థిక సంక్షోభాలకు కారణం అవ్వడం ఎంతైనా దురదృష్టకరం.ఇది మానవాళికి ఎంతో ముప్పు. ఎంతగానో అభివృద్ధి నిరోధకం. బహురూపాల ఈ రిణామాలు ప్రపంచ మానవాళి అందరికీ ప్రమాదకరం, ఆందోళనకరం.ఈ అవాంఛిత పరిణామాల్ని పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్స్ ప్రెసిడెంట్ అయిన ఆడమ్ పోసిన 'ఆర్థిక అంశాలను ఒక స్థాయిలో ఇంతగా ఆయుధీకరించడం గత దశాబ్దాల్లో బహుశా ఎన్నడూ చూడలేదు' అన్నారు. "మనకు జీ-20 ఆర్థిక వ్యవస్థలు మరో జి-20 ఆర్థికవ్యవస్థలకు హాని కలిగించేవిగా ఉన్నాయి.ఇది ఒక విభిన్న ప్రపంచం' అని విపులీకరించారు. ఇటీవల ముగిసిన జీ-20 దేశాలసమావేశం వీటికి ఎలాంటి పరిష్కారాలు చూపించనున్నదో మన దేశ నేతృత్వంలో అని ఆసక్తితో వేచి చూస్తుంది ప్రపంచమంతా.యూరోప్ ఇప్పటికే ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతోంది. అందుకు పెరిగిన ధరలతో పాటు రష్యా నుంచి తగ్గిపోయిన సహజ వాయువు సరఫరా రష్యా ఇంధన సప్లై పై యూరోపు నిషేధాల కారణమని ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు కీలక వడ్డీరేట్లను 1.75 శాతం పెంచింది గతంలోని 0.75 శాతం నుండి. దీనికి ద్రవ్యోల్బణం నివారణ కారణంగా చెబుతున్నారు.ఇప్పుడు యూకేలో గత 41సంవత్సరాలలో ఎన్నడూ లేనంత అధిక ద్రవ్యోల్బణం ఉంది. ఈ వడ్డీల ప్రభావం ఉత్పత్తి వ్యయంపై మరింతగా చూపక మానదు. అమెరికా వాణిజ్య విభాగం గత నెల మొదటివారంలో ప్రకటించిన ప్రకారం ద్రవ్యోల్బణంతో సవరించిన జి.డి.పి.2.6 శాతం ఈ సంవత్సరం సెప్టెంబరులో ముగిసిన మూడోక్వార్టర్లో పెరిగినట్లు పేర్కొన్నారు. ఇది గత రెండు క్వార్టర్లో లేక తొలి అర్ధ సంవత్సరంలో తగ్గిన జిడిపితో పోల్చినప్పుడు మెరుగుదల. కానీ అక్కడ వినియోగ వ్యయం కొనుగోలు శక్తితగ్గడంతో మందగించింది. ట్విట్టర్, అమెజాన్, మెటా లాంటి అనేక పెద్దసంస్థలు సైతం పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించే ప్రయత్నాలు ముమ్మరం చేయడంతో ఇవి అనేక దుష్పరిణామాలకు దారితీస్తున్నాయి. వేతనాలు లేక పెరగక అక్కడ హౌసింగ్ కుదించుకుపోయింది. ఈ పరిణామాలు అక్కడ మరోసారి ఆర్థిక బలహీనతలు చూపిస్తున్నట్లు ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఫెడరల్ రిజర్వ్ పెంచిన వడ్డీరేట్లు గృహ నిర్మాణంపై ప్రతికూలంగా ప్రభావితం గావిస్తుంది. అదే విధంగా చమురు ధరలు వేసవి అనంతరం తిరిగి పెరగడం ప్రారంభించాయి.ఈ సమస్యల్లో అంతర్లీనంగా సౌదీఅరేబియా ప్రమేయంఉంది.అమెరికా ఎంత మొరపెట్టుకున్నా వినకుండా మొహం చాటు చేసింది. వారి కోరిక మన్నించలేదు. పైగా వ్యతిరేకంగా వ్యవహరించింది. వారి చమురు ఉత్పత్తి పెంచకపోగా తగ్గించింది.పర్యవసానంగా అమెరికా తన ఆయిల్ ఉత్పత్తి పెంచుకోకతప్పలేదు. అది ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోసింది. ఇప్పుడు అక్కడ ద్రవ్యోల్బణం గత నలభై సంవత్సరాలలో ఎన్నడూ లేనంతా ఉంది. ఈ పరిణామాలతో ఉభయ దేశాలు తమ దీర్ఘకాల వ్యూహాత్మక పొత్తుపై పునరాలోచన దిశగా పయనించడం తాజా పరిణామం. ఒకప్పటి అంతర్జాతీయ పరస్పర సహకార వికాసం అంతా కనుమరుగై పరస్పరం పరిహరించే కపట, స్వార్థ వ్యూహాలు తెర పైకి వచ్చి ద్వంద్వ ప్రమాణాల గజ్జె కట్టి నాట్యం చేస్తున్నాయి. పరస్పర హననం గావించుకునే ఈ ప్రయత్నాల్లో మానవాళి అంతాఅనుదినం అనంత విపత్కర పరిస్థితులను ఎదుర్కోక తప్పడంలేదు. వీటికి కారకులెవరయినా ఫలితం మాత్రం ప్రతిఒక్కరు నిత్యం ఏదో రూపంలో అనుభవిస్తూనే ఉన్నారు. వీటి కారణంగా ప్రతిచోట ఉత్పత్తి, లాభాలు తరిగిపోవడం, నిరుద్యోగం పెరగడం సర్వసాధారణమైంది. ఏక కాలంలో అనేక దేశాలలో ఈ పరిణామాలు వేతనాలతో పాటు స్టాక్ మార్కెట్ల పైన, పరోక్షంగా జన జీవనంపైనా పడటం గమనార్హం. ప్రపంచ ఆర్థిక ఉద్రిక్తతలకు మరో మూల కారణం 'ఫెడరల్ రిజర్వ్'. అది తన వాణిజ్య భాగస్వాముల్ని తక్కువ చేయకున్నా ప్రపంచ వ్యాప్తంగా వాటి వృద్ధికి దోహదపడింది తక్కువ.వడ్డీరేట్లు పెంచడం ద్వారా వినియోగ డిమాండ్ తగ్గడానికి కారణమైంది. దీంతో మూడోక్వార్టర్లో దిగుమతులు గణనీయంగా తగ్గాయి. అమెరికాతో పాటు ఈ ఫెడ్ రిజర్వ్‌వడ్డీరేట్లు పెంపు విశ్వవ్యాపిత పరిణామాలకు కారణమైంది. ఇతర దేశాల్లోని ఇంత కాలంగా ఉన్న ద్రవ్య పెట్టుబడులు ఇక ఆ దేశాలను వదిలి బాండ్లు, డిపాజిట్ల రూపంలో అమెరికాకి ప్రవహిస్తాయి. దీని పర్యవసానంగా ఆయా దేశాల కరెన్సీ మారకం విలువ తగ్గి డాలర్ విలువ పెరుగుతుంది. పర్యవసానంగా ఆయా దేశాలవారు ఇంతవరకూ చెల్లించే వాటికి అదనంగా ఇంధన, ఆహార, ఇతరఅవసరాలకి చెల్లించాల్సివస్తోంది. అందునా ఆ ధరలు డాలర్లపై ఆధారపడి ఉన్నప్పుడు మరింతగా. దీనితో కొన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులు తమ మారకపు విలువ పతనం నిలుపుకునే ప్రయత్నంలో భాగంగా వారివడ్డీరేట్లనుపెంచుతున్నారు. అది అంతిమంగా వారివారి ఆర్థిక వ్యవస్థల పైన వివిధ రూపాలలో ప్రభావితమవుతుంది.ఏ రూపంలో, ఏ స్థాయిలో, ఎక్కడైనా, ఏ అంశానికి సంబంధించిన పరస్పర హనన ప్రయత్నాలూ ఉభయులకు ఉపయోగించవు. పైపెచ్చు వారితో పాటు మిగతా ప్రపంచానికి దీర్ఘకాల తీవ్రహాని కలుగజేస్తాయి. ఈ సదవగాహన, విజ్ఞత, వివేకాలు విధాన నిర్దేశకులకి తప్పనిసరిగా ఉండితీరాలి. అప్పుడే వారు తమ ప్రజలకు నిజాయితీగా, సమర్థవంతంగా తగిన మేలు చేయగలరు. ఇక సరఫరా గొలుసులకు చెందిన ప్రతిబంధకాలు అనేకం. ఇప్పుడు సడలి మెరుగుదల కనిపిస్తుంది. ఈ కారణంగా విశ్వవ్యాప్త వాణిజ్యంలో ధరల పెరుగుదల ఒత్తిళ్లను తగ్గించే అవకాశం ఉంది. ●

05ATP27_05ATP27.qxd 22-11-2022 PM 10:24 Page 1



# ప్రజా సమస్యలపై చర్చించడమే సమావేశం ఉద్దేశ్యం

## పలు సమస్యలపై వాడి వేడి చర్చ



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

అమరావురం, నవంబర్ 22 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి కెంకెర ఈరన్న అధ్యక్షతన, ఎంపిడిఓ మునిస్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం నందు తహశీల్దార్ సురేష్‌కుమార్, జెడి ప్రటిసిటి స్వారక్క నరసింహమూర్తి, వైఎస్ ఎంపిపి కృష్ణమూర్తి, మార్కెట్ యార్డు చైర్మన్ జయరామప్ప పాల్గొన్నారు. ఈసమావేశం నందు పలు ప్రజా సమస్యలపై సభ్యులు అధికారులతో వాడి వేడిగా చర్చ జరిపారు. ఎంపిపి ఈరన్న మాట్లాడుతూ ప్రజా సమస్యలపై చర్చించడమే సర్వసభ్య సమావేశం ఉద్దేశ్యమని, మండల స్థాయి ముఖ్య అధికారులు ఆయాశాఖ ప్రగతినివేదికలను తప్పక సమావేశంలో అందజేయాలని సూచించారు. అసంపూర్తి నివేదికతోపాటు సమావేశానికి గైర్హాజరు అయిన అధికారులను సరండర్ చేయడం జరుగుతుందన్నారు. వైద్య శాఖ తరుపున సంబంధిత డాక్టర్లు ప్రసంగిస్తుండగా సరైన సమాచారం లేకుండా రావడం ద్వారా సభ్యులు అసహానం వ్యక్తం చేశారు. ఎంపిపి ఈరన్నతో పాటు ఎంపిటిసి హనుమంతరాయ నారాయణప్పలు మాట్లాడుతూ వైద్యులు సక్రమంగా ఆసుపత్రిలో పని చేయడం లేదని.. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు చికిత్స నిమిత్తం వస్తే డాక్టర్లే లేకుండా పోతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన బాధితులు చాలా ఇబ్బందులు పడ్డారని వైద్యులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. లంపి రోగంతో పశువులు మృత్యు వాత పడుతున్నా పశువైద్యాధికారులు పట్టించుకోలేదని మండి పడ్డారు. వ్యవసాయ అధికారి మంజునాథ్ వ్యవసాయంపై మెలుకువలను వివరించారు. రైతు భరోసా కోసం ఈనెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పీఎం కిసాన్ కోసం ఈకేవైసి చేయించుకోవాలన్నారు. హౌసింగ్ ఏఈ. గణేష్ మాట్లాడుతూ గృహ నిర్మాణం డిసెంబర్‌లో ప్రభుత్వ ప్రారంభిస్తుందన్నారు. ఏంఈఓ సత్యనారాయణ విద్యాశాఖ నివేదికను వివరించారు. ఎంపిటిసి నారాయణ మాట్లాడుతూ మండలంలో ప్రైవేటు పాఠశాలకు ప్రభుత్వ అనుమతి ఏప తరగతుల వరకు ఉన్నదని ఆడిఐ చట్టం ప్రకారం నిరుపేదలకు ఉచిత విద్యను అందిస్తున్నాయి అంటూ పేర్కొంటూ బసవన్న పల్లిలో ఓ ప్రైవేటు పాఠశాల అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవలని సభ ద్వారా విన్నవించారు. ఎంఈవో సత్యనారాయణ మాట్లాడుతూ విచారణ చేసి అనుమతులు లేకుంటే ఆ పాఠశాలపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇరిగేషన్ ఏఈభార్గవ్ వివరించారు. అధిక వర్షంతో తమ్మిడేపల్లి, హేమావతి, శివరం, వలస గ్రామాల్లోని చెరువు నుంచి నీరు వృథా అవుతున్నాయని అరికట్టాలని ప్రజా ప్రతినిధులు కోరారు. శివరం చెరువు ద్వారా రైతులకు పంట సాగు కోసం నీరు ఇవ్వాలని వైస్ ఎంపిపి కృష్ణమూర్తి, సర్పంచ్ రాధమ్మ, చిత్తయ్య లు కోరారు. పౌర సరఫరాలపై తహశీల్దార్ సురేష్ వివరించారు. ఇంటింటికి రేషన్ ఇవ్వడానికి వాహనాలు రావడం లేదని తగు చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు కోరారు. వివిద ప్రజా సమస్యలపై ఎంపిటిసి ఓంకారస్వామి,కెంచెప్ప, నరసింహమూర్తి, సర్పంచులు తిప్పే స్వామి, నాగవేణి జితేంద్ర తదితరులు కోరారు. పిఆర్ ఇంజనీర్ మాట్లాడుతూ మండల గ్రాంటు కింది మంజూరు అయిన నిధులలో తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలుపగా ఎంపిటిసి హనుమంతరాయ, నారాయణప్పలు గ్రామాల్లో అధిక వర్షం కారణంగా వెళ్లలేని పరిస్థితుల్లో రోడ్లు ఉన్నాయని దీనికి నిధులు కేటాయించాలని కోరగా.. సంబంధిత అధికారుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీదేవి, డాక్టర్లు, మనోహార్ నాయక్, ఏపిఓ హెడ్రీ, ఐసిడిఎస్ సిడిపిఓ నాగమల్లేశ్వరి, గ్రామ కార్యదర్శి ఈరన్న, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని సమస్యలను పరిష్కరించండి

## - మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు



మాట్లాడుతున్న ఎంపిడిఓ లక్ష్మినారాయణ

కనగానపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఎంపిడిఓ లక్ష్మినారాయణ, ఎంపిపి భాగ్యమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పలు సమస్యలపై ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. మండల విద్యాశాఖ అధికారి అరుణమ్మ మాట్లాడుతూ.. మన బడి నాడు నేడు ఫేజ్-2 పనులు మండలంలోని 32 పాఠశాలల్లో జరుగుతున్నాయని ఈ పనులు హెచ్ఎంలు పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని అన్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు శిథిలావస్తకు చేరుకున్నాయని, వాటి స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయాలని, అలాగే ముత్తవకుంట్ల ఎస్సీ కాలనీలో 11కెవి విద్యుత్ తీగలు ఉండటంతో ఎస్సీ కాలనీల వాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే కాలనీకి దూరంగా విద్యుత్ లైన్లు మార్చాలని తెలపగా ట్రాన్స్‌కో ఏఇ మధన్‌మోహన్ మాట్లాడుతూ.. విద్యుత్‌లైన్లను మార్చేందుకు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ క్రాప్ పంట నమదు అయిందో లేదో అని రైతులు అయోమయంలో ఉన్నారని సభ దృష్టికి తీసుకురాగా మండల వ్యవసాయ అధికారి ఆదినారాయణ మాట్లాడుతూ.. ఈ క్రాప్ తీసుకున్న రైతులతో వారి రిజిస్ట్రార్ సెల్‌ఫోన్‌కు ఏ పంట నమోదు చేబడినది, విస్తీర్ణం మొత్తం సమాచారం వస్తుందని, అలాగే నెట్ సెంటర్‌లో కూడా రషీదును పొంద వచ్చని సభ దృష్టికి తీసుకొచ్చారు. హౌసింగ్ ఏఈ చిరంజీవి మాట్లాడుతూ. లబ్దిదారులకు వారి ఇళ్లన ఇర్మాణాలను బట్టి బిల్లులు, సిమెంట్ మంజూరు చేస్తున్నామని, అలాగే మండలకేంద్రంలో సిమెంట్ గోడౌన్ చూపించాలని ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చారు. అలాగే నారసం పల్లి మండల ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వద్ద శిథిలావస్త ఇళ్ల మధ్య పాఠశాల అపరిశుభ్రంగా నెలకొందని వాటిని తొలగించాలని సభ దృష్టికి తీసుకురాగా తహశీల్దారు వెంకట రమణ మాట్లాడుతూ.. వెంటనే శిథిలా వస్తలో ఉన్న వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారుతిప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, వైస్ ఎంపిపి బోగే నరసింహారెడ్డి, పిఆర్‌జెఇ జానకీరామ్, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ జార్జ్, పంచాయితీ కార్దయర్శి మనోహర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసి కృష్ణారెడ్డి, ఏఓ వెంకటా చలపతి, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

# సీమలో ఎయిమ్స్ ఏర్పాటు చేయాలి



వక్తలు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 22 ప్రభాతవార్త : వెనుకబడిన రాయల సీమ ప్రాంతంలో ఎయిమ్స్ వైద్యశాల ఏర్పాటు చేసి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రాయలసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపిపి విశాలాక్షి, గేట్స్ కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, సాయి డిగ్రీ కాళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు మాట్లాడుతూ గుంతకల్లు రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని, కర్నూల్‌లో హైకోర్టు ఏర్పాటు చేయాలని, తీర్మానించారు. అదేవిధంగా 400 టిఎంసిల నికర జలాలు కేటాయించి, హార్టికల్చర్, అగ్రికల్చర్ ఏర్పాటు చేయాలని, మినీసెక్రటేరియట్ ఏర్పాటు చేసి ఏడాదికి ఒక దఫా కర్నూల్‌లో అసెంబ్లీ సమావేశాల్లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తికోట సంరక్షణ సమితి కన్వీనర్ విజయభాస్కర్‌చౌదరి, సిపిఐ కార్యదర్శి రామదాసు, జెవివి ఉపాధ్యక్షులు గురుశంకర్, న్యాయవాది గంగాధర్‌కుమార్, ఖలీల్, శ్రీధర్, కోటేశ్వరరావు, కాశీరావు, తదితరులు పాల్గొన్నారు.

# 'సత్యసాయి'కు ఉరవకొండతో విడదీయరాని బంధం..!

## -బాబా ధ్యానం చేసిన రాతిగుండుకు మందిరం నిర్మించి పూజలు

## -నేడు శ్రీ సత్యసాయి 97వ జయంతోత్సవ ప్రత్యేకం



బాబా ధ్యానం చేసిన రాతిగుండువద్ద బాల సాయిబాబా విగ్రహంను ప్రతిష్టించిన దృశ్యం

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త : ప్రపంచ దేశాలకు ప్రేమ తత్వాలను చాటుతూ, కలియుగ దైవంగా కొలువబడిన భగవాన్ శ్రీ సత్యసాయిబాబాకు ఉరవకొండతో విడదీయరాని బంధం ఉంది. తల్లిదండ్రులు పెట్టిన సత్యనారాయణ రాజు పేరుతో పిలువబడి తన 14వ యేట శ్రీ సత్యసాయిబాబాగా ప్రకటించుకుంది ఉరవకొండలోనే. 1926 నవంబర్ 23న జిల్లాలోని పుట్టపర్తిలో పెదవెంకమరాజు, ఈశ్వరాంబ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించిన సత్యనారాయణరాజు దాదాపు యేదాడిపాటు తన విద్యాభ్యాసం ఉరవకొండలోనే సాగించారు. బుక్కపట్నంలోని ఎలిమెంట్రీ పాఠశాలలో చదువుతున్న సత్యనారాయణరాజు 1943-44 విద్యాసంవత్సరంలో 1-7-1943లో పట్టణంలోని స్థానిక శ్రీకరిబసవ స్వామి బోర్డు ఉన్నత పాఠశాలలో 8వ తరగతిలో అడ్మిషన్ (సంఖ్య:422) పొందారు. పాఠశాలలో పండితుడిగా పనిచేస్తున్న సోదరుడు శేషమరాజు వద్దవుండి ఆయన విద్యాభ్యాసం కొనసాగించారు. ఆసమయంలోనే మౌనంగా వుండటం, తనకు ఇష్టమైనప్పుడు పాఠశాలకు సమీపంలోని అబ్కారి ఇన్‌స్పెక్టర్ బంగళా ఆవరణంలోని పెద్ద రాతి గుండుపై కూర్చునేవారని చెబుతారు. 1940 అక్టోబర్ 20న పాఠశాలకు వెళ్లిన ఆయన తిరిగి వస్తూ ఇంటి వద్దకు రాగానే తన చేతిలోని పుస్తకాల సంచిని ఇంటిలోపలికివిసిరేసి "మాయవీడినది,నేను సత్యనారాయణుడను కాను సత్యసాయి బాబాను నేను నా కర్తవ్యాన్ని నిర్వహించాల్సి వుంది, నన్ను నా భక్తులు పిలుస్తున్నారు, నేను వెళ్తున్నానం టూ" వెళ్లి అబ్కారి ఇన్‌స్పెక్టర్ బంగళా ఆవరణలోని రాతిగుండుపై కూర్చుండిపోయారు. 14 సంవత్సరాల బాలుడు ఈవిధంగా మాట్లాడటం చూసి శేషమరాజు భార్య ఆశ్చర్యం చెంది వారించేందుకు యత్నించారు. అయితే ఆయన ఎంతవారించినా వినకుండా వెళ్లి రాతిగుండుపై ధ్యానంలో మునిగిపోయారు. భవబంధాలు వీడి తన భక్తుల కోసం నిర్వహించాల్సిన కర్తవ్యం కోసం వెళ్తున్నానని వెళ్లిన ఆయన విషయం ఉరవకొండ ప్రజలకు తెలిసి భక్తులు మెల్లమెల్లగా ఆయన కూర్చున్న స్థానం వద్దకు చేరుకోసాగారు. మానవజాతిని అసత్యంవైపు నుండి సత్యంవైపుకు, చీకటి నుండి వెలుగువైపుకు నడిపించే గురుచరణములను పూజించి దుర్భరమైన సంసార సాగరాన్ని దాటడానికి ప్రయత్నించడని ప్రభోదిస్తూ తొలిసారిగా "మానస భజరే గురు చరణం" అన్న భజన గీతాన్ని భక్తులతో ఆలపింప చేశారని చెబుతారు.

# నకిలీల అడ్డుకు ఐడి కార్డుల పంపిణీ

## - శ్రమే వేతనంగా పనిచేసేవారు పాత్రికేయులు సిఐ, ఆర్డిఓ తిప్పేనాయక్

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త : నకిలీ, విలేకర్లను అడ్డుకునేందుకు ధర్మవరం ప్రెస్ క్లబ్ కమిటీ సాంకేతిక పనితనంతో పంపిణీ చేస్తున్న ఐడి కార్డులు కొన్ని అసాంఘీక శక్తులను ఏరి వేసేందుకు అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని, సిఐ, సుబ్రహ్మణ్యం, ఆర్డిఓ తిప్పేనాయక్ అన్నారు. మంగళవారం ధర్మవరంప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్డిఓ తిప్పేనాయక్, వన్‌టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం, ధర్మవరం తహశీల్దారు నీలకంఠారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో పాత్రికేయ వృత్తి కత్తి మీద సాము లాంటిదని ఆయన అభివర్ణించారు. రాతలతో దారి తప్పిన వ్యవస్థలను గాడిలో పెట్టేది పాత్రికేయ వృత్తి అని కొనియాడారు. అన్ని వ్యవస్థలలోనూ శ్రమే వేతనంగా పనిచేస్తున్నారని, పాత్రికేయ వృత్తిలో చాలా మంది పాత్రికేయులు శ్రమకు తగ్గ వేతనం లేదని, శ్రమ బాధ్యతగా వేతనంగా పనిచేస్తారని కితాబు ఇచ్చారు. ఈ వృత్తిలో కొంత మంది అసాంఘీక శక్తులు చొచ్చుకుని ప్రభుత్వ వ్యవస్థలలో అవాంతరాలు సృష్టిస్తున్నారని తెలియజేశారు. తమ పరిధిలను చూసుకోకుండా ప్రమాదం జరిగిన చోటుకు అందరికంటే ముందుగా వార్తలను ప్రజలకు చేరవేసేందుకు ముందుగా ఉంటారన్నారు. ఈ దేశంలోని ప్రతి శాఖ, వ్యవస్థలోనూ, ప్రతి ఒక్కరిని, ప్రశ్నించే హక్కు ఒక్క పాత్రికేయులకు మాత్రమే ఉంటుందన్నారు. నకిలీ పాత్రికేయులను గుర్తించేందుకు, అలాగే పాత్రికేయుడుగా పనిచేయని వారు చాలా మంది తమ ద్విచక్ర వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లు వేసుకుని తిరిగే నకిలీలను గుర్తించి, చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఐడి కార్డులలో తాము పని చేసే సంస్థ పేరు తదితర వివరాలను పొందు పరిచి, క్యూఆర్ కోడ్‌లో పాత్రికేయుల వివరాలు వచ్చే విధంగా సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ ఐడి కార్డులు పనిచేసే పాత్రికేయులకు గుర్తింపునిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఈఈ సత్యనారాయణ, డి వన్నూరుస్వామి, టూటౌన్ సిఐ రాజా, ట్రాఫిక్ సిఐ వహీద్ బాషా, రూరల్ ఎస్సై ప్రదీప్‌కుమార్, బ్రేక్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్‌రావు, ధర్మవరం ప్రెస్‌క్లబ్ కమిటీ అధ్యఉడు జానపాటి మోహన్, కార్యదర్శి మురళీ గౌడ్, భాస్కర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, ఆదినారాయణలతోపాటు ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రేమ మూర్తి జయంతోత్సవం... జగమంతటికి పర్వదినం...

## -జనసంద్రం...ప్రశాంతి నిలయం...

## -నేడు సత్యసాయి 97వ జయంతి ఉత్సవాలు

పుట్టపర్తి, నవంబర్ 22, ప్రభాతవార్త : పుట్టపర్తి ప్రశాంతి నిలయం భక్తజనసంద్రమై పులకించిపోతోంది. నేడు భగవాన్ సత్యసాయి బాబా 97వ జయంతి వేడుకలకు సర్వాంగ సుందరంగా వెలుగొందుతోంది. పుట్టపర్తి పురవీధులు పచ్చటి తోరణాలు, సాయికుల్వంత్ సభామందిరం,బాబా మహాసమాధి ప్రత్యేక పుష్పలంకరణలు, ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణలతో దేదీప్యమానంగా వెలుగొందుతూ విశ్వవ్యాప్తంగా ఉన్న సాయి భక్తకోటికి ఆహ్వానం పలుకుతోంది. సత్యసాయి జయంతి వేడుకలను తమ ఆరాధ్యదైవం సన్నిధిలో జరుపుకునేందుకు అశేషభక్తజనం పుట్టపర్తి చేరుతోంది. అన్ని దారులు పుట్పటర్తి వైపు మల్లినట్లు ప్రయాణం సాగుతోంది. ఆధ్యాత్మిక శోభతో సాయి నామస్మరణతో ప్రశాంతి నిలయంం పరవశించి పోతోంది. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ సత్యసాయి ట్రస్ట్ ప్రభుత్వ యంత్రంగం సర్వంసిద్ధం చేసింది. ఉచిత అన్నదాన కార్యక్రమం ఉచిత వైద్య శిబిరాలు, భక్తుల్ని అలరించే లేజర్ లైటింగ్‌షోలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఆధ్యాత్మిక, సాంస్కృతికకార్యక్రమాలు వివిధ ప్రదర్శనలతో భక్తులను ఆహ్లాదపరిచే అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సామాన్యులు మొదలుకొని ఎందరో ప్రముఖులు సైతం బాబా జయంతి వేడుకల్లో పాల్గొని తరించేందుకు పుట్టపర్తి చేరుకున్నారు. ప్రతి సత్యసాయి జన్మదినం ప్రపంచానికి ఓ సందేశం ఇచ్చే సంబరంలా కొనసాగేందుకు సకలం సిద్ధమై అలరారుతోంది.

# పుడా అభివృద్ధికి సహకరించండి

పుట్టపర్తిరూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త : పుట్టపర్తి పట్టణాభివృద్ధి సంస్థ(పుడా)కు తగిన నిధులు కేటాయించి పుట్టపర్తి అభివృద్ధికి సహకరించాలని రాష్ట్రపర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజను పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, ఆమె భర్త వైసిపి నాయకులు గంగాద్రిలు కోరారు. మంగళవారం భగవాన్ సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆమెను శ్రీసత్యసాయి విమానాశ్రయంలో కలుసుకొని పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికి వినతి సమర్పిస్తూ పుడాకు తగిన నిధులు లేకపోవడంతో అర్బన్ పరిధిలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేకపోతున్నామని, పుట్టపర్తి ప్రశస్తాన్ని దృష్టిలో ఉంచుకొని తగిన నిధులు కేటాయించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



రాష్ట్ర పర్యాటక శాక మంత్రి ఆర్.కె.రోజకు స్వాగతం పలుకుతున్న పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ దంపతులు

# శ్రీ నెట్టికంటుని సేవలో గుంతకల్లు ఎమ్మెల్యే, మున్సిపల్ వైస్‌చైర్మెన్లు



శ్రీ నెట్టికంటుని సన్నిధిలో శ్రీవారి ఉత్సవమూర్తులను సందర్శిస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ వైస్‌చైర్మెన్లు తదితరులు

గుంతకల్లు, నవంబర్ 22 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామివారి దేవస్థానంను కార్తీక మాసం నాలుగవ (చివరి) మంగళవారంను పురస్కరించుకుని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డితో పాటు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌లు సి.బి.నైరుతిరెడ్డి, మైమూన్‌లు సందర్శించారు. ఈక్రమంలో ఆలయ అధికారులు, అర్చక బృందం, వేదపండితులు సంయుక్తంగా దేవస్థానం సాంప్రదాయ పద్ధతిన వారిని ఘనంగా స్వాగతించారు. అనంతరం శ్రీవారి మూలవరుల దర్శనభాగ్యం కల్పనలో భాగంగా శ్రీవారికి విశేషంగా వారివారి వంశముల గోత్రాల పేరిట సహస్ర నామార్చనలతో పాటు విశేష పూజలను నిర్వహించారు. తదుపరి ఆలయ సాంప్రదాయ పద్ధతిన శ్రీవారి ఆశీర్వచనములతో పాటు శ్రేషవస్త్రముతో సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదములను వితరణగా అందచేశారు. ఈక్రమంలోనే సోమవారం ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు తోటపల్లి లోకనాథశర్మ కుటుంబం దేవస్థానంకు వితరణగా అందించిన శ్రీ సీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామివార్ల ఉత్సవ విగ్రహాలను వారు సందర్శించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ అధికారులు, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులతో పాటు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నెట్టికంటుని సన్నిధిలో శాస్త్రోక్తంగా మన్యుసూక్త హోమము

## - సాయంత్రం శ్రీ నెట్టికంటుని ఆలయ ప్రాకారోత్సవం

## - ఆలయ ప్రాకారోత్సవంలో శ్రీవారి నామస్మరణ భక్తి పారవశ్యం విస్మరింపు తగునా...?



యాగశాలలో మన్యుసూక్త హోమము కార్యక్రమం దృశ్యం.

గుంతకల్లు, నవంబర్ 22 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామివారి దేవస్థానంలోని యాగశాలలో మంగళవారం ఆలయ అధికారుల నేతృత్వంలో వేదపండితులు, అర్చక బృందం సంయుక్తంగా మన్యుసూక్త హోమము కార్యక్రమంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈక్రమంలోనే కార్తీకమాసం నాలుగవ (చివరి) మంగళవారంను పురస్కరించుకుని గర్భాలయంలోని శ్రీవారి మూలవరులకు విశేష అభిషేకాల వైధిక పూజా కార్యక్రమాలతో భక్తులకు నేత్రానందకరంగా దర్శన భాగ్యంతో పాటు ప్రత్యేక ఆర్జిత సేవలను కొనసాగించారు. తదుపరి సాయంత్రం ప్రత్యేక పల్లకిపై శ్రీవారి ఉత్సవమూర్తిని విశేష అలంకరణ గావించి ప్రత్యేక పూజల నిర్వహణతో ఆలయ ప్రాకారోత్సవం కార్యక్రమంను వైభవంగా చేపట్టారు. సదరు కార్యక్రమంలో పలువురు అధికార బృందం, ధర్మకర్తల మండలి సభ్యులతో పాటు వివిద ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తజనులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శ్రీవారి ప్రాకారోత్సవ కార్యక్రమ నిర్వహణలో భాగంగా పాల్గొన్న ఆలయ వేద పాఠశాల విధ్యార్థులు మాత్రమే భక్తి పారవశ్యంగా శ్రీవారి నామస్మరణ గావిస్తూన్న తీరుందన్న విమర్శలున్నాయి. సదరు కార్యక్రమంలో పాల్గొన్న వేదపాఠశాల అధ్యాపకులు, అర్చక బృందం, అధికారులు, సిబ్బంది సైతం శ్రీవారి నామస్మరణను విస్మరింపు తీరులో ఆలయ ప్రాకారోత్సవంలో పాల్గొన్న తీరుందన్న ఆరోపణలు ఆలయ ప్రాంగణంలో వినిపించడం గమనార్హం. ఓ గంట పాటు అందులోను శ్రీవారి ప్రాకారోత్సవ కార్యక్రమంలో వారు శ్రీవారి నామస్మరణ గావింపులో అలసత్వం తీరుగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు భాధాకరమని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఇలా వ్యవహరిస్తున్న తీరులో హిందూ సాంప్రదాయాల విస్మరింపు తీరు భాధాకరమనే పేర్కొనవచ్చు. సదరు తీరు పునరావృతం కాకుండా దేవాదాయ ధర్మాదాయ హిందూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాల్సిన భాధ్యతగా ప్రతి ఒక్కరూ దేవస్థానంలోని దేవాలయ ప్రాంగణంలో ఆచరణలో పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు స్థానికులు బాహటంగా పేర్కొంటున్న తీరును గుర్తించాల్సిన ఆవశ్యతక ఎంతైనా ఉంది.



శ్రీవారి ఆలయ ప్రాకారోత్సవంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పాల్గొన్న అధికారులు, అర్చక, వేద పాఠశాల అధ్యాపకుల బృందం తీరు దృశ్యం

# ఎస్‌విబిసి ఛానెల్ సలహాదారుగా గాయని మంగ్లీ



గుత్తి, నవంబర్ 22 ప్రభాతవార్త : టిటిడి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వరభక్తిఛానెల్ గౌరవసలహాదారురాలిగా మండలంలోని బసినేపల్లి తాండాకు చెందిన సత్యవతిమంగ్లీ రాథోడ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆమె నియామకం జరిగినప్పటికి ఇటీవల ఆమె తిరుమల పర్యటన నేపథ్యంలో ఉత్తర్వులు వెల్లడయ్యాయి. ఆమెకు లక్ష రూపాయల గౌరవవేతనంతో పాటు ప్రభుత్వ సౌకర్యాలు అందించనున్నారు. ఆమె రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్నారు. ఇటీవల రాష్ట్ర ఎడ్యుకేషన్ రెగ్యులేటర్ చైర్మన్‌గా గుత్తికి చెందిన రిటైర్డ్ జడ్జి వెంకటరమణను నియమించగా ప్రస్తుతం గాయని మంగ్లీకి రాష్ట్రస్థాయి పదవి దక్కింది. గుత్తికి చెందిన వారు రాష్ట్ర స్థాయి పదవుల్లో రాణించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మేదర కార్పోరేషన్ చైర్మన్ కేత లలితా నాంచారమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన మేదర రమాదేవి



మేదర కార్పోరేషన్ చైర్మన్‌ను కలిసిన మేదర రమాదేవి

గోరంట్ల, నవంబర్ 22 ప్రభాతవార్త : విజయవాడ తుమ్మళ్లపల్లి కళాక్షేత్రంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 56 కార్పోరేషన్ల చైర్మన్‌ల, డైరెక్టర్ల సమావేశంలో భాగంగా హాజరైన పెనుకొండ నియోజకవర్గం మేదర కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఇంత హోదా కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షులు పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. మేదర కమ్యూనిటీ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ 2024లో వైసిపి గెలుపుకు కృషి చేస్తానని మేదర కార్పోరేషన్ చైర్మన్ కేత లలితా నాంచారమ్మను కలిసి మేదర కార్పోరేషన్‌ల అభివృద్ధికి మీ సహాయ సహకారాలు కావాలని కోరారు.

# పుట్టపర్తిని పర్యాటకంగా అభివృద్ధి పరచండి

## -కేంద్ర,రాష్ట్ర పర్యాటక మంత్రులకు మహమ్మద్ రఫీ విన్నపం



కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని సన్మానిస్తున్న మహమ్మద్ రఫీ

పుట్టపర్తిరూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా నడియాడిన పవిత్ర పుణ్యక్షేత్రమైన పుట్టపర్తిని పర్యాటకంగా అన్ని విధాల అభివృద్ధి పరచాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె. రోజలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ మైనారిటీ విభాగపు కార్యదర్శి మహమ్మదర్ రఫీ కోరారు. మంగళవారం భగవాన్ సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు పుట్టపర్తి విచ్చేసిన వారిని శ్రీసత్యసాయి విమానాశ్రయం నందు విడివిడిగా కలుసుకొని పుష్పగుచ్చం అందించి దుశ్శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి వినతి సమర్పిస్తూ కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా ఒక తెలుగువ్యక్తి ఉండడం మన అదృష్టంగా భావిస్తున్నానని, పుట్టపర్తిని అన్ని విధాల అభివృద్ధిపరచి పర్యాటకకేంద్రంగా ప్రకటించాలని కోరారు. ముఖ్యంగా పర్యాటక శాఖ ద్వారా ఇక్కడ నిలిచిపోయిన అభివృద్ధిపనులను వెంటనే పూర్తి చేసి నూతన శోభను తీసుకురావాలని కోరడం జరిగిందన్నారు.



రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజకు వినతిస్తున్న మహమ్మద్ రఫీ

# మిర్చి రైతులకు తీవ్ర నష్టం - సిపిఐ



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

విడపనకల్లు, నవంబర్ 22 ప్రభాతవార్త : వ్యవసాయ సీజన్‌లో వందలాది ఎకరాల్లో మిర్చి పంటకు వేరుకుళ్లు, తామర పురుగుతో పంట నష్టం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా పంట నష్టంపై సర్వే చేయించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ సీనియర్ నాయకులు ఎంబి చెన్నరాయుడు, మండల కార్యదర్శి రమేష్, రసూల్ డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ఎకరాకులక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు నష్టపోతున్నారని, గత సీజన్‌లో కూడా తామర పురుగు వల్ల లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సహాయం అందచేయలేదన్నారు. ఈ ఏడాది నష్టపోయిన రైతులకు లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# ఎంఎల్‌సి సతీమణికి పుట్టినరోజు శుభాకాంక్షలు



మిఠాయిలు అందచేస్తున్న దృశ్యం

విడపనకల్లు, నవంబర్ 22 ప్రభాతవార్త : ఎంఎల్‌సి శివరామిరెడ్డి సతీమణి వై.ఉమాదేవమ్మకు విడపనకల్లు వైసిపి నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఉదయం వేడుకలను ఎంఎల్‌సి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్తూరు గ్రామం వైసిపి నాయకులు మాలింగ, ఓబులేసు, సుంకన్న, రామకృష్ణ, వన్నూరుస్వామి, శ్రీనివాసులు, మారయ్య, షబ్బీర్ కలిసి భారీ కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# పత్తి పంటలో పంటకోత ప్రయోగం



పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం

విడపనకల్లు, నవంబర్ 22 ప్రభాతవార్త : మండలంలోని పి.కొట్టాలపల్లి, ఎన్.తిమ్మాపురం గ్రామాల్లో మంగళవారం పత్తి పంటలో పంటకోత ప్రయోగాన్ని నిర్వహించారు. రైతులు తమ పంటలకు కోత ప్రయోగాలు చేసుకోవాలని, దీంతో పంటల బీమాలో ప్రధాన పాత్ర పోషిస్తుందని ఎఇఒ రాఘవేంద్ర తెలిపారు. రైతుల సమక్షంలో పంటకోత ప్రయోగం నిర్వహించారు. పంటకోత ప్రయోగాల వల్ల దిగుబడి తెలుసుకోవచ్చున్నారు. పంట దిగుమతులు అనుసరించి ఎగుమతులు, దిగుమతులు తెలుసుకోవచ్చున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట ఇన్సూరెన్స్ పొందుటకు అవకాశం వుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ, విఎఎ, రిలయన్స్ సంస్థ ప్రతినిధులు, రైతుల పాల్గొన్నారు.


# అధిక ఫీజులు వసూలుచేస్తున్నారని బెస్ట్ యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళన



ధర్నా చేస్తున్న విద్యార్థులు

గోరంట్ల, నవంబర్ 22 ప్రభాతవార్త : మండలంలోని గౌని వారిపల్లి పంచాయతీ కమ్మలవాండ్లపల్లి వద్ద వున్న బెస్ట్ ఇన్నోవేషన్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో చేరిన సమయంలో మాట్లాడిన ఫీజుల కంటే ఆలస్యమైన ఫీజులకు మళ్లీ జరిమానా విధిస్తున్నారని ఒక్కొక్కరి వద్ద 5 వేల రూపాయలు వరకు వసూలు చేస్తున్నారని ఆగ్రహించిన విద్యార్థులు కళాశాల గేటు ఎదుట మంగళవారం ఆందోళన చేపట్టారు. కళాశాలలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులకు అసౌకర్యంగా మారిందని వెంటనే అధికారులు స్పందించి బెస్ట్ కళాశాల విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు. బెస్ట్ యూనివర్సిటీ సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేయలేదని తల్లిదండ్రుల నుండి విద్యార్థులు కొందరు ఫీజు కట్టమని తమ ఖాతాలోకి వేయించుకుని దుబారా ఖర్చు చేసుకుని ఫీజు చెల్లించకుండా వున్నారని తల్లిదండ్రులు అప్రమత్తంగా వుండి ఫీజు కళాశాలలో చెల్లించాలన్నారు. విద్యార్థుకు అండగా సిపిఐ నాయకులు శశి, భరత్, యశ్వంత్, రాఘవ, మంజు మద్దతు తెలిపారు.

# చోరీ కేసులో ముగ్గురు ముద్దాయిలు అరెస్ట్



అరెస్ట్ చూపుతున్న పోలీసులు

గోరంట్ల, నవంబర్ 22 ప్రభాతవార్త : చోరీ కేసులో నిందితులను అరెస్ట్ చేసి వారిని పెనుకొండ కోర్టుకు హాజరుపరిచినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. ఈనెల 18న రాత్రి గుర్తుతెలియని దొంగలు గోరంట్ల మండలం మందలపల్లి గ్రామ రైతులు గోవిందప్ప, వెంకటరావు, సుబ్బన్న, కరావులపల్లి గ్రామ రైతు భూముల్లో బిగించి వున్న కరెంట్ మోటర్లను దొంగలించి మోటర్లను విక్రయించేందుకు పెనుకొండకు వెళుతుండగా రాబడిన సమాచారం మేరకు సిఐ సిబ్బందితో దాడులు జరిపి మందలపల్లి గ్రామానికిచెందిన గడ్డమీదశ్రీనివాసులు, షేక్‌బాబావలి,వేములేటపల్లి నరసింహులు అనే వారిని మంగళవారం అరెస్ట్ చేసి వారి వద్ద నుండి గోవిందప్ప రైతుకు సంబంధించిన మోటర్ రికవరీ చేయగా వెంకటరావు, సుబ్బన్న, కృష్ణమూర్తినాయక్ అను రైతుల మోటర్లు 24 వేల రూపాయలకు ఎవరో గుర్తుతెలియనిరైతుకు గోరంట్ల మండలం పాలసముద్రం క్రాస్ వద్ద అమ్మి వచ్చిన డబ్బును ఒక్కొక్కరు 8 వేల రూపాయలు పంచుకుని ఆ డబ్బులో కొంత ఖర్చు చేసి మిగిలిన డబ్బులు 17,500 రూపాయలను వారి నుండి రికవరీ చేసి వారిని పెనుకొండ కోర్టుకు హాజరుపరిచినట్లు సిఐ తెలిపారు.

## ఆయుర్వేద,హోమియో వైద్యశిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోండి

### -జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్


రిబ్బన్ కట్ చేసి వైద శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తిరూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త : ఆయుర్వేద మరియు హోమియో పతి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం పుట్టపర్తి పట్టణంలోని ఆర్.వి.జానకీరామయ్య ప్రభుత్వ హోమియో వైద్యశాలనందు ఉచిత ఆయుర్వేద మరియు హోమియో పతి వైద్యశిబిరాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటూయుష్ కమీషనర్ వి.రాములు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయుర్వేద మరియు హోమియో పతి వైద్యశిబిరంలో ఉత్తమ వైద్యసేవలు అందించాలన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ ఆయుర్వేద, హోమియో పతి వైద్యం శిబిరం ప్రారంభించడం శుభపరిణామమన్నారు. ఈ వైద్యవిధానం ఉత్తమ ఫలితాలను అందిస్తుందని, వివిధరకాల వ్యాధుల నివారణలో హోమియో పతి మందులు, వైద్యం ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. వైరల్ జ్వరాలు, జలుబు, అలర్జీలు, చిన్నచిన్నగాయాలు, తలనొప్పి, పులిపిరి కాయలు, నల్లమచ్చలు, పొడలు వంటి శారీరక సమస్యలు, కండరాల నొప్పులు వంటి వాటికి హోమియో పతి సమర్థవంతంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, ఆయుష్ ఆర్డిటి డా.కె.వి.కుమార్‌బాబు, కడప హోమియో హాస్పిటల్ సూపరింటెండెంట్ బి.ఆనందరావు, ఆయుష్ డాక్టర్లు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుండి అయ్యప్ప దేవాలయంలో నిత్యాన్నదానం

**మడకశిర నవంబర్ 22 ప్రభాతవార్త;** పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో నేటి నుండి నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు గుండుమల రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం కొత్తగా నిర్మించిన నూతన అన్నదాన సత్రాన్ని ఆదివారం 20వతేది ప్రారంభించామని, అన్నదాన కార్యక్రమాన్ని ఈ అన్నదాన సత్రంలో చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా యధావిధిగా కీ॥శే॥ శ్రీ చలపతి గురుస్వామి సంస్మరణదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 23వ తేదీన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. ఆలయ అధ్యక్షుడు రాధాకృష్ణ మాట్లాడుతూ మడకశిర పట్టణంలో కార్తీకమాసం ప్రారంభమైనప్పటినుండి అయ్యప్ప మాలాధారాణ ప్రారంభమైనదని, ప్రతి సంవత్సరం అంతకంతకూ అయ్యప్ప భక్తులు పెరుగుతున్నారని ఇప్పటికే మాల ధరించే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. ఇక దేవాలయంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు, భజనలతో స్వామి సేవలో పాల్గొని అనేక మంది భక్తులు తమవంతు సేవలను అందిస్తున్నారని అన్నారు. సాధారణంగా భక్తులు ఎంతో నియమ నిష్ఠలతో అయ్యప్ప మాలాధారణ గావిస్తారని అటువంటి వారికి ఇళ్లల్లో ఆటంకాలుంటాయని వారందరిని దృష్టిలో ఉంచుకొని ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు ప్రసిడెంట్ గుండుమల రాధాకృష్ణ, సెక్రెటరీ సత్యనారాయణ, కోశాధికారి కీర్తికృష్ణలు అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఈనెల 23 నుండి జనవరి 5వ తేదీ వరకు 41 రోజుల పాటు నిర్వహిస్తామని భక్తులందరు అయ్యప్ప స్వామి సేవలో పాల్గొనాలని వారు కోరారు.

## అంతర్జాతీయ చిత్రలేఖన పోటీలకు విద్యార్థుల ఎంపిక


అంతర్జాతీయ చిత్రలేఖన పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

**మడకశిర టౌన్, నవంబర్ 22 ప్రభాత వార్త :** పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9 మంది విద్యార్థులు అంతర్జాతీయ చిత్రలేఖన పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి మాట్లాడుతూ.. ఇటీవల ఆర్గనైజేషన్ ఫర్ నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ ముంబై వారు నిర్వహించిన రంగోత్సవం సెలబ్రేషన్ పోటీలు గత ఆగస్టు నెలలో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో బాలికోన్నత పాఠశాలలో 9 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. గెలుపొందిన విద్యార్థులు టిఆర్ తేజశ్విని, గౌతమి, సాక్షిప్రియా, నదియా, ఫరూక్‌ఖాన్, వి.తేజశ్విని, పల్లవి, ఇందు, అరవిందరాజు, తేజశ్విని ఈ విద్యార్థులు అంతర్జాతీయ చిత్రలేఖన పోటీలకు ఎంపిక కావడం పట్ల వీరిని పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

## శ్రీ వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు



**గుడిబండ, నవంబర్ 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పిసి గిరి గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక కార్తీకమాసం పురస్కరించుకుని ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించారు. అలాగే కార్తిక మహోత్సవంలో భాగంగా హోమ కార్యక్రమం భజన కార్యక్రమం, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వీరభద్ర స్వామి, కమిటీ ప్రతినిధులు స్వామి, చేతన్‌కుమార్, కాంతరాజు, లోకేష్, రవిశంకర్, పరమేష్ శివకుమార్, విరుపాక్ష తదితర గ్రామస్తులు, భక్తాదులు పాల్గొన్నారు.

## వార్నింగ్ ఇచ్చి వదిలేశాం....-డిఇఓ

**కొత్తచెరువు, నవంబర్ 22, ప్రభాతవార్త :** శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారిగా పని చేస్తున్న మీనాక్షమ్మ సోమవారం ఉదయం 11:00 గంటలకు బుక్కపట్నంలో ఉన్న సమగ్ర శిక్ష కార్యాలయాన్ని తనిఖీ చేసింది. ఆ సమయానికి సిఎంఓ తప్ప మిగిలిన ఉద్యోగులు కూడా ఒక్కరు కూడా రాకపోవడం, డిఇఓ ఫోటో తీసుకురావడం పాఠకులకు విధితమే. అయితే ఈవిషయంపై డిఇఓ మీనాక్షమ్మను ఆలస్యంగా వచ్చిన ఉద్యోగులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని వివరణ అడగగా వారు డిఇఓ కార్యాలయానికి ఆ రోజు సాయంత్రమే వచ్చి క్షమాపణలు కోరడంతో, వార్నింగ్ ఇచ్చి వదిలివేశామని, బయటవాళ్ళు కాదు...మనవాళ్ళే కదా...అంటూ సమాధానం ఇవ్వడం గమనార్హం. భవిష్యత్తులో ఇంకోసారి ఇలా చేస్తే ఖచ్చితంగా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు.

## ఆర్థిక సహాయం అందించిన తెదేపా నాయకులు

**కొత్తచెరువు, నవంబర్ 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నివాసముంటున్న వెంగళమ్మచెరువు బోయ నారాయణ స్వామి కుమారుడు రమేష్ మూత్రపిండాల వ్యాధితో ఎదుర్కొంటున్న దీని స్థితి పట్ల వార్త దినపత్రికలో ఈ నెల 18వ తేది ప్రచురితమైన కథనానికి స్పందించి తెదేపా నాయకులు ఆర్థిక సహాయం అందించారు. ముఖ్యంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సోమవారం తెదేపా నాయకుడు ఊరువాకిలి సురేష్ నాయుడు చేత రూ.7వేల ఆర్థికసహాయం అందించగా, మంగళవారం తెదేపావాల్మీకి సాధికారత కమిటీ జిల్లా అధ్యక్షుడు బి.రామాంజినేయులు, బండ్లపల్లి రాజు, తెదేపా నాయకులతో కలిసి రూ.5వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. అయితే బాధితుడు రమేష్ చికిత్స నిమిత్తం దాదాపు 10 లక్షల రూపాయల మేర ఖర్చు అవుతుందని, దయ గల దాతలు ముందుకు వచ్చి తమ కుమారుడిని ఆదుకొని జీవనదానం చేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నిజమే..చంద్రబాబుతోపాటు టీడీపీకు ఇవే చివరి ఎన్నికలు..!

### -విలేఖరులతో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త :** ప్రతిపక్ష నేత చంద్రబాబు తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో మొదటిసారి వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టేలా 2024 ఎన్నికలే తనకు చివరి ఎన్నికలని నిజం మాట్లాడారని ఆయనకే కాదు టీడీపీకు కూడా అవే చివరి ఎన్నికలవుతాయని ఆ తరువాత టీడీపీను మూసుకోవాల్సిందేనని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఎద్దేవా చేశారు. కూడేరు మండలంలోని బ్రాహ్మణపల్లి, పొట్టి చెరువు (రామచంద్రాపురం), లెప్రసి కాలనీల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు రోజు రోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్చుకోలేక చంద్రబాబు మానసిక స్థితి అదుపుతప్పిందని ఆయనలో అసహనం పెరిగిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. జిల్లాల పర్యటనలో భాగంగా కర్నూల్‌కు వచ్చిన చంద్రబాబును ప్రజలు కర్నూల్‌లో న్యాయ రాజధాని కోసం ప్రశ్నిస్తే గుడ్డలూడదీసి కొడతాననడం దారుణమన్నారు. ఇది 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి మాట్లాడే మాటలు కావన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు టీడీపీకు గుడ్‌బై చెబుతారని ఆ పార్టీకు ఇప్పుడున్న సీట్లు కూడా రావని వై.విశ్వేశ్వరరెడ్డి జోస్యం చెప్పారు.

## సాంకేతిక సమస్యతో బైపాస్ రోడ్డు మలుపులో ఆగిన ఆర్టీసీ బస్సు

### -స్టీరింగ్ సమస్య పునరుద్ధరణ అనంతరం డిపోకు తరలింపు


సాంకేతిక సమస్యతో ఆగిపోయిన ఉరవకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు

**ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త :** పట్టణ బైపాస్ అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి మలుపువద్ద ఉరవకొండ డిపోకు చెందిన హొన్నూరు-ఉరవకొండ ఆర్టీసీ బస్సు సాంకేతిక సమస్యతో ఆగిపోయింది. మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో ప్రయాణీకులతో బస్సు ఉరవకొండలోకి వస్తున్న సమయంలో బస్సు స్టీరింగ్ కట్ కావడంతో డ్రైవర్ చాకచక్యంగా బస్సును నిలిపివేసి ప్రయాణీకులను కిందకు దించేశారు. దీంతో దాదాపు గంటపాటు ఆ రోడ్డు గుండ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. డ్రైవర్, ఇతర డ్రైవర్ల సాయంతో అతికష్టంమీద బస్సును పక్కకు తీసి డిపోకు తరలించారు.

## పైప్‌లైన్, ఓహెచ్‌ఎస్‌ఆర్‌లకు రూ.10 లక్షలు నిధులు మంజూరు చేయండి

### -ఎంపీ తలారి రంగయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మలకు విన్నవించిన రాకెట్ల వైసీపీ నాయకులు



అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్యకు , జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యాలు

**ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త :** పీఏబీఆర్ నుండి రాకెట్ల గ్రామం వరకు తాగునీటి పైప్‌లైన్ పునరుద్ధరణకు, ఓహెచ్‌ఎస్ఆర్ పునఃనిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరుతూ అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మలకు రాకెట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ యం.అశోక్‌కుమార్, వైసీపీ నాయకులు దయ్యాల నాగరాజు తదితరులు ఉరవకొండ మార్కెట్ యార్డు ఛైర్మెన్ బోయ సుశీలమ్మతో కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రం అనంతపురంలో మంగళవారం ఇరువురిని కలిసి ఈ మేరకు విన్నవించిన అనంతరం వారు విలేఖరులతో మాట్లాడారు. రాకెట్ల పంచాయతీకు పీఏబీఆర్ నుండి తాగునీటి సరఫరా జరిగేదని అయితే ఇటీవల ఉరవకొండ-కళ్యాణదుర్గం రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా దాదాపు 1100 మీటర్ల పైప్‌లైన్ పూర్తి ధ్వంసం అయిందన్నారు. దీనివల్ల గ్రామానికి తాగునీరు సరఫరా కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామంలోని ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకు సైతం దెబ్బతిందని తాగునీటి పైప్‌లైన్, ట్యాంకు పునఃనిర్మాణానికి పంచాయతీ నిధులు సరిపోవన్నారు. పంచాయతీ నిధులు మెయింటనెన్స్, జీతాలు, వీధిలైట్ల నిర్వహణ, కరెంటు చార్జీలకే సరిపోతున్నాయని వివరించారు.

## గాయపడిన వ్యక్తి మృతి


వ్యక్తి మృతి చెందిన దృశ్యం

**గుత్తి, నవంబర్ 22 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనంతపురంలో చికిత్స పొందుతున్న వ్యక్తి మంగళవారం మృతి చెందాడు. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం మామిదొడ్డి గ్రామానికి చెందిన ఉపేంద్ర (40) సోమవారం రాత్రి కొత్తపేట శివారు ప్రాంతంలో ఆటో బోల్తాపడిన సంఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స పొందుతూ మృతి చెందాడని ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## 23వవార్డులో తాగునీటి పథకం ప్రారంభం


నీటి పథకానికి చైర్‌పర్సన్ పూజ చేస్తున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 22 ప్రభాతవార్త :** పట్టణంలోని 23వవార్డు చెర్లోపల్లి, గాంధీనగర్, తదితర ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యార్థం నూతన తాగునీటి బోరును చైర్‌పర్సన్ వన్నూర్‌బీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నీటి సరఫరాకు తగు చర్యలు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీరాణి, వైకాపా ఇన్‌చార్జ్ రమేష్‌రెడ్డి, షఫి, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**గుత్తి, నవంబర్ 22 ప్రభాతవార్త :** ఆర్డీటి నిర్వహిస్తున్న 9వ ఫుట్‌బాల్ క్రీడాపోటీలకు హాజరు కానున్న క్రీడాకారులకు మంగళవారం ఎవిఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ జానీ క్రీడాసామాగ్రి పంపిణీ చేశారు. అండర్-12, 15 విభాగాల్లో పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. దీంతో వారికి బూట్లు, దుస్తులు ఆయన అందచేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఈదుర్‌బాషా, ఖాదర్‌బాషా, పాల్గొన్నారు.


క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## జివో నెంబర్ 52 రద్దు చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతి

**శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), నవంబర్ 22, ప్రభాతవార్త**


కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌టి జాబితాలోకి వాల్మీకులకు చేర్చేందుకు ప్రతిపాదించిన జీవో నెంబర్ 52ను వెంటనే రద్దు చేయాలని కేంద్ర పర్యాటక శాఖా మంత్రి కిషన్ రెడ్డిని రాష్ట్ర గిరిజన జాతి హక్కుల సంక్షేమ సంఘం (జిజెహెచ్‌ఎస్‌ఎస్) నాయకులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలకు పుట్టపర్తి విచ్చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హరిలాల్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రంజిత్‌నాయక్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు అంజనాయక్, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సంపత్‌నాయక్, డివిజన్ అధ్యక్షుడు బాలకృష్ణనాయక్, ఉపాధ్యక్షుడు చంద్రనాయక్, తదితరులు శ్రీసత్యసాయి విమానాశ్రయం నందు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలుసుకొని ఘనంగ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న ఈ యొక్క పరిణామాలను వెంటనే ఆపాలని వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. రాబోయే పార్లమెంట్ సమావేశంలో వెంటనే ఇటువంటి జీవోలను తక్షణం రద్దు చేసి రాష్ట్రానికి తిరిగి పంపాలనికోరామన్నారు. ఈ విషయంపై మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

## శ్రీసత్యసాయి బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), నవంబర్ 22, ప్రభాతవార్త**


రక్తదాన శిబిరంలో రక్తం ఇస్తున్న యువకులు

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బాబా స్ఫూర్తితో బ్లడ్ బ్యాంకులో రక్తనిల్వలు లేక దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్న తలసీమియా వ్యాధి రోగులకు నిరంతర రక్తమార్పిడిని దృష్టిలో ఉంచుకొని శ్రీసత్యసాయి బల్డ్ డోనర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దీంతో కావాల్సిన బ్లడ్ గ్రూపులేక బ్లడ్ బ్యాంక్‌లోని రక్తనిల్వలు బాగా తగ్గిపోయి చికిత్సలు అందించలేని స్థితిలో నెలకొడంతో ఆర్‌డిటి బత్తలపల్లి ఆసుపత్రి వారి సహకారంతో చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు శ్రీ సత్యసాయి బ్లడ్ డోనర్స్‌లోని 81 మంది సభ్యులు 81 యూనిట్ల రక్తదానం చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేశారు. ఈ రక్తదాన శిబిరంలో యువతతో పాటు విదేశీ మహిళలు కూడా పాల్గొనడం గమనార్హం. ఈ కార్యక్రమంలో సత్యసాయి బ్లడ్‌డోనర్స్ సభ్యులు సుమంత్, హరి, నరేష్, పోలీస్ సిబ్బంది, సంస్కృతి స్కూల్‌ఆఫ్ ఇంజనీరింగ్, మంగళకర కళాశాల విద్యార్థులు సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

## హేమావతి దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోండి

### మంత్రి కిసాన్‌రెడ్డికి విన్నపం


మంత్రి కిసాన్‌రెడ్డికి వినతి అందిస్తున్న దృశ్యం

**అమరాపురం, నవంబర్ 22 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి మంగళవారం విచ్చేసిన కేంద్ర మంత్రి కిసాన్ రెడ్డికి విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పులిచెర్ల వేణు గోపాల్ సమక్షంలో మండలంలోని హేమావతి గ్రామంలోని దొడ్డేశ్వరాలయం , హేంజేర సిద్దేశ్వరదేవాలయాలను కేంద్ర ప్రభుత్వంనుంచి ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేయాని వినతి పత్రం సమర్పించినట్లు అమరాపురంకు చెందిన విశ్వహిందూ పరిషత్ గోశాయి హరిప్రసాద్ తెలిపారు. సత్యసాయి జిల్లాలోని లేపాక్షిను శాశ్వత యూనస్కోపు చేర్చే విధంగా హిందూపురంలోని ఆంజనేయస్వామి ఆవరణంలో పార్కులు, విగ్రహానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కదిరి నియోజకవర్గంలోని తెల్లబద్ద గ్రామంలో రామాయలం కొండను మైనింగ్ పేరుతో గుడిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారని వీటిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకువాలని విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భజరంగదళ్ జిల్లా కార్యదర్శి నవీన్, ప్రముఖ్ అథిత్య శ్రీనివాస్, జిల్లా విద్యార్థి ప్రముఖ్ సుధీర్, విశ్వ హిందూ పరిషత్, భజరంగదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సేవ చేయడమే నా ఉద్దేశ్యం ధనరాజ్


మాట్లాడుతున్న దృశ్యం

**అమరాపురం, నవంబర్ 22 ప్రభాత వార్త :** మడకశిర నియోజకవ వర్గంలో ప్రతి గ్రామంలో తిరిగి ప్రజా సేవ చేయాలన్న తపనతో పర్యటిస్తున్నట్లు దర్శకుడు ధనరాజ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన అమరాపురం, హేమావతి తదితర గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించి హేమావతి బిజెపి నాయకుడు రాజుతోపాటు వివిధ గ్రామాల్లో ముఖ్య నాయకులతో కలిసి ఆయన సమావేశం అయ్యారు. గతంలో జాతీయ పార్టీ తరుపున మడకశిర నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా టికెట్ పొంది పోటీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం మడకశిర నియోజకవర్గంలోని ప్రజలు తనకు అవకాశం కల్పిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## అధైర్య పడకండి.. అండగా ఉంటాం

### - బాధితురాలును పరామర్శించిన ఎమ్మెల్యే శంకర్‌నారాయణ


బాధితురాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

**రొద్దం, నవంబర్ 22 ప్రభాతవార్త :** మండలంలోని కలిపి పంచాయతీ కె. మరువపల్లి గ్రామానికి చెందిన వైసీపీ జిల్లా కమిటి సభ్యుడు శ్రీనివాస్ భార్య గాయత్రి అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్సలు చేయించుకుని ఇంటి విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ వెళ్లి విశ్రాంతి తీసుకుంటున్న గాయత్రిని పరామర్శించి అధైర్య పడకండి.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదే విధంగా ఎస్సీ కాలనీలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్త గంగప్ప అనారోగ్యంతో మృతి చెందాడంతో అక్కడి వెళ్లి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

## పుట్టపర్తిలో పర్యాటక అభివృద్ధికి సహకరించండి

### -కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మాజీ మంత్రి పల్లె వినతి

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:**


కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి సమర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా నడియాడిన ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం పుట్టపర్తిని పర్యాటకంగా మరింత అభివృద్ధి పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు పుట్టపర్తి విచ్చేసిన కిషన్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా సత్యసాయి జయంతి వేడుకలకు కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరుకావడం పట్ల కిషన్ రెడ్డితో ఆనందం వ్యక్తం చేస్తూ, పుట్టపర్తి పట్టణానికి పర్యాటక శోభను తెచ్చే చిత్రావతి నదిని మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి నది తీరం పొడువునా వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా పార్క్ ఏర్పాటు, మ్యూజియం నిర్మాణం, బోటింగ్ సౌకర్యం చేపట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద చెరువు అయిన బుక్కపట్నం చెరువును సైతం పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడానికి ఒక చక్కటి అవకాశం ఉందని, ఇక్కడ బోటింగ్ ఏర్పాటు, ఒడ్డున పార్కు నిర్మించి చెరువు మధ్యలో 150 అడుగుల సత్యసాయి బాబా కాంస్యవిగ్రహం ఏరాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం ప్రాంతాలకు గాను ఇక్కడికి సమీపంలోని అమగొండపాళ్యం అటవీ ప్రాంతాన్ని నగర వనంగా తీర్చిదిద్ది పిల్లల పార్కు, జంతువుల కొరకు జూ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పుట్టపర్తి పట్టణానికే ప్రేత్యకంగా ఇప్పుడు ఉన్న శిల్పారామంను అభివృద్ధి చేస్తూ మరింత విస్తీర్ణంలో సత్యసాయి మహాసమాధిని దర్శించుకునే వారికి ఇక్కడ స్వామివారి జీవితచరిత్ర ఉట్టిపడేలా కళాకృతులు, కళాకారుల ప్రదర్శనల నిమిత్తం కళావేదిక ఏర్పాటు చేయాలని కోరారు. పుట్టపర్తి ప్రాముఖ్యతను గుర్తించి కేంద్ర ప్రభుత్వం తరఫున పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, కేంద్ర ప్రభుత్వ అతిథిగృహం నిర్మించాలని, భారత ప్రభుత్వమే సత్యసాయి జయంతి వేడుకలను జరపాలని కోరారు. పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువులను కలుపుతూ నాలుగువరుసల రహదారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పుట్టపర్తిలో గతంలోనే థీమ్ పార్క్ నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నవి కనుక వాటిని పరిశీలించి ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. పుట్టపర్తి ప్రస్తుతం జిల్లా కేంద్రం అయినందున మరింత అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వీటన్నింటినీ సావధానంగా విన్న కేంద్రమంత్రి అన్నింటినీ తప్పక పరిశీలిస్తామని తెలియజేశారన్నారు.

## గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణకు ఘన స్వాగతం


ఎమ్మెల్యేకు పూలతో స్వాగతం పలుకున్న దృశ్యం

**రొద్దం, నవంబర్ 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చోలేమర్రి గ్రామ పంచాయతీ, గొబ్బెరంపల్లి, బొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ హాజరు కాగా .. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు పూల జల్లులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నారాయణ ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి అని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలను పరిష్కరించడానికే సీయం జగన్ ఆదేశాల మేరకు గడపగడప కార్యక్రమం ద్వారా మీ ఇళ్ల వద్దకు రాటం జరిగిందన్నారు. సమస్యలు ఏమైనా ఉంటూ తమ దృష్టికి తీసుకోస్తే వాటిని పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కన్వీనర్లు, డీలర్లు, కోఆప్షన్ మెంబర్, జెడ్పిటిసి, ఎంపిటిసిలు, గ్రామ సచివాలయాల అధికారులు, సిబ్బంది, ఎంపిటిసిలు, సర్పంచులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజాను కలసిన రాష్ట్ర సిఇసి సభ్యులు సోమశేఖర్ రెడ్డి


రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజకు స్వాగతం పలుకుతున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

**కొత్తచెరువు, నవంబర్ 22, ప్రభాతవార్త :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజ విచ్చేసిన సందర్భంగా ఆమెను రాష్ట్ర సిఇసి సభ్యుడు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, ఎస్.వి.విద్యాసంస్థల డైరెక్టర్ చక్రపాణిలు, కొత్తకోట సర్పంచ్ నాగమణి, కేశప్ప, లోచర్ల రాజారెడ్డిలతో పాటు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు విషయాలను ఆమెతో చర్చించినట్లు తెలుస్తున్నది.

## రైలు క్రింద పడి 80 గొర్రెలు మృతి

**కొత్తచెరువు, నవంబర్ 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గౌనికుంటపల్లి సీమపంలో ఉన్న శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయం వద్ద రైల్వే ట్రాక్‌పై మంగళవారం సాయంత్రం 05:40 గంటలకు రైలు క్రింద పడి దాదాపు 80 గొర్రెలకుపైగా మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. లోచర్ల గ్రామానికి చెందిన ఉంగరనారాయణ, ఉంగరరామాంజినేయులు, బత్యాల లక్ష్మినారాయణలకు సంబంధించి గొర్రెలు మంగళవారం సాయంత్రం మేత మేసుకుంటూ ఇంటికి వెళుతున్న సమయంలో ఒక్కసారిగా ట్రైన్ హారన్ మ్రోగడం గొర్రెల మంద బెదరుకొని బెదురుకొని రైల్వే ట్రాక్‌పైకి వెళ్ళిపోవడంతో వెంటనే ట్రైన్ క్రింద పడి మృత్యువాత పడ్డాయి. దీంతో గొర్రెల కాపరులు ఒక్కసారిగా తమ గొర్రెలు మృత్యువాతపడడంతో భోరుమన్నారు. గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్న తాము ఉన్న గొర్రెలు కాస్తా రైలు క్రింద పడి మృతి చెందడంతో జీవనం ఎలా సాగించాలిరా భగవంతుడా...! అంటూ కన్నీటి పర్యాంతం అవుతున్నారు. గొర్రెలు మృతి చెందడంతో కొంత మంది స్థానికులు మాంసం కోసం చనిపోయిన గొర్రెలను ఎత్తుకెళ్ళడం గమనార్హం. ప్రభుత్వం ఈ గొర్రెల కాపరులకు తగిన సహాయం అందించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


రైల్వే ట్రాక్‌పై చెల్లాచెదురుగా పడి ఉన్న మృతి చెందిన గొర్రెలు →

05ATP22_05ATP22.qxd 23-11-2022 AM 12:24 Page 1



# వికేంద్రీకరణతో ప్రజలకు అన్ని రంగాల్లో మరింత వెసులుబాటు

## - సీమవాసులకు టిడిపి అధినేత క్షమాపణలు చెప్పాలి - కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, నవంబర్ 22, ప్రభాతవార్త : వికేంద్రీకరణతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అన్ని రంగాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో విశేషమైన వెసులుబాటు కలుగుతుందని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం వికేంద్రీకరణకు మద్దతుగా వైసిపి విద్యార్థి విభాగం నాయకులు చైతన్య, పురుషోత్తం, రాఘవేంద్ర, విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున పురవీధుల గుండా ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ టిడిపి హయాంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో రాజధాని మూడు కార్లు పంటలు పండించే పంటలను సేకరించి టిడిపి నాయకులు రియల్ఎస్టేట్ ప్రాజెక్టు పెట్టాలని చేసిన దుర్మార్గపు పనికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెక్‌పెట్టి సరిదిద్దే కార క్రమంలో తలమునకలై ఉన్నారన్నారు. ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌ను కోల్పోయి రాష్ట్రంలో 55 శాతం ఆర్థిక వనరులను కోల్పోయి ప్రజలు అష్ట కష్టాలు పడుతున్న తరుణంలో అన్ని ప్రాంతాలు పురోగమణదిశగా దూసుకుపోవాలన్న ఉద్దేశ్యంతో వికేంద్రీకరణ బిల్లును తీసుకురావడం జిరిగిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో విశాఖపట్నం పరిపాలనా రాజధానిగాను, అత్యంత వెనుకబడిన ప్రాంతమైన కర్నూలులో హైకోర్టును అమరావతిలో అసెంబ్లీని కొనసాగించాలన్న జగన్ సంకల్పం రాష్ట్రం భవిష్యత్తు వడివడిగా ముందుకు పోతుందన్నారు. అయితే ఇలాంటి మంచి కార్యక్రమాలు తమ అధినేత జగన్ కొనసాగిస్తుంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కృత్రిమమైన ఉద్యమాల పేరుతో పాదయాత్రలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. శ్రీభాగ్ వడంబడిక నివేదిక మేరకు రాయలసీమ ప్రాంత వాసులందరికి అన్ని విదాలా వెసులుబాటు కలిగి అభివృద్ధి మంత్రానికి దగ్గరఅవుతామన్నారు. ప్రస్తుత ముఖ్య మంత్రి జగన్ హంద్రీనీవా, గా లేరు, నగరి, తెలుగుగంగ, పోతి రెడ్డిపాడు వంటి భారీ ప్రాజెక్టుల నుంచి ప్రజలకు, రైతులకు నీరు అంది స్తూ ఈ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా అహర్నిషలు కృషి చేస్తున్నా డన్నా రు. ప్రతిపక్ష పార్టీ నేతలు అభివృద్ధికి సహకరించి ప్రజల ఆశీసులు పొందా లని ఇలా విమర్శలు చేయడం తగదని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో పరికి నజిమున్నిసాసాదిక్, వైస్ చైర్మెన్‌లు కొమ్ము గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు జిలాన్, మురళి, ఎస్‌కే వలి, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో వికేంద్రీకరణ ర్యాలిలో పాల్గొన్న ఎమ్మెల్యే

# తాడిపత్రి ప్రజలకు నీరు అందించాల్సిందే - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

తాడిపత్రి ప్రజలకు నీరు అందించాల్సిందేనని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పెన్నానదిలో నీటి ప్రవాహంతో లోనికి పడిపో యిన బోర్లు వెలికి తీతపనులు ముమ్మరం చేశారు. కొట్టుకపోయిన పైపుల స్థానంలో కొత్త పైపులు ఏర్పాటు చేస్తామన్నారు, పట్టణ ప్రజలకు తాగు నీరు అందించే విషయంలో లక్షల రూపాయలు ఖర్చుకు వెనుకాడబోమని మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా తాగునీరు అంది ంచే బాధ్యత తానే తీసుకుంటానన్నారు. అవసరమైతే సొంత డబ్బుల తోనైనా ఖర్చు పెట్టి ప్రజలకు తాగునీరు అందచేయాలని ఒక మంచి స్వభా వంతో ముందుకు వస్తు న్నామని దీనిక పాలకమండలి నుండి ప్రజల శ్రేయస్సు కోసం మద్దతు కోరుతు న్నామని తెలిపారు. ముఖ్యంగా ఈ తాగునీటి సమస్య రావడానికి కారణం వరద తాకిడికి తట్టుకోలేక పైపులు కొట్టుకపోయాయని ప్రజలకు మంచినీరు అందించేందుకు మున్సిపాలిటీకి ఎన్నో ఏళ్లుగా వేసిన మోటర్లు పైపులైన్లు కొట్టుకుని పోవడంతో సొంత నిధులతో ఈ కార్యక్రమం చేపడు తున్నా మన్నారు. ముఖ్యంగా గండికోట నుండి వచ్చే పైపులను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టారని దీంతో ఆరు రోజులుగా ప్రజలకు మంచి నీరు లేక తీవ్ర అవస్తలు పడ్డారన్నారు. టిడిపి కౌన్సిలర్లు గండిపడిన ప్రదేశా న్ని పరిశీలించి మరమ్మతులు పూర్తి చేసినా నీరు ఎందుకు వదలడం లేదో అని కౌన్సిలర్లు వాపోయారు. జె.సి మాట్లాడుతూ ఎక్కడాలేని విధంగా తాడిపత్రి మున్సిపాలిటీలో ఈ విధంగా జరుగుతోందని ఇలా జరగడం దౌర్భాగ్యమన్నారు. కేవలం ము న్సిపాలిటీలో మమ్ముల్ని గెలిపించినం దుకే ప్రజల మీద కక్ష తీర్చుకుంటున్నారని వివాదం సమిసిపోయిందనే లోపే గుర్తుతెలియని వ్యక్తులు పైపులై న్‌కు వీరాపురం వద్ద గండి కొట్టారని తన ప్రత్యర్థులే ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన తెలియచేశారు. నీళ్ల ప్రభావంతో పూడిపోయిన మోటర్లకు వెలికితీసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అవస రమైతే సొంత నిధులతో తాడి పత్రి ప్రజలకు నీరు అందించే బాధ్యత నాది అని ఆయన తెలి యచేశారు. ప్రస్తుతం లక్ష రూపాయలు వెచ్చించి కొత్త మోటర్లు యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేశామని 40 ఏళ్లుగా జె.సి కుటు ంబాన్ని అందరిస్తూ వస్తున్నారని వాళ్లకు మంచినీరు అందంచలే కపోతే నా జన్మకు సార్థకత ఏవిధంగా చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్ని లక్షలు ఖర్చు అయినా ప్రజలకు తాగునీరు అందిస్తామని ఆయన హామి ఇచ్చారు. మంచి ఎక్కడ జరుగుతుంది అనుకుంటే అక్కడే ఓటు వేయాలని జె.సి తెలిపారు.


పెన్నానదిలో పైపులను పరిశీలిస్తున్న జె.సి

# ఇసుక, మద్యం మాఫియా ద్వారా నిలువుదోపిడీ చేస్తున్న అధికార పార్టీ ప్రభుత్వం

## - సిపిఐ సత్యసాయి జిల్లా సమావేశంలో ధ్వజమెత్తిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్యలు

కదిరి, నవంబర్ 22, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి అధికార పార్టీకి చెందిన వైకాపా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు, మద్యం, ఇసుక మాఫియా ద్వారా ప్రజా ధనాన్ని నిలువుదోపిడీ చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్యలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక అత్తార్ రెసిడెన్సీ హల్‌లో మంగళవారం సత్యసాయి జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శి వేమయ్యయాదవ్ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలన, బిజెపి కేంద్ర పాలనలో ప్రజలపై మోయలేని పెనుభారాలు మోపుతూ పదేపదే బాదుడేబాదుడు అన్న నానుడితో విశృంఖలమైన పాలనను కొనసాగిస్తున్నాయన్నారు.

ఈ ప్రభుత్వ ఆగడాలను నిరసిస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దంచుడే దంచుడన్న నినాదంతో ప్రజల మద్దతు కూడగట్టుకుని ప్రభుత్వంపై రాజీలేని పోరాటానికి తాము సిద్ధం అవుతున్నామన్నారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో 8844 ఎకరాల భూమిని దర్జాగా రాష్ట్ర ముఖ్యమంత్రి మేనల్లుడికి అతి కారుచౌక ధరతో దారాదత్తం చేయడం వీరి భూ దందా భాగోతానికి ప్రత్యక్ష నిదర్శనం అని ఘాటుగా విమర్శించారు. వైకాపా ప్రభు త్వ పాలకులు దోచుకున్నవారికి దోచుకున్నంత మహదేవ అన్న చందాన వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇసుక, మద ్యం మాఫియాలు ముఖ్యమంత్రి కనుసన్నలలో దోపిడీ చేస్తూ ప్రజలను తీవ్ర కష్టాల పాలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి తన సొంత బ్రాండ్ల మద్యం విక్రయాల ద్వారా వేల కోట్ల రూ పాయలను కొల్లగొడుతూ ప్రజల నెత్తిన శఠగోపం పెడుతు న్నారన్నారు. ప్రతి రోజూ 10 వేల కోట్లు రూపాయలు మద్యం విక్ర యాల నుంచి వచ్చే లాభా లు ముఖ్యమంత్రి ఇంటికి చేరు తోందని ఆరోపించారు. రాష్ట్రం లో రైతుల పరిస్థితి అత్యంత దయ నీయంగా ఉందని అతి వృష్టి, అనావృష్టితో రైతులు పం డించిన వేరుశనగ, కంది పంట లు తీవ్రంగా నష్టపోయి రైతులు రోడ్డున పడ్డారనా న్నరు. కనీసం రైతులు పంటలు పెట్టడానికి కూడా చిల్లి గవ్వ కూడా లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచడానికి దేశవ్యాప్తంగా రైతులు, కార్మికులు పోరాటా లు చేయడానికి సమాయత్తం అవుతున్నారంటే ఇందకు వారు తలదిం చుకోవాలని తీవ్ర స్థాయిలో మండిప డ్డారు. డిసెంబర్ 12న సిపిఐ ఆధ్వర్యం లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో రైతాంగ సమస్యలపై పోరాటాలు చేయడానికి రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయా దవ్, చేనేత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింకా చలపతి, సిపిఐ నాయకులు ఆంజనే యులు, బయ న్న, సిపిఐ కార్య దర్శి కదిరప్ప, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సురేంద్రచౌదరి, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వల్లం రాజేంద్ర, ఉపేంద్ర, సిపిఐ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సిపిఐ జిల్లా సమావేశంలో మాట్లాడుతున్న రామక్రిష్ణ, రామచంద్రయ్యలు

## బ్యాంకు సేవలపై అవగాహన

తాడిపత్రి, ప్రభాతవార్తః సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ పవన్ కుమార్ తెలిపారు. బ్యాంకు ఆవరణంలో మంగళవారం సైబర్ నేరాలపైనా, బ్యాంకు సేవలపైనా, బ్యాంకు అంబుడ్స్‌మెన్ సేవలపైనా ఖాతాదారులకు అవగా హన కల్పించారు. ప్రజలు పొదుపు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకు సిబ్బంది పేరిట వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించి తమ వ్యక్తిగత వివరాలను చెప్పి మోసపోవద్దని తెలిపారు. సైబర్ మోసాలకు గురయ్యామని తెలిసిన వెంటనే ఖాతాదారులు ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకొని రావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో శ్రీవాణి స్కూల్ ప్రిన్సిపాల్ బాలస్వామి, అసిస్టెంట్ మేనేజర్ ఇర్ఫాన్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న బ్యాంకు అధికారులు

## కన్నులపండువగా శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి తెప్పోత్సవం

### - హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

కార్తీకమాసం పురస్కరించుకుని పట్టణ సమీపంలోని పెన్నా నది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలిం గేశ్వర స్వామి తెప్పోత్సవ కార్య క్రమానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, యువ నాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా అర్చకులు వారికి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారు పూజల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధ ర్‌శర్మ, శంకరయ్యశర్మ, గిరిశర్మ, నందుస్వామి, తదితరులు శ్రీబుగ్గ రామ లింగేశ్వరస్వామి, శ్రీరాజరా జేశ్వరి అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన తెప్పపై శివపార్వ తుల ఉత్సవ వి గ్రహాలను వుంచి తెప్పోత్సవ కార్యక్రమాన్ని పెన్నా నదిలో కన్నులపండువగా నిర్వహించారు. అధిక సంఖ్య లో భక్తులు ఆలయం వద్దకు చేరుకుని తెప్పో త్స వ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఆయన తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డిలను శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందచేసి అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొలిశెట్టి ఆంజనేయులు, సభ్యులు రమేష్, అంబటి రాఘవేంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


తెప్పోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి

## ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న కార్పోరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

తాడిపత్రిరూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణం, మండలంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడు పు తున్న ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తహ శీల్దార్ మునివేలుకు ఎబివిపి ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అంద చేశారు. ఈ సందర్భంగా ఎబివిపి నగర కార్యదర్శి హరి నారాయణ మాట్లాడుతూ పట్ట ణ, రూరల్ ప్రాంతాల్లోని పాఠశాలలకు వసతి గృహాలకు అనుమతి లేకపో యినా వసతి గృహాలు నిర్వహిస్తూ వారికి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించకుండా నాశిరకం భోజనం పెడుతూ వేలకు వేల రూపాయలు వసూలు చేస్తూ లాభార్జనే ధ్యేయంగా నిర్వహిస్తు విద్యార్థులను అనారోగ్యానికి గురి చేస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. కావునా స్పందించి ఇటువంటి పాఠశాల లపై చర్యలు తీసుకోవాలని వారు తహశీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు భూపాల్, జిల్లా సోషియల్ మీడియా కన్వీనర్ రాజు, నాయకులు తిరుమల, హాజి, ఆది, తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎబివిపి నాయకులు

## అంగన్‌వాడి కేంద్రాల సందర్శన

యాడికి, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలో మంగళవారం సర్పంచు తలారి అరుణనాగేష్, సచివాలయం ఉద్యోగులు పలు అంగన్ వాడి కేంద్రాలను సందర్శించారు. రాయలచెరువు గ్రామంలోని నెంబర్ 2,4,6 అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించి హాజరు పుస్తకాలు, గుడ్లు పరిశీలించారు. పిల్లలు, గర్భవతులకు అందచే స్తున్న పోషకాహారం గురించి మధ్యాహ్న భోజనం గురించి కార్య కర్తలు, ఆయాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు దేవుళ్లతో సమానమని వారి బాగోగులు క్షేత్రస్థాయిలో నిర్వహించే అదృష్టం మీకు దక్కడం మీరు గర్వపడే విషయ మన్నారు. అలాగే అంగన్‌వాడి కేంద్రాలను నిర్వహించేలా తగు ప్రణాళికలు రచించుకోవాలని పలు సూచనలు, సలహాలు సర్పంచు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు, కార్యదర్శి రామిరెడ్డి, మహిళా పోలీసు రమాదేవి, సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.


గర్భవతికి గుడ్లు అందచేస్తున్న సర్పంచు

## సినిమాటీజర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, నవంబర్ 22, ప్రభాతవార్త : దోస్తాన్ సినిమా టీజర్‌ను మంగళ వారం కదిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి చేతుల మీదుగా టీజర్‌ను విడుదల చేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ కదిరి నియోజకవర్గ పరిధిలోని బేరిపల్లికి చెందిన సూర్య నారాయణ దోస్తాన్ సినిమా దర్శకుడు, నిర్మాతగా వ్యవహరించి మంచి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న సందర్భంగా ఆయనను అభినందించారు. ఇలాంటి సినిమా రంగాల్లో కదిరి ప్రాంతానికి చెందినవారు ముందడుగు వేసి 10 మందికి ఉపాధి కల్పించే దిశగా ఇలాంటి ప్రయత్నాలు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని మంచి సినిమాలు తీసి ప్రేక్షకాదరణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టెంపుల్ డైరక్టర్ సంజయ్‌బాబు, జనార్ధన తదితరులు పాల్గొన్నారు.


సినిమాటీజర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

## అధినేతను కలిసిన యువనేత జగలేటి మహేష్

అమడగూరు, నవంబర్ 22 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును మండలానికి చెందిన యువనేత జగలేటి మహేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని టిడిపి పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు, ఎంపి రామ్మోహన్‌నాయుడు, తేదేపా నాయ కురాలు గౌతు శిరీష తదితర లను జగలేటి మహేష్ ప్రత్యేకంగా కలిశారు. పార్టీ పటిష్టత, పూర్వ వైభవానికి యువత ఎంతైనా అవసరమని, మరింత ఉత్సాహంగా యువత పార్టీ కోసం పని చేయాలని చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేసి నట్లు తెలిపారు. పార్టీ అధినేత సూచనల మేరకు పుట్టపర్తి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థ విజయానికి తాము శక్తివంచ నలేకుండా కృషి చేస్తా మని జగలేటి స్పష్టం చేశారు. మాకు ఎటువంటి వ్యక్తిగ త అజెండా లేదని పుట్టపర్తిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించడమే తమ ఏకైక లక్ష్యంగా పనిచేస్తామని ఈ విషయాన్ని పార్టీ అధినేత వద్ద చెప్పామన్నారు. అధినేత చంద్రబాబును కలిసిన వారిలో జగలేటి శ్రీనివాసులు, జగలేటి గుణశేఖర్ వున్నారు.


చంద్రబాబును కలిసిన జగలేటి మహేష్

## ప్రజా సమస్యలను అధికారులు వేగవంతంగా పరిష్కరించాలి - ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి

కదిరి టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త : ప్రజా సమస్యలను ఆయా శాఖల అధికారులు వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి తెలిపారు. ఇందు లో భాగంగా మంగళవారం ఎంపి పి అధ్యక్షతన మండల సర్వ సభ్యసమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ గత 3 నెలల క్రితం సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులు మళ్లీ ఈ రోజు ఎందు కు సమావేశానికి హజరు కాలేదో కారణం అడిగి తెలుసుకున్నారు. మూడు నెలలకు ఒక సారి నిర్వహించే సమావేశాలకు ఆయా శాఖల అధికారులు హజరు కాకపోతే ప్రజల సమస్యలు, వారి వసతి సౌకర్యాలను ఎలా పరిష్కరి స్తామో మీరే తెలపాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు కూడా తమ పంచాయితీల్లో నెల కొన్న సమస్యలను ఎప్పటిక ప్పుడు ఎంపిడిఓ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుధామణి, జడ్పిటిసి రాధాబాయి, వైస్ ఎంపిపి ఆనంద్‌నాయక్; ఈఓఆర్‌డి అంజినప్ప, సర్పంచ్ మణికంఠనాయక్‌తో పాటు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు వివిధ శాఖల అధికారులు హజరయ్యారు.


మాట్లాడుతున్న ఎంపిపి తోట

## కురబల బహిరంగసభను జయప్రదంచేయండి

ముదిగుబ్బ, నవంబర్ 22 ప్రభాతవార్త

ఈ నెల 27వతేదీన సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో కురబల బహిరంగసభను విజయవంతం చేయాలని ముదిగుబ్బ కురబ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కురబసంఘం నాయకులు నారాయణ స్వామి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 32 మండలాల్లోని కురబ సంఘం నాయకులు ఏకతాటిపైకి వచ్చి కురబల బహిరంగసభను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 27న ఉదయం 9 గంటలకు పుట్టపర్తిలోని సత్యమ్మ దేవాలయం వద్ద నుండి సాయిఆరామం వరకు ర్యాలీ, బహిరంగసభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని కురబ కులస్తులు అందరూ హాజరై విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు సామకోటి ఆదినారాయణ హాజరవుతారని వారి పిలుపు మేరకు కురబలు హాజరై తమ ఐకమత్యాన్ని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కురబనాయకులు చెన్నప్ప, మంజు, దిల్లే నారాయణస్వామి, కంటగారి నారాయణస్వామి, మర్తాడు సత్తి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా సాధనకై ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

ప్రత్యేక హోదా సాధనకై ఈ నెల 26న తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వరుణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలు, సెంట్రల్ యూని వర్సిటీకి నిధులు, పోలవరం ప్రాజెక్ట్, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతి రేకిస్తూ ఎస్ఎఫ్ఐ మరియు విద్యార్థి యువజన సంఘాల జెఏసి ఆధ్వ ర్యంలో ఈ నెల 26న ఢిల్లీ నడిబొడ్డున పార్లమెంట్ మార్చుఫాస్ట్‌కు వేలాదిగా రాష్ట్ర ప్రజలు, విద్యార్థులు, యువత తరలిరా వాల న్నారు. మన హక్కులు కాలరాస్తున్న మోడి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైయినా ప్రత్యేక హోదా సాధించుకునేందుకు రాష్ట్రంలోని విద్యార్థులు, యువత, అన్ని రాజకీయ పార్టీల నాయకులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.


మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## ప్రధానమంత్రి ఆవాస్‌యోజన గృహాలను వేగవంతం చేయండి



మాట్లాడుతున్న హౌసింగ్ డిఇ. శ్రీమన్నారాయణ

యల్లనూరు, నవంబర్ 22 ప్రభాతవార్త

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాలను వేగవంతం చేయాలని హౌసింగ్ డిఇ శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో విఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన అనేది సమాజంలోని బలహీన వర్గాలకు అవసరమైన అందించడమే లక్ష్యంగా కలిగిన ఒక ప్రభుత్వ పథకమ న్నారు. వాటిని సంబ ంధించిన గృహాల పనులు వేగవంతం చేయాలని సూచిం చారు. ఈ కార్యక్ర మంలో తహశీల్దార్ రమాదేవి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రామ చంద్రారెడ్డి, ఇఒఆర్‌డి విజయశేఖరనాయుడు, హౌసింగ్ ఎఇ సుప్రజ, విఆర్ఓ లు భీమరామే శ్వర్‌రెడ్డి, హేమలత, వినోద్, గౌతమ్, సరళ, పంచా యతీ కార్య దర్శులు గీత, ఉమాదేవి, కృష్ణవేణి, స్నేహ, సజాత, సచివాల యం సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి

ఓబుళదేవరచెరువు, నవంబర్ 22, ప్రభాతవార్త : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సత్యసాయి జిల్లా బిజెపి ప్రధాన కార్య దర్శి, ఓడిసి మండల బిజెపి ఇన్ చార్జ్ కరంశీ భాస్కరనాయక్ మంగళ వారం మర్యాదపూర ్వకంగా కలిశారు. సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలకు హజరైన కిషన్‌రెడ్డిని మర్యాద పూర ్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి దుశ్శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా పుట్టపర్తిని పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు పోవాలని ఆయనకు తెలిపారు. అంతే కాక విరివిగా నిధులను మంజూరు చేసి ఈ ప్రాంతాన్ని పర్యాటకులకు అనుకూలించే విదంగా తీర్చిదిద్దాలని కోరారు.


కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న సత్యసాయి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి

## ద్విచక్రవాహనం చోరీ

ముదిగుబ్బ, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌కు కూతవేటు దూరంలో వున్న పాతమ సీదు వీధిలో నివాసం వుంటున్న వాచ్ మెకానిక్ రియాజ్‌కు చెందిన ద్విచక్ర వాహనం సోమవారం రాత్రి చోరీకి గురైంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు ప్రతి రోజు ఎప్పటిలాగే తన ఫ్యాషన్‌ప్రో బైకును తన ఇంటి ముందు పార్కింగ్ చేశానన్నారు. అయితే తాను ఉదయం లేచి చూసేసరికి వాహనం కనిపించక పోవడంతో చోరీకి గురైందని తెలిసింది స్థానిక ముదిగుబ్బ పోలీసుస్టే షన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హేమంత్‌కుమార్ తెలిపారు.


చోరీకి గురైన ద్విచక్రవాహనం

## మంచులింగ రూపంలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆల యంలో స్వామివారు మంగళవారం మంచులింగ రూపంలో భక్తులకు దర్శన మిచ్చారు. కార్తీకమాసం పురస్కరించుకుని ఉదయం స్వామి వారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మ, చక్రిస్వాము లు అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని మంచులింగ రూపంలో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరా జేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు.


శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని మంచులింగంగా అలంకరించిన దృశ్యం

## అయ్యప్పస్వామి భక్తులకు అన్నదానం వితరణ చేసిన తహశీల్దార్

ఓబుళదేవరచెరువు, నవంబర్ 22, ప్రభాతవార్త : మండలం పరిధిలోనియం కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ ్యప్పస్వామి సన్నిధిలో మంగళవారం తహశీల్దార్ శ్రీధర్ మాల ధరించిన అయ్యప్పస్వామి భక్తులకు అన్నదానం వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా 200 మంది దీక్షదారులకు అన్నదానం ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో అయ్యప్ప దీక్షాదారులకు తమ వంతు వితరణగా అన్నదానం ఏర్పాటు చేయడం వల్ల వారి ఆశ్శీలు పుష్కలంగా ఉంటాయన్నారు. ప్రతి ఒక్క సేవాపరుడు హితోదికంగా తమకు తోచిన విదంగా భగవంతుని సేవలో ఉన్నవారికి తమ వంతు సేవలు చేస్తే పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సిఎస్‌డిటి రమాదేవి, సర్వేయర్ వినోద్‌కుమార్, విఆర్‌ఓలు రమణ, నరసింహులు, సుధాకర్, శివప్ప, విఆర్‌ఏలు రంగప్ప, సిఓ విశ్వనాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ కార్యాలయం నిర్మాణానికి విరాళం

పెద్దవడుగూరు, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయం నిర్మాణానికి ఎన్ఆర్ఐ వి.భాస్కర్‌రెడ్డి సోమవారం లక్ష రూపాయల విరాళాన్ని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డికి మంగళవారం అందచేశారు. పెద్దవడుగూరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఈ విషయాన్ని అమెరికాలో స్థిరపడిన పెద్దవడుగూరుకు చెందిన ఎన్ఆర్ఐ వి.శ్రీరామిరెడ్డి కుమారుడు వి.భాస్కర్‌రెడ్డికి సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి తెలియచేయగా తనవంతు సాయంగా లక్ష రూపాయల నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి కుటుంబసభ్యులు బాలకృష్ణరెడ్డి, శివానందరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సిపిఐ నాయకులు లింగన్న, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించిన మేజర్ పంచాయితీ సర్పంచ్ వరలక్ష్మి

ఆత్మకూరు, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం అమలు పరుస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆత్మకూరు సర్పంచ్ ఎగ్గిడి వరలక్ష్మి మంగళవా రం పరిశీలించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని, ప్రభుత్వం ప్రకటించిన కొత్త మోనూ ప్రకారం భోజనం అందించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు అభివృద్ధి కోసం ఎన్నో సేవలు చేస్తున్నారని, అందులో జగనన్న గోరు ముద్ద కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టారు. శక్తిని అందించు ప్రోటీన్లు విలువలు గల ఆహారం అందించాలన్నారు. అనంతరం స్కూలుల్లో జరుగుతున్న సైన్స్ ఎగ్జి బిషన్‌ను సందర్శించారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ వస్తువులును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యంపిపి నరసింహరెడ్డి, హెచ్ఎం రాఘవ య్య, పంచాయితీ కార్యదర్శి శైలజ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజనమును పరిశీలిస్తున్న సర్పంచ్ వరలక్ష్మి

## పద్మవాణి హైస్కూల్‌లో ప్రతిభ పోటీలు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలోని విజయనగర్ కాలనీలోని పద్మవాణి హైస్కూల్ లో కరస్పాండెంట్ జి.నాగపీరయ్య ఆధ్వర్యంలో ఖురాన్ కంఠస్త సురాల ప్రతిభ పోటీలను నిర్వహించారు. దాదాపు వంద మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. తాడిపత్రి పట్టణ ఖాజీ సర్కార్ సయ్యద్ అహమద్‌బాష, సయ్యద్‌హబీబ్‌ఖాద్రి, హుస్సేన్‌అష్రఫీ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఇందులో నర్సరీ నుండి ఎల్‌కెజి, యుకెజి ఏ గ్రూప్, 1 నుండి 7వ తరగతి విద్యార్థులు ఈ గ్రూపుగా విభజించి పోటీలు నిర్వహిం చారు. గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా పద్మవాణి హైస్కూల్ కరస్పాండెంట్ జి.నాగపీరయ్య మాట్లాడుతూ పిల్లలు ఎంతో ఉత్సాహంతో పాల్గొనడం సంతోషంగా వుందన్నారు. బహుమతులు అందచేయడానికి ముఖ్యఅతిథులుగా వచ్చిన వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


బహుమతులు అందచేస్తున్న దృశ్యం

## సాఫిగా కొనసాగిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ

బుక్కరాయసముద్రం, నవంబర్ 22 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని 19 గ్రామ పంచాయితీల్లో ఉపాది హామీ పథకం కింద 2020-21 ఏప్రిల్ నెల నుంచి మార్చి 2020-22వరకు జరిగిన ఉపాది హామి, అనుబంద శాఖల పనులకు అయిన ఖర్చులు రూ.34,45 కోట్లు ఖర్చుకు సంబందించిన వివరాలు మంగళవారం మండల పరిషత్ కార్యలయం ఆవరణంలో ప్రజావేదిక నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా ఎంపిపి సునీత, జడ్పిటీసి నీలం భాస్కర్, బుక్క రాయసముద్రం గ్రామసర్పంచు పార్వతి, ద్వామా అద నపు పిడిసుధాకర్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ అదికారి రమణరెడ్డి ఎంపిడిఓ తేజో త్స్న ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ వారిగ ఉపాదిహామి పనులగురించి సమీక్షించారు. వివరాలు ఇలా ఉన్నాయి ఉపాదిహామి పనుల్లో చిన్న చిన్న లోపాలను గుర్తించడం జరిగిందన్నారు. మేట్లు హాజరుపట్టికలు, కూలీల హాజరు పట్టికలు పనులు జరిగిన చోట అంచనా పనుల బోర్డుల ఏర్పాటు పలు అంశాల పై ప్రజావేదికలో పరిశీలించారు. చెల్లించవలసిన బిల్లు కంటే ఎక్కవ చెల్లించినందుకు 30,000 జరిమానం, రికవరీ అమౌంట్ 2,18,660 చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎపిడి అనురాధ, పసులూరు సర్పంచు కల్పనరెడ్డి, ఎపివోలు, స్టేట్ రిసోర్స్ పర్సన్ విజయభాస్కర్, టెక్నికల్, ఫీల్డ్ అస్సిస్టెంట్స్, ప్రజా ప్రతి నిదులు శాంతులు సామాజిక తనిఖీ డిఆర్పీ బృందం తదితిరులు పాల్గొన్నారు.


ప్రజావేదికలో పాల్గొన్న అదికారులు

23-11Pg10:Layout 1 23/11/22 9:42 PM Page 1



# మూడో టి20మ్యాచ్ టై

# సిరీస్ భారత్ కైవసం






**నేపియర్(న్యూజిలాండ్):** న్యూజిలాండ్ జట్టుతో జరిగిన మూడో టి20 మ్యాచ్ టైగా ముగిసింది. నేపియర్ వేదికగా జరిగిన ఈమ్యాచ్‌లోముందు బ్యాటింగ్‌చేసిన కివీస్‌జట్టు 19.4 ఓవర్లలో 160 పరుగులకు ఆలౌట్‌కాగా వర్షం కారణంగా మ్యాచ్‌నిలిచిపోయే సమయానికి భారత్ తొమ్మిది ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 75 పరుగులు చేసింది. ఎంతకూ వర్షం తగ్గకపోవడంతో

## భారీ వర్షం మ్యాచ్‌కు అడ్డంకి

డక్‌వర్త్‌లూయిస్ నిబంధనల ప్రకారంభారత్ విజయానికి 76 పరుగులు అవసరం కాగా మ్యాచ్‌టైగా ముగిసిందని అంపైర్లు ప్రకటించారు. తొమ్మిదో ఓవర్ చివరి బంతికి న్యూజిలాండ్ మిస్‌ఫీల్డింగ్ కారణంగా సింగిల్‌రావడంతో భారత్ మ్యాచ్‌ను టైగా ముగించగలిగారు. 8.6 ఓవర్లలో మిస్ ఫీల్డింగ్ తమ ఓటమికి కారణమయిందని మ్యాచ్ అనంతరం మిచెల్ శాంట్నర్ అన్నాడు. వర్షం పడితే ఎన్నిపరుగులు అవసరమనే విషయమై తమకు అవగాహనలేదని కివీస్ క్రికెటర్ అన్నాడు. మరో వికెట్‌పడితే మ్యాచ్ మావైపే ఉండేదన్నాడు. అంతకుముందు బ్యాటింగ్‌లో కాన్వే 49 బంతుల్లో 59, గ్లేన్‌ఫిలిప్స్ 33 బంతుల్లో 54తో రాణించడంతో 15 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 129 పరుగులుచేసిన కివీస్ సులువుగా 180 పరుగులుచేసింది.

చివరిలో మహ్మద్‌సిరాజ్, అర్షదీప్‌సింగ్ చెలరేగడంతో 160 పరుగులకే ఆలౌట్ అయింది. సిరాజ్, అర్షదీప్ చెరోనాలుగు వికెట్లుతీసారు. 161 పరుగుల లక్ష్యంతో బరిలోకి వచ్చిన భారత్ 2.5 ఓవర్లలో 21పరుగులకే మూడు వికెట్లు నష్టపోయింది.

జట్టుస్కోరు 60 పరుగులవద్ద సూర్య 13పరుగులకే ఔట్ కావడంతో భారత్ ఇబ్బందుల్లోపడింది. వికెట్లు పడుతున్నా కెప్టెన్ హార్ధిక్ పాండ్య 18 బంతుల్లో 30 పరుగులుచేసి నాటౌట్‌గానిలిచాడు. దీపక్ హుడా తొమ్మిదిపరుగులుచేసాడు.

తొమ్మిది ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 74 పరుగులుచేసింది. అప్పుడే వర్షంకురవడంతో మ్యాచ్ నిలిచిపోయింది. తొలి టి20 వర్షం కారణంగారద్దుకావడం, మూడోటి20 డక్‌వర్త్ లూయిస్ నిబంధనలతో టైగా ముగియడం, రెండో టి20లో 65 పరుగులతేడాతో విజయం సాధించిన భారత్ సిరీస్‌ను 1:0తో కేవసంచేసు కుంది. చివరి ఓవర్‌లో భారత్ ఒక్కపరుగు తక్కువచేసినా సిరీస్ సమం అయ్యేది.



## సౌదీచేతిలో అర్జెంటీనా ఓటమి

### లియోనల్‌మెస్సీ గోల్‌చేసినా తప్పని షాక్

**దోహా:** ఫిఫా ప్రంచకప్ 2022 పోటీల్లో హాట్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగిన లియోనల్‌మెస్సీ సార్థ్యంలోని అర్జంటీనాకు ఊహించని షాక్ ఎదురయింది టోర్నీ ఆరంభ మ్యాచ్‌లోనే ఆజట్టుకు ప్రపంచ 51వ ర్యాంకర్ సౌదీ ఆరేబియా షాక్ ఇచ్చింది. లుసాలీ స్టేడియంలో మంగళవారంజరిగిన మ్యాచ్‌లో సౌదీ జట్టు 2:1 తేడాతో అర్జంటీనాను ఓడించింది. ఫుట్‌బాల్‌చరిత్రలోనే అర్జంటీనాపై సౌదీ అరేబియాకు ఇదే తొలి విజయం. ఈమ్యాచ్‌కుముందు ఇరుజట్లు నాలుగుసార్లుపోటీపడినా రెండుసార్లు అర్జంటీనా గెలిచింది. రెండుమ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఇక అర్జంటీనా స్ట్రైకర్ లియోనల్ మెస్సీ మెరిసినా ఆజట్టుమాత్రం విక్టరీ సాధించలేకపోయింది. గ్రూప్‌సిలోభాగంగాజరిగిన ఈమ్యాచ్‌లో అర్జంటీనా విజయం సాధిస్తే ఇటలీ రికార్డునుసమంచేసింది. 2019నుంచి తాజా మ్యాచ్‌వరకూ వరుసగా 36 మ్యాచ్‌లు గెలిచిన అర్జంటీనా చివరకు తమకంటే తక్కువస్థాయి ఉన్న సౌదీచేతిలో ఓడింది. మ్యాచ్ ప్రారంభం అయిన తొమ్మిదవ నిమిషంలోనే అర్జంటీనా గోల్‌కొట్టింది. దిగ్గజప్లేయర్ లియోనల్ మెస్సీ పెనాల్టీకిక్‌ను గోల్‌గా మలిచి అర్జంటీనా ఖాతాతెరిచాడు. తర్వాతకూడా పూర్తి పట్టుసాధించిన అర్జంటీనా ఫస్టాఫ్‌లో 1:0తో లీడ్‌లోనిలిచింది. సెకండాఫ్‌లో సౌదీ గట్టి ప్రతిఘటన ఇచ్చింది. 467వ నిమిషంలో సౌదీ ప్లేయర్ అల్‌షెహ్రీ గోల్‌కొట్టి స్కోరును సమంచేసాడు. 57వ నిమిషంలో సౌదీప్లేయర్ సలీమ్ ఆల్ దవాసరి మరోగోల్‌కొట్టి 2:1తో ఆధిక్యం తెచ్చాడు. తర్వాత అర్జంటీనా ఎంత చేసినా సౌదీ ఆటగాళ్లు ఛాన్స్ ఇవ్వలేదు. సౌదీ డిఫెన్స్ కట్టడిచేసింది. గోల్‌చేసే ఛాన్స్ ఇవ్వలేదు. ఈమ్యాచ్‌లో మెస్సీగోల్‌ద్వారా ప్రపంచకప్‌లోక్రిస్టియానో రొనాల్డో గోల్స్‌ను సమంచేసాడు. రోనాల్డో ఏడుగోల్స్‌చేసాడు. 2006నుంచి ప్రపంచకప్ ఆడుతున్న మెస్సీకి ఇది 20వ ప్రపంచకప్‌మ్యాచ్. అర్జంటీనా తదుపరి మ్యాచ్ ఆదివారం మెక్సికోతో ఆడుతుంది.

## టి20 విజేతకు వన్డేసిరీస్ ఓటమి పరాభవం

### మూడు వన్డేలను క్లీన్‌స్వీప్‌చేసిన ఆస్ట్రేలియా





**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ విజేత ఇంగ్లండ్ ఆస్ట్రేలియా పర్యటనను ఓటమితో ముగించింది. టి20 ప్రపంచకప్‌కోసం వచ్చిన ఇంగ్లండ్ టి20 సిరీస్‌తోపాటు టి20 ప్రపంచకప్‌ను గెలిచింది. కానీ మూడు వన్డేసిరీస్‌లో మాత్రం ఘోరపరాజయం చవిచూసింది. మూడు మ్యాచ్‌ల్లో చిత్తుగాఓడింది. మూడు వన్డేల్లో ఆస్ట్రేలియాకు కనీసపోటీ ఇవ్వలేకపోయింది. మంగళవారం జరిగిన చివరి వన్డేలో సమిష్టిగా విఫలం అయిన ఇంగ్లండ్ డక్‌వర్త్‌లూయిస్ పద్దతిలో 221 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలయింది. ఈమ్యాచ్‌కు వర్షం అంతరాయం కలగడంతో 48 ఓవర్లకు అంపైర్లు మ్యాచ్‌కుదించారు. టాస్‌ఓడి బ్యాటింగ్‌చేసిన ఆసీస్ 48 ఓవర్లలో ఐదు వికెట్లకు 355పరుగులుచేసింది. ఓపెనర్లుట్రావిస్ హెడ్ 130 బంతుల్లో 16 ఫోర్లు నాలుగు సిక్స్‌లతో 152చేస్తే, డేవిడ్ వార్నర్ 102 బంతుల్లో 8 ఫోర్లు రెండు సిక్స్‌లతో 106 పరుగులుచేసాడు. ఈ సెంచరీతో వార్నర్ రెండున్నరేళ్ల నిరీక్షణకు తెరపడింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలిస్టోన్ ఒక్కడే నాలుగు వికెట్లుతీసాడు. లియామ్‌డాసన్ ఒక వికెట్‌తీసాడు. లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ 31.4 ఓవర్లలో 142 పరుగులకు ఆలౌట్ అయింది. జేసన్‌రాయ్33, జేమ్స్ విన్స్ 22 టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ సక్సెస్‌తో ఆసీస్ 3:0తో సిరీస్‌ను కైవసంచేసుకుంది సెంచరీ హీరోట్రావిస్ హెడ్‌కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ దక్కగా డేవిడ్‌వర్నర్‌కు మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ లభించింది.

## ఐపిఎల్ వేలం తేదీ మార్చాలని

## బిసిసిఐపై ఒత్తిడి

**కోచ్చి:** ఐపిఎల్‌ఫ్రాంచైజీలు మినీవేలానికి సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే ఆటగాళ్ల రిటైన్, రిలీజ్ ప్రక్రియను పూర్తిచేసిన పది ఫ్రాంచైజీలు వేలంలో ఎవరిని సొంతంచేసుకోవాలనే విషయమై కసరత్తులుచేస్తున్నాయి. మినీవేలం డిసెంబరు 23న కొచ్చిలో జరుగనుండగా మెజార్టీ ఫ్రాంచైజీలు ఇపుడు వేలం తేదీని మార్చాలని బిసిసిఐని కోరనున్నాయి. 25న క్రిస్మస్ ఉండటంతోఫ్రాంచైజీలకు విదేశీ సహాయక సిబ్బంది 23వ తేదీ అందుబాటులోకి రారు. అందువల్ల వేలం తేదీ రీషెడ్యూలుచేయాలని ఫ్రాంచైజీలు బిసిసిఐని కోరతాయని సమాచారం. మినీ వేలం తేదీని మారిస్తే తమ సహాయక సిబ్బందిలో ఎక్కువగా అందుబాటులో ఉంటారని, ఫ్రాంచైజీలు చెపుతున్నాయి. వేలం తేదీ మార్పు విషయమై ఫ్రాంచైజీలు అభ్యర్థిస్తే బోర్డు సానుకూలంగా స్పందించే అవకాశం ఉంది. వేలాన్ని కాస్తముందుకానీ జనవరి తొలివరాంలోకానీ నిర్వహించాలని కోరుతున్నారు. ఐపిఎల్ వేలంలో సామ్‌కరన్, కేన్ విలియమ్సన్, బెన్‌స్టోక్స్, అలెక్స్ హేల్స్, ఆదిల్‌రషీద్ లాంటి స్టార్ ఆటగాళ్ల తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. ఇంగ్లండ్ టి20 ప్రపంచకప్ గెలవడంలో కీలకంగా ఉన్న సామ్‌కరన్‌కోసం ఫ్రాంచైజీల్లో పోటీ తప్పదు. 163 మందినిరిటైన్‌చేసుకున్న ఐపిఎల్ ఫ్రాంచైజీలు 85 మందిని వేలానికి విడుదలచేసాయి. గత ఏడాదిరెండురోజులు జరిగిన వేలం ఈసారి ఒక్కరోజులోనే జరుగుతుంది. వచ్చేసీజన్‌లో హోంగ్రౌండ్ అడ్వాంటేజ్ దేశీయ జట్లకు మేలుచేస్తుంది.

## టి20 ప్రపంచకప్‌కు ఇకపై 20 జట్లు పోటీ



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ మరోసారి వార్తల్లోనిలిచింది. వచ్చే టి20 ప్రపంచకప్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. 20 జట్లను నాలుగుగ్రూపులుగా వేరుచేసి టోర్నీని నిర్వహిస్తారు. ఐసిసి కొత్తఫార్మాట్ వివరాలను వెల్లడించింది. టి20 ప్రపంచకప్‌కోసం 12 జట్లు ఇప్పటికే బెర్తులు ఖరారుచేసుకున్నాయి. మిగిలిన 8 జట్లను రీజినల్‌క్వాలిఫయింగ్ మ్యాచ్‌ల ద్వారా ఎంపికచేస్తారు. 2021, 2022లోజరిగిన టి20 కప్‌ల్లో క్వాలిఫయర్ మ్యాచ్‌ల అనంతర ంసూపర్12 దశను నిర్వహించారు. వచ్చే టి20 టోర్నీలో మరో దశకూడా చేర్చారు. మొత్తం 20 జట్లను నాలుగు గ్రూపులుచేస్తారు. ఒక్కోగ్రూపులో తొలిరెండుస్థానాల్లోనిలిచినజట్లు సూపర్8 దశకు చేరతాయి. ఇక్కడినుంచి సిసలైన పోరు కొనసాగుతుంది. సూపర్ 8 స్టేజిలో ఎనిమిది జట్లు నాలుగేసి చొప్పున రెండుగ్రూపులుగా విడిపోయి తలపడతాయి. ఈ రెండుగ్రూపుల్లో తొలిరెండుస్థానాల్లోనిలిచినజట్లు సెమీస్‌కువెళతాయి. సెమీఫైనల్‌లో గెలిచేరెండుజట్లు ఫైనల్‌లో ఉంటాయి. ఇప్పటివరకూ 12 జట్లు బెర్తులు ఖరారుచేసుకున్నా, ఆతిథ్య దేశాలుగా వెస్టిండీస్, యుఎస్‌ఎలు తొలిరెండుస్థానాల్లో ఉన్నాయి. ఇటీవల ముగిసిన టి20 ప్రపంచకప్‌సూపర్12 స్టేజ్‌నుంచి టాప్ ఎనిమిదిజట్లు 2024 వరల్డ్‌కప్‌కు నేరుగాచోటు దక్కించుకున్నాయి. ఐసిసి టి20 ర్యాంకింగ్స్ ఆధారంగా ఆఫ్ఘనిస్తాన్ బంగ్లాదేశ్‌జట్లు కూడా ఈ టోర్నీలో స్థానం సాధించాయి. మిగిలిన 8 స్థానాలు కోసం జట్లను రీజినల్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లద్వారా ఎంపికచేస్తారు. మొన్నటి టి20 ప్రపంచకప్‌లో వెనుకబడ్డజట్లు మరికొన్ని జట్లు క్వాలిఫైరౌండ్‌లో పనితీరు ఆధారంగా టోర్నీకి ఎంపికవుతాయి.

# వాణిజ్యం


## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. చైనాలో మరోసారి కరోనా విస్తరణ, ఆసియా మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో దేశీయ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మరోవైపు చమురు ధరలు 90 డాలర్ల దిగువకు చేరడం కూడా సానుకూలంశంగా మారింది. అయినప్పటికీ గత మూడు రోజుల నష్టాలకు చెక్ పెట్టి సెన్సెక్స్ ఆరంభంలో లాభాలతో ట్రేడయింది. అదే ధోరణి రోజంతా పటిష్టంగా కొనసాగి చివరికి సెన్సెక్స్ 275 పాయింట్లు లాభపడి 61,419 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85 పాయింట్లు పెరిగి 18,244 పాయింట్ల వద్ద ముగిసింది. ఐటి, మెటల్, ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు దాదాపు అన్ని రంగాల సూచీలు లాభపడ్డాయి. రియాల్టీ రంగం ఒత్తిడిని ఎదుర్కొంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అల్ట్రాటెక్ సిమెంట్, గ్రాసిం ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, బిపిసిఎల్, కోటక్ మహీంద్రా బ్యాంకు, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 12 పైసలు పెరిగి రూ.81.67 వద్ద స్థిరపడింది. కేన్సర్ ఔషధం నిమిత్తం ఫైజర్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు గ్లెన్‌మార్క్ ఫార్మా వెల్లడించింది. దీంతో ఈ సంస్థ షేరు 2.68 శాతం పెరిగి రూ.422.70 వద్ద నిలిచింది. పేటిఎం షేరు విలువ మంగళవారం కూడా 11.44 శాతం క్షీణించి రూ.475.55 వద్ద నిలిచింది. భవిష్యత్తులో జియోఫైనాన్స్ నుంచి ఫిన్‌టెక్ సంస్థలు తీవ్ర పోటీ ఎదుర్కొనే అవకాశం ఉందన్న వార్తలే ఈ నష్టాలకు కారణమనినిపుణులు వెల్లడించారు.




## ఒటిటిలకు లైసెన్స్ ఉండాలి: కోయ్

**న్యూఢిల్లీ, నవంబరు 22:** వాట్సాప్, సిగ్నల్, టెలిగ్రామ్ వంటి కమ్యూనికేషన్ ఒటిటిలకూ లైసెన్స్ ఉండాలని టెలికం ఆపరేటర్ల సంఘం కోయ్ కోరింది. ఆయా కమ్యూనికేషన్ సర్వీసులు టెలికం కంపెనీలకు పరిహారం చెల్లించేలా నిబంధనలు ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టెలికం ముసాయిదా బిల్లు రూపకల్పనలో భాగంగా ఒటిటి కమ్యూనికేషన్ సేవలను ఎలా నిర్వచించాలన్న దానిపై కొన్ని సూచనలు చేసినట్లు కోయ్ డైరెక్టర్ జనరల్ ఎస్‌పి కొచ్చర్ తెలిపారు. ఆదాయంలో వాటా పంపకం విషయంలో నిబంధనలు రూపొందించాలని కోరినట్లు తెలిపారు. డేటా వినియోగం ఆధారంగా ఆదాయ పంపకాన్ని భవిష్యత్తులో అన్ని కేటగిరీల ఒటిటిలకూ వర్తించ చేయాలని విన్నవించినట్లు చెప్పారు. ఒటిటిలు కూడా నెట్‌వర్క్ ఆపరేటర్లలానే వాయిస్, వీడియో, టెక్స్ట్ సేవలను అందిస్తున్నాయని, కానీ వాటికి ఎలాంటి లైసెన్స్ గానీ, లైసెన్స్ నిబంధనలు గానీ వర్తించడం లేదని కాయ్ వాదిస్తోంది. వాటికీ టెలికం కంపెనీల తరహాలో లైసెన్స్ ఉండాలంటోంది. పన్నులు, సుంకాల రూపంలో 30శాతం ఆదాయాన్ని తాము ప్రభుత్వానికి చెల్లిస్తుండగా, ఒటిటి ప్లేయర్లు నయా పైసా కూడా చెల్లించడం లేదని చెబుతోంది. కాబట్టి ఒకే తరహా సేవలందిస్తున్న వాటన్నింటికీ ఒకే తరహా నిబంధనలు ఉండాలని ముందు నుంచీ చెబుతోంది. ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు అయిన జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా కాయ్‌లో సభ్యులుగా ఉన్నాయి.



## ఉద్యోగులకు గూగుల్ ఉద్వాసన!

**ముంబై, నవంబరు 22:** ప్రస్తుత క్లిష్ట వ్యాపార వాతావరణంలో గూగుల్ 6శాతం మంది ఉద్యోగులను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో దాదాపు 10వేల మంది తమ ఉద్యోగాలను కోల్పోనున్నారు. తొలగించాల్సిన ఉద్యోగులను ఎంపిక చేసేందుకు గూగుల్ ర్యాంకింగ్ సిస్టమ్‌ను ఉపయోగిస్తుంది. ఇది ఉద్యోగుల పనితీరును కంపెనీ ఇచ్చే ర్యాంకింగ్ విధానం. ఆల్ఫాబెట్ ఎదుర్కొంటున్న టఫ్ మార్కెట్ పరిస్థితుల కారణంగా ఉద్యోగులను తగ్గించాలనే ఒత్తిడి ఆర్థికంగా పెరుగుతోంది. పేలవంగా పని చేస్తున్న ఉద్యోగులను గుర్తించి తొలగించాలని గూగుల్ నిర్ణయించింది. దీని కోసం ర్యాంకులు ఇవ్వాల్సిందిగా గూగుల్ తన మేనేజర్లను కోరినట్లు సమాచార నివేదిక పేర్కొంది. పనితీరు ఆధారంగానే తొలగింపులు చేయాలని ఉన్నత అధికారులు నిర్ణయించారు. గూగుల్ గత త్రైమాసికంలో నియామకాల్లో భారీ పెరుగుదలను నమోదుచేసింది. అయితే నిపుణులు మాత్రం పెరిగిన వర్క్‌ఫోర్స్‌తో పాటు జీతాల గురించి గూగుల్‌ను హెచ్చరిస్తున్నారు. బిలియనీర్ యాక్టివిస్ట్ ఇన్వెస్టర్ క్రిస్టోఫర్ హోన్ మాట్లాడుతూ, మిగిలిన పరిశ్రమలతో పోలిస్తే గూగుల్ ఉద్యోగులకు చాలా ఎక్కువ జీతం ఇస్తోందని పేర్కొన్నారు. వాస్తవ అవసరాన్ని మించి నియామకం జరిగిందని ఆయన అన్నారు. ఈ యేడాది చివరి త్రైమాసికంలో నియామకాలు నెమ్మదిస్తాయిన ఇప్పటికే గూగుల్ వెల్లడించింది. అయితే ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలోని వాస్తవ పరిస్థితులు కంపెనీ సాధారణంగా ఊహించిన దాని కంటే మూడు రెట్లు అధికంగా తొలగింపులు ఉంటాయని తెలుస్తోంది.




## ఆన్‌లైన్ గేమింగ్‌పై 28% జిఎస్‌టి

**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఆన్‌లైన్ గేమింగ్‌పై 28శాతం జిఎస్‌టి విధించాలని ఆర్థిక మంత్రులతో కూడిన ప్యానెల్ మరోసారి సిఫారసు చేయనుంది. నైపుణ్యంతో కూడిన ఆటైనా, ఛాన్స్ మీద ఆధారపడే గేమ్ అయినా సరే గరిష్ట జిఎస్‌టి విధించాలని మంత్రి మండలి ప్రతిపాదించనుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే జిఎస్‌టి లెక్కింపు విధానంలోనూ కొన్ని మార్పులు చేసినట్లు తెలిపింది. మంత్రుల బృందం నివేదిక దాదాపు ఫైనల్‌అయ్యిందని, త్వరలోనే జిఎస్‌టి కౌన్సిల్‌కు సమర్పించ నున్నారని తెలి సింది. ఆన్‌లైన్ గేమింగ్ పై ప్రస్తుతం 18శాతం జిఎస్‌టి విధిస్తున్నారు. ఆన్‌లైన్ గేమింగ్‌లో పాల్గొనే ఆటగాడు చెల్లించే ప్రవేశ రుసంతో పాటు పూర్తి విలువపై జిఎస్‌టి వర్తిస్తోంది. అయితే జిఎస్‌టి 28శాతానికి పెంచాలని జూన్‌లో మేఘాలయ ముఖ్యమంత్రి కన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని బృందం సిఫారసు చేయగా, నివేదికను పునః సమీక్షిం చాలని జిఎస్‌టి మండలి మంత్రుల బృందానికి సూచించింది. దీంతో అటార్నీ జనరల్‌తో పాటు ఆన్‌లైన్ గేమింగ్ ఇండస్ట్రీకి చెందిన భాగస్వామ్యపక్షాల నుంచి అభిప్రాయాలను సేకరించింది. అందుకు అనుగుణంగా నివేదిక రూపొందించింది. ఈ నివేదికలో ఆన్‌లైన్ గేమింగ్‌ను గేమ్స్ ఆఫ్ స్కిల్, గేమ్స్ ఆఫ్ ఛాన్స్‌గా మంత్రుల బృందం వర్గీకరించింది. అయినప్పటికీ రెండు రకాల గేమింగులపైనా 28శాతం జిఎస్‌టి విధించాలని నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. అయితే లెక్కింపు విషయంలో కొంతమేర ఊరట కల్పించినట్లు మాత్రం విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.




## కేన్స్ టెక్నాలజీ లిస్టింగ్ భేష్

**ముంబై, నవంబరు 22:** ఎలక్ట్రానిక్స్ మాన్యు ఫ్యాక్చరింగ్ కంపెనీ కేన్స్ టెక్నాలజీ షేర్లు మంగళవారం విజయవంతంగా లిస్టయ్యాయి. భారీ ఒడుదుడుకుల్లో అరంగేట్రం చేసిన ఐపిఒ మార్కెట్ అస్థిరతలను పక్కనబెట్టి మంచి లాభాలను తెచ్చిపెడుతోంది. ఈ క్రమంలో స్టాక్ తన ఇష్యూ ధర అయిన రూ.587 కంటే 32శాతం ప్రీమియంతో లిస్ట్ చేయబడింది. ప్రీమియం ధరకు లిస్ట్ అయిన స్టాక్ ఎన్‌ఎస్‌ఇలో 778 రూపాయల వద్ద, బిఎస్‌ఇలో 775 రూపాయల వద్ద తన ట్రేడింగ్ ప్రారంభించింది. గడచిన నెలరోజుల్లో దాదాపు అరడజను కంపెనీలు తమ ఐపిఒలను మార్కెట్లోకి తీసుకురాగా అందులో విజయవంతంగా నిలిచిన వాటిలో ఇది కూడా ఒకటి. మైసూరుకు చెందిన కంపెనీ రూ.858 కోట్ల ఐపిఒ 34.16 సార్లు సబ్‌స్క్రైబ్ చేయ బడింది. కేన్స్ టెక్నాలజీ దేశవ్యాప్తంగా కర్ణాటక, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఎనిమిది మాన్యుఫ్యాక్చ రింగ్ కేంద్రాలను కలిగి ఉంది. 2021లో ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్, తయారీ మార్కెట్ దాదాపు 2.65 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. అయితే ఇది 2026లో 9,96,300 కోట్ల రూపాయలకు చేరుకుంటుందని అంచనా. అందు వల్ల కంపెనీ వ్యాపారానికి భవిష్యత్తులో మరింత డిమాండ్ పెరుగుతున్నందున కంపెనీ ముఖ్య బలం దాని పోర్ట్ ఫోలియోతో కూడిన విభిన్న వ్యాపార నమూనా, పరిశ్రమ నిలువు, ప్రత్యేకించి రక్షణ, మార్క్యూ కస్టమర్ బేస్‌తో దీర్ఘకాలిక సంబంధాలని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇవి కంపెనీకి మంచి లాభాలను తెచ్చిపెట్టడంతో పాటు వ్యాపారాన్ని మరింతగా పెంచుతుందని తెలుస్తోంది.




## బ్రెజిల్‌లో 'కూ' యాప్ దూకుడు

**ముంబై, నవంబరు 22:** గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌లో గందరగోళం నెలకొంది. ఈ కారణంగా దానికి దూరమవుతున్న వినియోగదారులు భారతీయ కంపెనీకి దగ్గరవుతున్నారు. ఇప్పుడు 'కూ' విదేశాల్లో కూడా బాగా పాపులర్ అవుతూ ప్రజలకు బాగా దగ్గరవుతోంది. కూ యాప్ బ్రెజిల్ మార్కెట్లో లాంచ్ అయిన 48 గంటల్లోనే 10 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకోవడం దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. అంతర్జాతీయ కంపెనీకి మేమేం తక్కువకాదంటూ ముందుకు సాగుతోంది. అనేక ప్రపంచ భాషల్లో ప్రారంభించడం ద్వారా అంతర్జాతీయంగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని కూ లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలోని బహుభాషా మైక్రో-బ్లాగింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన కూడా యాప్ బ్రెజిల్‌లో పోర్చుగీస్ భాషతో ప్రారంభించబడిందని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం యాప 11 ఒరిజినల్ భాషల్లో తన సేవలను అందిస్తోంది. తమ సేవలకు విశేష స్పందనరావడంపై కూ సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అప్రమేయ రాధాకృష్ణ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ స్టోర్‌లో యాప్ అందుబాటులో ఉంది. స్థానిక భాషల్లో మాట్లాడే ప్రజల సమస్యలకు రానున్న కాలంలో పరిష్కరించేందుకు కంపెనీ ప్రయత్నాన్ని కొనసాగిస్తుందని తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.